SOME PAGES IN THE
ORIGINAL CONTAIN
FLAWS AND OTHER
DEFECTS WHICH
APPEAR ON THE FILM

Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

ప్రభాకరశాస్త్రి, వేటూరి, 1888-1950.

తంజావూరి యాంధ్ర రాజులచరిత్ర

Triplicane, 1914.

Record no. 18

Prabhākaraśāstri, Vēṭūri, 1888-1950.

Tañjāvūri Yāndhra rājulacaritra

Triplicane, 1914.

Record no. 18

SUNDARAYYA VIGNANA KENDRAM

1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

ప్రభాకరశాస్త్రి, వేటూరి, 1888-1950.

తంజావూరి యాంధ్ర రాజులచరిత్ర / వేటూరి ప్రభాకరశాస్త్రి. - Triplicane : K. Venkataseshayya, 1914.

48, 56 p. ;17 cm.

Record no. 18

Prabhākaraśāstri, Vēṭūri, 1888-1950.

Tañjāvūri Yāndhra rājulacaritra / Vēṭūri Prabhākaraśāstri. - Triplicane : K. Venkataseshayya, 1914.

48, 56 p. ;17 cm.

Record no. 18

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB   Date filming began:

9992

శ్రీ ర స్తు.

తంజావూరి యాంధ్ర రాజులచరిత్ర.

వేటూరి-ప్రభాకర శాస్త్రి.

PUBLISHED BY

K. VENKATASESHAYYA

Triplicane.

వెల]. **1914.** [0-6-0.

954·840692
శ్రీ. వే–లం
9992
500 011.

Printed at the Vani Nilayam Press. Madras.

తొండిమ.

శ్రీకృష్ణదేవరాయలవారు, పాండ్యరాజ్యము, చోళరాజ్యము సంపూర్ణంగా స్వాధీనపరుచుకొన్నారు. వారి అనుజ్ఞమీదనే మొదట, విశ్వనాథనాయకుడు, అక్కడకుపోయి ఆరెండురాజ్యములు, ఆలించిపాలించినట్లుకొన్నిచోట్ల వున్నది. కృష్ణరాయలతర్వాత ఆయనసవతితమ్ముడు అచ్యుతరాయలు రాజ్యానికివచ్చెను. ఈతడే చోళదేశానికి ప్రత్యేకం చెవ్వప్పనాయణ్ణి రాజుగా యేర్పాటుచేసెను. అచ్యుతరాయలవారిభార్య తిరుమలాంబ, అనీ, ఆమెచెల్లెలు మూర్తమాంబ అనీ, మూర్తమాంబభర్తఅయిన చెవ్వప్పనాయనికి అచ్యుతరాయలవారు చోళదేశం స్త్రీధనంగా అరణం యిచ్చినారనీ కొన్నిగ్రంథాలవల్ల తెలుస్తూవున్నది.

“ గీ॥ శ్రీవి నచ్యుతరాయలదేవి యైన
తిరుమలాంబకుఁ జెలియ యై తేజరిల్లు
మూర్తమాంబను బెండ్లియై కీర్తి వెలయఁ
జెవ్వవిభుఁడు మహోన్నతశ్రీఁ జెలంగె. ”

విజయవిలాసము.

కాని యిక్కడ వొకచిక్కు తగులుకొన్నది. కృష్ణరాయలవారివంశం క్షత్రియవంశం, అని [illegible]కటి శాసనాలలోను, ప్రబం

ధాలలోను, వర్ణన వుంటుంది. చంద్రవంశపుక్షత్రియులట! చెవ్వప్పనాయనివారివంశం, శూద్రవంశం, అనికూడా అప్పటిశాసనాలే ప్రబంధాలే చెప్పుతూవున్నవి. అప్పచెల్లెళ్లు క్షత్రియుడికీ, శూద్రుడికి భార్యలు కావడం యేవిధంగా? ఆకాలంలో కులమర్యాదలు చెక్కుచెదరకుండా వుండేవే! అనిసందేహం! ఇదే చిక్కు. పై సంబంధం ఆధారంచేసుకొని, కొందరు కృష్ణదేవరాయలవారిని శూద్రులలో కలుపుతున్నారు. రాజులయినారు గనక, దర్పానికి క్షత్రియులని పెద్దగా వర్ణింపించుకొన్నారే గాని నిజానికి క్షత్రియులు కారని వారిసిద్ధాంతం. ఈమాట అంత పొందుబాటుగా లేదు. కృష్ణరాయలవంశం శూద్రవంశం అయితే ఆవెనకటి బుక్కరాయలవంశం, సాళువవారివంశం క్షత్రియవంశాలగునా? గజపతులుమాత్రం క్షత్రియు లెట్లా అవుతారు? ఆకాలంలో, కులకట్టు తప్పడమే! విద్యారణ్యులంతవారు మంత్రులు, గురువులుగా వుండేవారు! ఆరాజులు తాము వాణీవిలాసం మొదలయిన ధర్మశాస్త్రగ్రంథాలుకూడా రచించేవారు. శూద్రులైతే యిట్లానాగునా? దర్పానికే క్షత్రియులమని చెప్పుకున్నారు. అప్పుడంతా వొప్పుకున్నారు, సరే, అయితే వారిబంధువు లిక శూద్రులమని చెప్పుకుంటారా? చిక్కుగాదా? అచ్యుతరాయలమరదలిని పెళ్లిచేసుకొన్న చెవ్వప్పనాయడుకూడా క్షత్రియుడే అనిపించుకోవలెగాదా? లేదే? ఏమికుదిరింది? పెంచడంయెందుకు? పై సిద్ధాంతం అపసిద్ధాంతంగానే వున్నది.

కొందరంటారు :—"అచ్యుతరాయల మరదలిని పెళ్లిచేసుకొన్నాడని వున్నది. అంతమాత్రంతో ఆ అచ్యుతరాయలు విద్యానగరం అచ్యుతరాయలనడం యెట్లా? ఈఅచ్యుతరాయ లింకొకడు కావచ్చు"నని. ఈయెత్తుగడకూ పొత్తుకుదరలేదు. విజయనగరంరాయలుగాక మరియెవ్వడీయ్యగలడు చోళరాజ్యం? చెవ్వప్పనాయడు సరిగా విజయనగరపు అచ్యుతరాయల కాలంలో వున్నాడు. వీరికి రాజ్యం రావడానికి వేరే కారణం కనపడదు. శౌర్యంతో జయించినట్టు ఎక్కడా లేదు.

నాఊహ యేమంటే:—అచ్యుతరాయలనాళ్లలోనే "అచ్యుతరాయాభ్యుదయమ్" అనేసంస్కృతకావ్యం వొకటివెలసింది. అందలివిషయం ఆయనచరిత్రమే. ఆగ్రంథంలో అచ్యుతరాయలకు తిరుమలాంబ అనేభార్య ఉన్నట్టు కానరాలేదు. తిరుమలాంబ పట్టమహిషి గాక పరిగృహీత కావలెను. రాజులకు చాలామంది భార్య లుండేవారు. కొందరు పట్టపురాణులు కొందరు పరిగృహీతలు. పరిగృహీతలు భిన్నజాతివారుకూడా కావచ్చును. కృష్ణరాయలవంశం క్షత్రియవంశమే. చెవ్వప్పనాయనివంశం శూద్రవంశమే. కావడమునకు ఇప్పుడు చిక్కేమున్నది? నిజమేదో నిలకడమీద తేలవలెను.

పాండ్యరాజ్యానికి విశ్వనాథనాయనివారి సంతతిన్నీ, చోళరాజ్యానికి చెవ్వప్పనాయనివారిసంతతిన్నీ రాజులై నాటినుండీ రెండురాజ్యాలూ యేలుకొంటూ వచ్చిరి. వారిలో పర

స్వరం చుట్టరికమున్నూ మధ్యనడిచెను. చోళరాజ్యంవారు విజయనగరరాజులకు విధేయులయి సర్వవిధాలా వారికి తోడ్పడుతూ వచ్చిరి. పాండ్యరాజ్యంవారు కొన్నాళ్లయినతర్వాత తిన్నయింటివాసాలు లెక్కపెట్టినారు.

చెవ్వప్పనాయడికే చినచెవ్వప్పనాయడనిన్నీ పేరు. వీరిపూర్వులు రాజ్యమేలినట్టు కనపడదు. విజయనగరరాజులదగ్గిరనే సేనానాయకులయి వుందురు. వారినిగూర్చి విజయరాఘవనాయనివారు రచించిన రఘునాథాభ్యుదయంలో వున్నవిధం :—

"ద్విపద. వనజాక్షుపదముల వరలు వాహినికి ననుజమై మించునాలవజాతి జగతి, ఆజాతిలోఁ జాల నధికులై సెట్టి, రాజులు కొందఱు ప్రఖ్యాతిఁ గనిరి, వారిలోఁ గృష్ణభూవరుఁడు లావణ్య, కారుణ్యగుణముల ఘనకీర్తి గాంచె, నమ్మహామహునకు నాత్మజుఁ డైన, తిమ్మభూపాలుండు ధీరత వెలసి, బయ్యాంబిక వరించి ప్రౌఢి వహించె, నయ్యిరువురు గాంచిరాత్మసంభవులఁ, బెదచెవ్వభూపాలుఁ బినచెవ్వవిభునిఁ, బెదమల్లభూజానిఁ బినమల్లవిభుని, వారిలోఁ జినచెవ్వవసుధాబలారి, మేరుధీరుఁ డనంగ మేదిని వెలసెఁ, జిరతంబుగభక్తి శ్రీశైలమందు, నరుణాచలమున వృద్ధాచలమందు, శంకరార్పణముగా శాశ్వతానేక, కైంకర్యములు చేసి ఘనకీర్తి గాంచె, సుగుణసంతతికి నచ్యుతరాయసతికిఁ, దగినసోదరి కృశోదరి మూర్తమాంబ, యతనికి భార్యయై ... ...

చోళదేశంలో వీరిరాజధాని తంజావూరు. వీరు తెలుగువారు. ఆదేశం అరవదేశం. భాషవేరు. అందుకని వీరు తెలుగుదేశమునుండే, మంత్రులు, దండనాథులు, పండితులు, కవులు, గాయకులు, వేశ్యలు, మొదలయినవారిని తీసుకొనిపోయిరి. ఆకాలంలో అక్కడకు పోయి నెలకొన్న తెలుగువారిసంతతి యిప్పటికిన్నీ ఆయాస్థలములలో వున్నారు. ఇప్పటికిన్నీ తంజావూరులో సగంమూడుపాళ్లు తెలుగు మాట్లాడగలరు. తిరువైయారు, మొదలయిన స్థలాలలో ఎందరో తెలుగువారున్నారు. అప్పుడు రాజులవల్ల అగ్రహారాలు పొందిన తెలుగుబ్రాహ్మల సంతతి యిప్పటికీ అగ్రహారాలు అనుభవిస్తూ వున్నారు

చెవ్వప్పనాయడు తంజావూరులో, కోట, అగడ్తలు, మొదలయినవి నిర్మించినాడు. శివగంగాతటాకమనే తియ్యనీటిచెరువు తవ్వించినాడు. ఇప్పటికీ ఆచెరువు చెక్కుచెదరకుండా వున్నది. తంజావూరికది మహోపయోగం. కోట,అగడ్తలు, కొంతచెడినప్పటికీ, యిప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తూ వున్నవి.

రఘునాథరాయలు రచించిన సంగీతసుధఅనేగ్రంథం పీఠికలో గోవిందదీక్షితులవారు (ఈయన యెవరో ముందు తెలుస్తుంది) చెవ్వప్పనాయణ్ణి వర్ణించినవిధం :—

"శ్లో॥ కర్ణాటసింహాసనకార్యధుర్యః పరాక్రమాక్రాంతపరావనీపః, శోణాద్రినాథస్య స చెవ్వభూపో నిర్మాయ చత్వార్యపి గోపురాణి. ప్రాకారపఙ్క్తీః రథ మంటపాని తటాకదివ్యో

పవనాని భూయః, గ్రామా ననేకా నుపకంఠసీమ్ని దత్వా విచిత్రాణి చ భూషణాని. రథా ననేకా న్విరచయ్య రమ్యాం శ్చక్రే మహారాజవిభూతి మస్య, న కేవలం శోణగిరీశ్వరస్య కైఙ్కర్య మేవం కృతవాన్ స భూపః. ఏకామ్రనాథస్య చ దీర్ఘ(?)శైలనివాసిన శ్చాపి రఘూద్వహస్య, వృద్ధాచలేశస్య సమస్త మేత త్ప్రాకారముఖ్యం వ్యతనో ద్విశేషాత్. శ్రీశైలనాథస్యచ వేఙ్కటాద్రినివాసినః పద్మవిలోచనస్య, హైమం విమానం విరచయ్య హర్షా దన్యచ్చ కైఙ్కర్య మసావతానీత్. చోళేషు (?) కిం బహునా నరేంద్ర! స్థానేషు సర్వేషు హరే ర్హరస్య, ప్రాకారసౌధప్రముఖా ననేకా న్నిర్మాయ ధర్మా న్ముముదే నరేంద్రః. మహీసురాన్ కించ మహాగ్రహారై రహర్నిశం సాదర మన్నదానైః, దానై రనేకై రపి భక్తిపూర్వం సంప్రీణయామాస స చెవ్వభూపః. ”

ఈధర్మకార్యాలలో కొన్నిటికి శాసనాలున్నవి. ఈచెవ్వప్పనాయకుడు, క్రీ 1580 ప్రాంతములవరకు జీవించెను. ఈయనకుమారుడు అచ్యుతప్పనాయుడు. ఈయనయోగ్యత సంగీతసుధపీఠికలో యిట్లు వర్ణింపబడినది :—

“శ్లో॥ తత్రాద్య శైర్ధర్మభరై రముష్మా దావిర్బభూ వాచ్యుతభూమిపాలః, మూర్త్యంబికాయాం జగదంబికాయాం బాలేందుమౌళేరివ బాహులేయః॥ఆరభ్య బాల్యాదతిభక్తిశాలీ... రంగనాథం. అవాప్య తంజాపుర మప్రతీపః కౌమార ఏవాభృత

రాజ్యభారః, గజై రనేకై స్తురగై ర్భటైశ్చ నిర్జిత్యసామంతనృపాలవర్గమ్. సంపాద్య దత్తేస్మ సమస్త మర్థం శ్రీరంగనాథాయ తథా ద్విజేభ్యః, రంగేశితు ర్దివ్య మసౌ విమానం హైరణ్మయం రత్నమయం కిరీటమ్. మణీమయం వర్మచ నిర్మిమీతే సింహాసనం స్మ క్షితిపాల ఏషః, తస్యైవ పూర్వోత్తరపశ్చిమాని సగోపురాణ్యప్రతిమప్రభాని. ప్రాకారమ ప్యష్టమ మాతనిష్ట మహానసంచాపి మహీమహేంద్రః, లక్ష్మ్యాశ్చ సర్వాణ్యపి మండపాని దివ్యాని రత్నాభరణా న్యతానీత్. ఆరోహమార్గంచ మరుద్వరాయా (?) మలంక్రియాభావ ముపేయివాంసమ్, ఆరామసీమామపి రంగభర్తు ర్గ్రామా ననేకానపి స వ్యతారీత్. దానం తులాపూరుష మచ్యుతేంద్రో హిరణ్యగర్భం ప్రతివర్ష మేవ, హేమాద్రికల్పే కథితాని సమ్యక్ సర్వాణి దానాని ముహు ర్వ్యతానీత్. రామేశ్వరస్యాపిచ గోపురాణి తీర్థాని సర్వాణి నవీచకార. సందర్శనం కించ స రామసేతో రసా వకాష్ఠ దనువర్ష మేవ, దినేదినే భోజయ దేష లక్షాధికాన్ ద్విజానచ్యుతభూమిపాలః.”

రాజచూడామణిదీక్షితులు రుక్మిణీపరిణయమహాకావ్యమున కూడ యిట్లే వర్ణించినారు.

“శ్లో. మాయూరమధ్యార్జునకుంభఘోణశ్రీచంపకారణ్యముఖస్థలేషు, మహత్తరం మ్మండపమాతతాన భక్త్యామహత్యాపరమచ్యుతేంద్రః. అగ్ర్యాననేకానపిచాగ్రహారాన సావ్యతానీదవనీసురేభ్యః శౌర్యేచధైర్యేఽపిచదానకేళ్యాం సమోనకశ్చిద్ధరణీభృ దస్య.”

" రంగాజి"మన్నారుదాసవిలాసమందు వర్ణించినవిధం :—
" సీ॥ మన్నారుసకును మహాసీయగోపుర,ముఖము తోగోపురము లనొనర్చె, రామసేతువునం దీర్థము లెల్లం బ్రకటించి, యిల మహాదానంబు లెల్లం జేసె, రంగధామున కంతరంగ ముప్పొంగంగా, రత్నాంగియుం గిరీటరాజ మొసంగె, శ్రీముష్ణముఖ్యవిశేష స్థలంబుల సకల వైభవములు సాగంజేసె, గీ॥ సార ! నాలుగుదిక్కులయందు శౌరి, కతండు సేయనికైంకర్య మవనిం గలదె, పాండ్యతుండీరముఖ్యభూపతులం గెల్చె, సాటిది నాఘునుం డసహాయశూరుం డగుచు.

ఉ॥ సారభుజాబలంబునను జక్కందనంబున సద్గుణంబులన్
ధీరనుతప్రతాపమున దిక్కుల మిక్కిలి నిండుకీర్తులన్
ధారుణిం బ్రోచునేర్పున నుదారదయం గవితాచమత్కృతిన్
శ్రీరఘునాథభూమిపరిణీమణికిన్ సములే నృపాలకుల్ ?''

విజయవిలాసంలో :—

"శా॥ శ్రీరంగేశుండు వచ్చి యచ్యుతధరిత్రీభర్తయై భాగ్యరే
ఖారూఢిన్ విలసిల్లి తాన తనకున్ గైంకర్యముల్ చేసెం గా
కేరాజైనను జేయంగాం గలిగెనే యి ట్లీవిమానం బహు
భూకన్నిద్ధముగా, మహానుశిమయంబు ల్గాం గిరీటాదులన్."

మహానుభావుడైన యీ అచ్యుతప్పనాయనికి, విద్యారణ్యులవంటి మహాత్ముడు గోవిందదీక్షితులు మంత్రిగా వుండెను.

"శ్లో॥ త్రినామాద్యంతనామానా షహీక్షిద్దీక్షితా వుభౌ,
శస్త్రే శాస్త్రే చ నిపుణౌ వాహవేషు హవేషుచ."

(అచ్యుత, అనంత, గోవింద, అనేనామములకు "త్రినామ నామత్రయ" సంజ్ఞలు కలవు) రాజుకు తగినమంత్రి, మంత్రికి తగినరాజు. గోవిందదీక్షితులు మహామంత్రజ్ఞుడు, మహాకవి, మహాగాయకుడు, మహాయజ్వ. అప్పయ్యదీక్షితులవారు మీమాంసాశాస్త్రవిషయమున కొన్నిచర్చలలో వీరితో ఆలోచన చేసేవారట! ఈమహాత్ముడు చేసిన ధర్మకార్యములు అనేకం. ఇప్పటికిన్నీ చోళదేశంలో ప్రసిద్ధంగా చెప్పుకొంటూ వున్నారు. ఈయన మీమాంసాశాస్త్రంమీద స్వతంత్రించి మహాగ్రంథాలు రచించడమేగాక " సాగ్నిచిత్య, సర్వతోము, ఖాతిరాత్ర, సాగ్నిచిత్యాప్తవాజపేయాదియజ్ఞములు చేసినాడు - "పదవాక్యప్రమాణపారావారపారీణు" డని, "అద్వైతవిద్యాచార్యు డని" బిరుదులు. ఎన్నెన్నో మహాగ్రంథాలు రచించినాడు. ఇదివరకు ఉదాహరించిన "సంగీతసుధ" ఈమహాత్ముని ఆజ్ఞమీదనే రఘునాథరాయలు రచించెను. దానిపీఠిక యీయన రచించినదే. వేదశాస్త్రాలు చదువుకొని యజ్ఞాలు చేసిన శ్రోత్రియపండితుడికి సరసకవిత్వం, సంగీతవిద్య యెల్లా అబ్బెనో! మంత్రిత్వం యెల్లా నిర్వహించినాడో! ఆహా!

చెవ్వప్పనాయడు బ్రతికివుండగానే, అచ్యుతప్పనాయనికి, రఘునాథనాయడనే కుమారుడు పుట్టెను. ఈసంగతి సంగీతసుధ పీఠికలో గోవిందదీక్షితులవారు చెప్పినారు. రఘునాథనాయణ్ణి విద్యాబుద్ధులునేర్పి రాజ్యార్హుణ్ణిగా చేయుండకోసం, అచ్యుతప్ప

నాయడు మహామంత్రిశేఖరుడైన గోవిందదీక్షితులవారికి వొప్పగించెను. ఆయన తనకొమాళ్లతోపాటు, రఘునాథనాయణ్ణి కూడా మహావిద్వాంసుణ్ణి చేసెను. గోవిందదీక్షితులవారు చేసిన యజ్ఞములలో, ఆయనపెద్దకొమారుడు యజ్ఞనారాయణదీక్షితులే అధ్వర్యుడు. ఆయజ్ఞములలో, అచ్యుతప్పనాయనివారిఆజ్ఞచొప్పున యువరాజైన రఘునాథనాయడు దీక్షితులవారికి ముత్యాలనెల్లగొడుగు పట్టివుండేవాడట! అచ్యుతప్పనాయనికాలంలో యెందరో మహాపండితులు వుండేవారు. అందులో జగత్ప్రసిద్ధుడు, గోవిందదీక్షితులమిత్రుడు రత్నఖేటదీక్షితులు. ఈయనకు తండ్రిపెట్టినపేరు శ్రీనివాసదీక్షితులని.

సంధ్యాసమయవర్ణనలో యీమహాకవి కల్పించినకల్పనకు అచ్యుతప్పనాయడే మెచ్చి, ఆకల్పనలోవున్న రత్నఖేటపదం ఆయనబిరుదు పేరుగా పెట్టినాడట! శితికంఠవిజయము, భైష్మీపరిణయము, భావనాపురుషోత్తమనాటకము, విధినిర్ణయము, బౌద్ధతంత్రమథనము, వేదాంతవాదావళి మొదలుగా యెన్నెన్నోమహాగ్రంథాలీమహానుభావుడు రచించినాడు:— పండితులందరూ ఈక్రిందిశ్లోకం చదువుతూ రత్నఖేటదీక్షితులవారిప్రతిభకు ఆశ్చర్యపడుతూ ఉంటారు:—

" శ్లో॥ విపశ్చితామపశ్చిమే వివాదకేళినిశ్చలే
సపత్నజిత్యయత్నమేవ రత్నఖేటదీక్షితే॥

బృహస్పతిః క్వ జల్పతి ప్రసర్పతి క్వ సర్పరా
డసమ్ముఖశ్చ షణ్ముఖశ్చతుర్ముఖశ్చ దుర్ముఖః."

ఈయన "సాగ్నిచిత్యవిశ్వజిదతిరాత్రయాజి" అర్ధనారీశ్వరదీక్షితులు మొదలుగా యింకా యెందరో మహావిద్వాంసులీ ప్రభువుసభలో వుండేవారు.

అచ్యుతప్పనాయడు జీవించి వుండగానే, ఆయనను వొప్పించి గోవిందదీక్షితులవారు రఘునాథనాయణ్ణి రాజ్యాభిషిక్తుణ్ణి చేసినారు. ఈవిషయం గోవిందదీక్షితులవారిపెద్దకొమారుడు యజ్ఞనారాయణదీక్షితులు రచించిన "సాహిత్యరత్నాకర" మనే గ్రంథంలో యీవిధంగా వున్నది:—

" శ్లో॥ భుజధామయశోఽపి తాదృశం తే భువి నాన్యస్య తదేతదచ్యుతేన్ద్రో! అహమేవ విదిక్షు దిక్షు సీమాస్వపి సర్వాసు చరంశ్చిరాయ జానే. విజితా బహుధా పృథక్పృథక్త్వే విమతాః పాండ్యముఖాస్త్వయా రణేషు, మిలితాశ్చ పథైక్యమేత్య సమస్తాః పునరప్యత్ర పురాభిషేణయన్తే అనుజీవ్య చిరాదనన్యమిత్రం పురి కర్ణాటకభూపతిం సబంధుమ్, నిజనాథమహో నిహత్య కైశ్చిత్సమగాత్పాండ్యనృపేణ జగ్గరాజః. పురి తత్ర హతే స్వపుత్రపౌత్రైః సహ కర్ణాటనృపే తదావశిష్టమ్, పరిగృహ్య తదాత్మజం స యుంచప్రభు రన్యైశ్చ సమాయియాసతీహ! అధిరఙ్గమమీ మిళన్తి యావద్వ్యధిమత్తా రిపవః సపాండ్యభూపాః, పురతోఽమునా విధేయం తవ కర్ణాటనృపాత్మజేన సఖ్యమ్.

సౌమ్యే భావిని వాసరే శుభదినే శౌణ్డీర్యముఖ్యైర్గుణైః ప్రఖ్యాతం రఘునాథనాయక మముం ప్రౌఢాపదానం సుతమ్, క్షిప్రం త్వం చతుర్ణవీపరివృతక్షోణీతలప్రాభవే కుర్యాః కౌతుకతోఽభిషిక్త మఖిలై ర్గోవిందయజ్వాగ్రణీః. ... ...

సర్వౌషధై ర్రథ మధుద్రవ సంభృతై స్త ముచ్చార్య మంత్ర ముచితం స్వహుతావశేషైః, గోశృంగకోశనిహితై రఘునాథ భూపం గోవిందయజ్వగురు రభ్యషిచ ద్రయేణ. దూర్వాక్షతప్రసవరత్నసువర్ణపూతై స్సర్వాంబురాశితటినీసరసాం పయోభిః, గోవిందయజ్వగురుణా కుశలీ స భూయ స్తత్రాభ్యషిచ్యత తతోను పురోహితాభ్యామ్ ॥ హర్షేణ తం తనుజ మచ్యుత భూవలారిస్త్రాభిషిచ్య వివిధై రుదధేః పయోభిః, కన్యాగణై ర్భటవరై ర్గణికాభి రేవ మప్యభ్యషేచయ దయం తదనుక్రమేణ. భద్రాసనస్థితివిధిప్రథితం విభూత్యా నిత్యాగ్నిహోత్రభవయా నిటలే మహీన్ద్రోః, ఆచన్ద్రతారక మధీశ్వరతానిధానం గోవింద దీక్షితగురుః కురుతే స్మ పట్టమ్."

మీదిశ్లోకములలో జగ్గరాజనే దుష్టుడు కర్ణాటరాజకుటుంబమును చంపడం మొదలుగా వచ్చినసంగతికి సంగ్రహమిది :—

కర్ణాటరాజ్యమున వీరవెంకటపతిరాయలు చనిపోయిన తర్వాత ఘోరకృత్య మొకటి జరిగినది. వెంకటపతిరాయలకు సంతానంలేదు. ఆయనభార్య గొబ్బూరిజగ్గరాజుకూతురు. ఆమె, వెంకటపతిరాయలు బతికివుండగానే, యెవర్తో కన్నకొడుకును

తాను కన్నట్టు వెల్లడించి పెంచుకోసాగెను. వెంకటపతిరాయలు తనజీవితకాలంలో ఆతణ్ణి ప్రేమించలేదు సరిగదా అవసానకాలంలో సర్దార్లు అందరియెదటా రాజ్యం తనమేనల్లుడైన చిక్కరాయలకు చెందవలసినదేగాని ఆతడికి చెందరాదని కూడా ఆజ్ఞాపించెను. పాపము! నాకు సద్దు మొఱ్ఱో అని మొరపెట్టుతున్నా వినక తనవేలివుంగరము మేనల్లుడిచేతికి పెట్టెను. వెంకటపతిరాయలు చనిపోయినతర్వాత, ఆయన ఆజ్ఞప్రకారం చిక్కరాయలే రాజయ్యెను. దానితో కడుపుమండి గొబ్బూరిజగ్గరాజు కొందరు దుష్టులను చేర్చుకొని ద్రోహంచేసి ఆరాయలను సకుటుంబముగా చెరపెట్టించెను. తనకూతురి దొంగకొడుకును రాజ్యాన నిలిపెను. చాలామంది సర్దార్లు జగ్గరాజుపట్టున చేరిరిగాని పాపము! ధర్మాత్ముడు వెలిగోటియాచమనాయుడు, అన్యాయానికి అంజ వేయలేకపోయెను. జగ్గరాజుతో చేరలేదు. కానిరాజుకు కానికలు చెల్లించలేదు. తల్లియెవరో తండ్రియెవరో తెలియరానివాడు, అన్యాయంగా రాజై కూర్చుంటే, కులగౌరవం గలవారు వొదిగివుండ రనిన్నీ వెంకటపతిరాయల ఆజ్ఞప్రకారం రాజు వేరనిన్నీ, తెలియజేయడమేగాక ఖైదీలో వున్న రాయలకుటుంబమును విడిపించేటందుకుకూడా యత్నాలు సాగించెను.

అక్కడ చాకలివాణ్ణి తనవశం చేసుకొనెను. వాడిచేతికి చీటి వ్రాసి యిచ్చి ఖైదులో వున్న రాయలకు చూపించి యెట్లాగై

నా ఆయనకుమారుణ్ణి యెత్తుకురమ్మని పంపెను. రాయలు ఆచీ
టిచూచి చాలాసంతోషపడి పన్నెండేళ్ల తన రెండోకుమారుణ్ణి
తీసుకుపొమ్మనెను. చాకలివాడున్నూ యెవరికీ తెలియకుండా
ఆకుర్రవాణ్ణి మురికిగుడ్డలతట్టలో పెట్టుకుని యాచమనాయడి
దగ్గిరకు యెత్తుకువచ్చెను. ఈసంగతి విని చాలామంది సర్దార్లు
యాచమనాయడిపట్టు చేరిరి. జగ్గరాజుగుండెలలో రాయి పడె
ను. లంచాలిచ్చి సర్దార్లను తనపట్టు నిలుపుకుంటూ వుండెను. రా
యలకుటుంబమును మిక్కిలి యిబ్బంది కలిగే యిరకటపు బంది
ఖానాలో బందోబస్తుచేసి జాగ్రత్తగా కాపలా కాయిస్తూవుండె
ను. యాచమనాయడు రాయలకుటుంబ మంతా తెప్పించవలెన
నేయత్నంతో ఆబందిఖానామనుష్యులను కొందరిని వశం చేసు
కొనెను. వాళ్లద్వారా ఒకరాత్రి బందిఖానాలోపలికి నేలసొ
రంగం తవ్వించి దానిగుండా లోపలివారిని బైటికి రప్పించే సంద
ర్భంలో బైట ఫారా కటాయిస్తూవున్న బంటువాడొకడు ఆసొరం
గంకంతలో దిగబడెను. పదిమందీ గగ్గోలుపడి జగ్గరాజుకు తెలి
పిరి. పాపి, పరమచండాలుడు, జగ్గరాజు రాయలను రాయలభా
ర్యను కొడుకును కోడలును చిన్నబిడ్డను అందరినీ చంపెను.
ఈవార్త విని లోకమంతా అట్టుడికినట్టు ఉడికెను. జగ్గరాజును అం
దరు నిందించిరి. యాచమనాయడిపట్టు సేనాసన్నాహం హెచ్చె
ను. అప్పుడు చోళపాండ్య రాజ్యాలు మిక్కిలిప్రబలంగా వున్నవి.
వారికి పరస్పరం విరోధం. యాచమనాయడు తంజావూరుప్రభు

వైన అచ్యుతప్పనాయణ్ణి దర్శించి ఆయనసహాయంవల్ల జగ్గరాజు
ను జయించి తనవద్ద వున్న రాయలకొడుకును రాజ్యాన నిలపబె
ట్టవలెననే కుతూహలంతో కొంతసేన తీసుకొని తంజావూరు
ప్రయాణమయ్యెను. ఇది విని జగ్గరాయలు తహతహపడి భీతి
పుట్టి అప్పుడు తంజావూరివారికి విరోధులుగా వున్న పాండ్య
రాజులను (తిరుమలనాయకుడో, ముద్దువీరప్పనాయకుడో
అప్పటిపాండ్యరాజు) కలుసుకొని తమకు సహాయం చేయవల
సినదిగా కోరెను. జగ్గరాజును తోడుచేసుకొని తంజావూరి
వారిని జయించవచ్చును గదా అనేదురాశతో పాండ్యులు జగ్గ
రాజుపక్షం చేరిరి. తంజావూరు వస్తూవున్న యాచమనాయణ్ణి
నడితోవలో చీకాకుపరచి హింసించడానికి సన్నాహం చేస్తూ
వుండిరి. ఈవార్త మహామంత్రిశేఖరుడు, మహాత్ముడు అయిన
గోవిందదీక్షితులవారు ఆలకించి, అచ్యుతరాయలకు యెరింగించి,
కోదమసింహమువలె గండుమీరి వున్న రఘునాథనాయణ్ణి త్వర
గా రాజ్యాభిషిక్తుణ్ణి చేసి, యాచమనాయడిపట్టు యుద్ధానికిపం
పెను. శ్రీరంగపుణ్యస్థలం ప్రాంతంలోనట ఆయుద్ధం నడిచింది;
రఘునాథరాయలే జయించెను. ఆజయవార్తలు అనేకకావ్యాల
లో వర్ణింపబడినవి. రఘునాథరాయలకుమారుడు విజయరాఘవ
నాయనివారు రచించిన రఘునాథాభ్యుదయ మనేనాటకం
లోనివిధం :—

" అని పలుకురఘునాథజననాథునకుఁ బ్రధానులు దినచ
ర్యలు చదివిరట యెటువలెను :—

కమ్మవక్కణ. శ్రీమన్మహాచోళసింహాసనేంది, రామనోహరు
లైనరఘునాథనాయనయ్యవారికి నుత్తరాది గుంటూరి, యయ్య
ప్పరుసు (?) నారప్ప విన్నపము, లంచిశనలవత్సరాషాఢశుద్ధ, పం
చమీపుష్యార్కపరిఘయోగమున, స్వామివారాపళవానేరిన
గర, నామతీర్థము పురాణశ్రవణంబు, రామవిగ్రహపూజ రామ
జపంబు, శ్రీమూర్తిదానాద్యశేషదానములు, గావించి విజయంబు
గలుగ నక్షతలు, శ్రీవైష్ణవు లొసంగ శిరమునఁ దాల్చి, ఆదిత్యహృ
దయజపానంతరమున, నైదాఱుగడియలయపు డారగించి, భే
రులు వేయించి పెండ్లికిఁబోవు, తీరునఁదగినముస్తీబుగావించి, యొది
రిపాళెంబున కెఱుకసేయించి, కదలివచ్చి విజయగరుడాద్రినెక్కి,
రాజభద్రగజాధిరాజంబు నెక్కి, ... మతిశాలి పురుషో
త్తమయ నరసప్ప, జతగూడి నగరిమదాలసీల్ గనుక, నెదు రె
చ్చరించుచు నేకపార్శ్వమున, మదగజంబెక్కి సమ్మదమున నడవ,
అస్తెప్పయళగప్ప యాప్తులై యొక్క, మస్తేనుపై నెక్కి మక్కువ
నడవ, ... చేరువనొకగంధసింధురంబెక్కి, ఆరామదేవరాయ
లు చనుదేరఁ, దరతరమ్ములకునుదగులైనకతన, నెఱనమ్మఁదగిన
కోనేటికొండ్రాజు, కట్టరంగపరాజు కస్తూరిరాజు, మిట్టపాళెంపు
సంబెటనాగరాజు, రామరా జలయాకురఘునాథరాజు, మామ
యాబళరాజు మనుబోలురాజు, శ్రీరంగపతిరాజు శ్రీగిరిరాజు,

విజయరాఘవరాజు విట్ఠలరాజు, నందేలచిత్రరాజు నారపరాజు, కం
దనవోల్ రాజు గడెకెమ్మరాజు, కాలువరాజునా కడపరాజులును,
పాళెలరాజులు పంటరాజులును, శ్రీపతివారు కైజీతంపుదొరలు,
జూపల్లివారు దేసురిరెడ్డితెగలు, మామముర్తెప్పకుమారరంగ
య్య, పామినాయనివారు బలుమూరివారు, మంచువవారుకం
బముకొండపేటి, కొండపల్ రెడ్లునంకుసరావువారు, నొదలఁబచ్చి
మల్లపదాళిగట్టి, మాదన — పెరుమాళ్ మొదలారి, మొదలయిన
గడిదొరల్ ముందఱనడవఁ, గదనగంగమునకుఁ గదలిపోవుటకు,
.... అమ్మలచేతఁ జేయమ్మలచేత, దుమ్మలచేత దోదు
మ్మలచేత .... పోరిలో సమసె గొబ్బురిజగ్గరాజు, పా
ఱెమూఁకల వెంటఁబడిమాక రాజు, ... విడివడిపాఱెరావి
ళ్ల మాదన్న, మధురవారినిగూర్చి మమ్మింత సేసె, విధియించుఁ
దనపాలివిధిదూఱుకొంచు, దొరలెల్ల నవ్వఁగాఁ దుండీరవిభుఁడు,
పరువెత్తెఁ దన చెంజిపట్టణమునకు, ...విరిగి పాఱఁ దొ
డంగెవీరప నేఁడు, జయలక్ష్మి చేపట్టి స్వామివారిపుడు, దయమీఱఁ
గాధర్మదారవట్టించి, బంగారుబొమ్మను బాండ్యభూపాలుఁ, డిం
గితవేదియై యిచ్చినమెచ్చి, తంజాపురముచేరి... .....ఆము
హూర్తమునఁ బట్టాభిరామాభి, రామమై మించు శ్రీరామసౌధ
మునఁ, జలువరాజగతిపై జాలువాపసిఁడి, ... పేరోలగంబున్న, ఆర
తులెత్తినారని వ్రాసిరాగఁ, గొలువులోఁ జదివించుకొని స్వామి
వారి, బలపౌరుషములెంచి పాచ్చాళ్ళువారు, సమయోచితోక్తు

లఁ జాల లాలించి, తమముద్రచే గాకితముశిఖాచేసి, ఘనముగా మీాకుమగరలుగట్టించి, హనుమోజిపంతుల నంపించినారు, ఇటు వలెనడచిన దిక్కడికార్య్య, మటుగాన నెత్తేగుండ నవధరించేది.

మరిన్ని, యింతకుముందే యీ రఘునాథనాయకు పారసీక రాజుకు, నేపాలరాజు వోడిపోయి తన్ను శరణు వేడగా అభయమిచ్చి యుద్ధంలో ఆపారసీకుణ్ణివోడించి నేపాలరాజునుతిరిగి రాజ్యమున నిలిపినట్టు బహుగ్రంథాలలో కలదు. ఆసందర్భంలోనే రఘునాథరాయలు సముద్రంలోని పట్నంవొకటిసంపాదించినాడట. పారసీకరాజు, నేపాళరాజు, అంటే యెవరో! తురకరాజు లయి వుందురేమో!

రఘునాథరాయలకు రాజ్యంకట్టి అచ్యుతప్పనాయకు శ్రీరంగంలో వసించి శ్రీరంగేశ్వరస్వామి నారాధిస్తూ క్రై. 16 15 ప్రాంతమున పరమపదం పొందెను. గోవిందదీక్షితులవారు రఘునాథరాయలరాజ్యారంభకాలం కొన్నాళ్లు జీవించి వుండిరి. తన అర్ధాసనమిచ్చి రఘునాథరాయలు గోవిందదీక్షితులవారిని ఆరాధించేవాడట. సంస్కృతభాషకు, తెలుగుభాషకు రఘునాథనాయనికాలంలో కలిగినంతమహాదశ, ఆరెంటుభాషలు పుట్టిన తర్వాత మరియెప్పుడూ కలగలేదనడం పొగడిచెప్పడం కాబోదు. బ్రాహ్మలకు వారివైదికవిద్యలకు, ఆయనకాలంలో కలిగినగౌరవం ఇంతనిచెప్పజాలను. అందరు సోమయాజులే, అందరు కవీశ్వరులే, అందరు శాస్త్రకర్తలే, కవిత్వంలో సంగీతంలో మహాప్ర

జ్ఞగలస్త్రీలు ఎందరెందరు వుండేవారు! ఓహోహో! మనవిద్యలకు అప్పుడుకలిగినదశ రాబోయేకాలంలో ఇకరాబోదు. అట్టి విద్వాంసులికపుట్టబోరు. అట్టికావ్యాలిక వెలయబోవు. పొగడడం పోనిచ్చి నిజమైనా చెప్పేటందుకు నాకు శక్తిచాలదు. ఆరఘునాథనాయనిఘనత ఆకాలపుమహాకవులే సరిగా వర్ణింపలేమని చెప్పకొన్నారు. ఆ మహాప్రభువును గూర్చి ఆకాలపుకవీశ్వరులు వర్ణించినవర్ణన కొంత వివరిస్తాను:—గోవింద దీక్షితులవారు "సంగీతసుధ" పీఠికలో రఘునాథనాయకు సంగీతశాస్త్రం లక్ష్యలక్షణసహితంగా నేర్చినమహాపండితుడనిన్ని జయంతసేనాదిరాగములను, రామానందాదితాళములను, క్రొత్తగా సృష్టించినాడనిన్ని పొగడినారు. ఆయనకోరికమీాదనే రఘునాథరాయలు సంగీతసుధ రచించెను. కవిత్వంలో అసాధారణ ప్రజ్ఞగలవాడని ఆకాలపుకవీశ్వరు లందరూ యేకగ్రీవంగా చెప్పినారు. ఒకరిచెప్పడం యెందుకు? ముద్దులు మూటలుగట్టే ఆయనగ్రంథాలే చెప్పతూవున్నవి. రాజులనేకులు దొంగకవులలోనివారేగాని రఘునాథనాయకు అట్టివాడనడానికి నోరాడడంలేదు. ఆయనకాలంలో రచింపబడిన కొన్నిగ్రంథములనుండి కొన్నిభాగములు యెత్తిచూపుదును:—

గోవిందదీక్షితులవారిసాహిత్యసుధపీఠికలో:—

"శ్లో. తత్రేందిరామందిరనామధేయే సభావిశేషే సహమంత్రి
వర్గైః। కవిప్రకాండై రపి కాళిదాసమయూరసామిల్లమురారి

దేశ్యైః। కర్ణాటకాంధ్రద్రమిళప్రబంధనిర్మాణవిద్యానిపుణైశ్చకై
శ్చిత్। వాగ్గేయకారప్రముఖై రనేకై ర్విచిత్రగీతాదికళాప్రవీణైః।
ఆస్తేఽధిభద్రాసనమచ్యుతేంద్రతనూభవ శ్రీరఘునాథభూపః।
ఆజ్ఞప్తి మేనాం శిరసా ప్రగృహ్య ప్రావేశయత్సోఽపి బుధాన్స
మస్తాన్ । మాత్రాక్షతాలంకృతపాణిపద్మాన్ ఫలోపహా
రాంచితపూర్ణకుంభాన్ । విలోక్య దూరే విబుధాన్ ప్రణమ్య
మంత్రాక్షతాన్ మూర్ధ్ని ముదా విధాయ । ... ... క్షోణీసు
రా వః కుశలంనుకచ్చిత్ పుత్త్రేషు దారేషు తపోధనేషు। అప్య
గ్నిహోత్రవ్రతసాధనాని సుఖాని కిం సంప్రతి గోధనాని। ...
ఇతీరితం వాక్య మిమే నిశమ్య ముదాఽవదన్ భూమిభృదాశ
యజ్ఞాః । ఆసేతుభాగీరథిభూమిభాగా దభ్యాగతానా మవనీసు
రాణాం । అన్నైస్సువర్ణైరపి వస్త్రజాతై స్తనంధయానాంచ
పయఃప్రదానైః। ఆతన్వతో రక్షణ మాదరేణ తవైవ రాజ్యే వ
సతాం చిరం నః । భవత్కటాక్షై రభిరక్షితానాం క్షేమం సమ
స్తీతి కి మత్ర చిత్రమ్ । ....
పూర్వాం సమేతా వయ మత్ర యుష్మత్పితామహం చెవ్వమహీ
మహేంద్రం । ఆశీర్భి రానందయితుం తదగ్రే త్వయ్యాదదానే
ఖురళీషు కేళీం। తదా భవంతం సమిలోక్య హర్షాదస్మాన్ముదా
వాచ మిమా మవోచత్। అస్మాక మేతేవ భవేత్ప్రతిష్ఠా ధర్తుం
సమర్థశ్చ సపక్షరాజ్యం। ఆశీర్విశేషాచ్ఛిన చెవ్వనేతు రాసీరిదానీమ
ధిక స్తతోఽపి। కృపాణికాఖేటకనైపుణేన గజస్యచాకర్షణచాతురీభిః।

సంగీతసాహిత్యకలావిలాసై ర్భాషాప్రబంధేషు భృశంపటిమ్నా।
చిత్తానువృత్త్యా చిరమచ్యుతేంకు రమందమానందభరం బభార।
తదీయధర్మాన్ పరిపాలయంస్త్వం చోళావనీం పాలయసి ప్రక
ర్షాత్ । శ్రీరామసేతా వపికుంభఘోణే శ్రీరంగధామన్యపి రామ
భద్రం । దేవంప్రతిష్ఠాప్య తదోన్నతాని • ప్రాకారసద్గోపురమం
టపాని।... చంపేశితుః పంచనదేశ్వరస్య శ్రీధేనునాథస్య మహే
శ్వరస్య । శ్రీశ్రీనివాసస్థలసీమ్ని విష్ణోః శ్రీరంగనాథస్య వర
ప్రదాతుః । మహత్తరం మండపమాదధాస్త్వం శ్రీకుంభఘో
ణేశ్వరగోపురాగ్ర్యం । హేమాద్రికల్పప్రతిపాదితాని ముహు
స్తులాపురుషపూర్వకాణి । దత్తై స్త్వయార్థైః పరితుష్టచిత్తా
శ్చోళేషు కాశ్యాముఖలేచ దేశే। భవజ్జయస్తంభ ని (?) ద్వి
జేంద్రాః కృతాగ్నిహోత్రాః కృతినోజయంతి। నిత్యాన్నదా
నం కురుషే ద్విజానా మసంఖ్యకానామనివారితస్త్వం। సంపా
ద్య సేనాం బహుధాత్యుదగ్రాన్ జిత్వాసపత్నా నపి భూమిపా
లాన్ । సముద్రమధ్యాగ్రయిణ స్సమస్తాన్ క్షిప్రాన్నిరాకృ
త్య సుఖం విధత్సే। శ్రీపారిజాతాహరణప్రబంధం చిత్రంచ
వాల్మీకిచరిత్రకావ్యం ॥ తథాచ్యుతేంద్రాభ్యుదయం గజేంద్ర
మోక్షం చరిత్రంచ నళస్య చిత్రం । శ్రీరుక్మిణీకృష్ణవివాహ
యక్షగానం ప్రబంధా నపి నైకభేదాన్ । నిర్మాయ వాగ్భ
ర్నిపుణార్థభాగ్భి ర్విద్వత్కవీనాం విదధాసి హర్షం। ...

గోవిందదీక్షితులవారి కిద్దరు కుమాళ్లు. యజ్ఞనారాయణదీక్షితులని, వెంకటేశ్వరదీక్షితులని. ఇద్దరూ తండ్రిని మించిన కొడుకులు. యజ్ఞనారాయణదీక్షితులు సాగ్నిచిత్సర్వక్రతు యాజి. ఈయన రఘునాథనాయనిచరిత్రమే సాహిత్యరత్నాకరము, రఘునాథభూపవిజయము, రఘునాథవిలాసనాటకము అనే గ్రంథములుగా రచించెను. రఘునాథనాయని కీ మహాకవి శిష్యుడట! కావ్యనాటకాలంకారసాహిత్యము రఘునాథనాయని దగ్గిర శిష్యుడై నేర్చుకొని తాను గురుదక్షిణ యీయవలసి యుండగా, రఘునాథరాయలే తనకు, కర్ణాలంకారములు, తన పదకము, పాదాంగదము, కంకణము, బహుమతి చేసె నని యీతడు సాహిత్యరత్నాకరములో చెప్పినాడు. యీతడు మహాకవి. సాహిత్యరత్నాకరము అద్భుతకావ్యము. ఇట్టి జగజ్జెట్టి పండితుడే రఘునాథరాయలశిష్యుడ నని చెప్పుకొన్నాడే! ఆహా!

"శ్లో. పాతంజలం భాట్టమతంచ తర్క మద్వైతరాద్ధాంత మపైమి కింత్వైః, ప్రబంధసందర్భభరైః కవిత్వవిద్యా మిదానీం విశదీకరోమి. ఉక్త్యా కియత్యా వ్యయ ముక్తిధాటీపుష్యత్ప్రబంధో రఘునాథభూపః, వ్రజే న్మదం వ్యోమధునీవతంస శ్శంభు ర్ష్షకిం వ్యావృతి శంఖతోయైః।... అతో యతిష్యే న గుణాన శేషానస్యాభిధాతుం రఘునాథనేతుః। కింతు స్థితాం కావ్యకృతిచ్ఛలేన సాహిత్యవిద్యాం సఫలీకరోమి ॥ దేవ్యా గిరా మవతరస్య దిశే న్మదుక్తి స్స్వల్పాపి తస్య రఘునాథవిభోః ప్రమోదం। భ

క్త్యా సుధాసవసుమాభరణస్య శంభో ర్ధుత్తూరపుష్ప మివ దీన జనోపనీతం। యామద్వయేన యదునేతరి పారిజాత మాజీహర త్సరస మచ్యుతభూపసూనుః॥ కావ్యం తదత్ర విబుధైస్తు కథం కథంచిదాలేఖి చిత్ర మవధాయ ఫణీంద్రకల్పైః।... కావ్యాలంకృతినాటకాదికలనాపాండిత్య మత్యద్భుతం సర్వజ్ఞో రఘునాథభూశతమఖో య స్యోపదిశ్య స్వయం। ఆదాతుం గురుదక్షిణా మభిమతా మర్థేzవ్యహో దత్తవా న్స్వంకర్ణాభరణం నిజంచ పదకం పాదాంగదం కంకణమ్"

వెంకటేశ్వరదీక్షితులు పూర్వోత్తరమీమాంసలలోను, సంగీతశాస్త్రములోను, కవిత్వములోను అఖండుడు. సర్వతంత్రస్వతంత్రుడు, సాగ్నిచిత్యాప్తవాజపేయయాజి, సాహిత్యసామ్రాజ్య, శుల్బమీమాంసా, కర్మాంతవార్తిక, వార్తికాభరణ, చతుర్దండిప్రకాశికాదులు ఈయనకృతులు. మహాకవీశ్వరుడైన నీలకంఠదీక్షితులవారిగురువు. కావ్యదర్పణము, కర్పూరవర్తిక, తంత్రశిఖామణి, కమలినీకలహంసిక, రుక్మిణీపరిణయము, ఆనందరాఘవము, మొదలుగా ఎన్నెన్నో మహాగ్రంథములు రచించిన రాజచూడామణిదీక్షితులున్నూ రఘునాథరాయలసభాస్థానమం దున్నవాడే. ఈయన రత్నఖేటదీక్షితుల వారికుమారుడు. విశ్వజిద్యాజి, అర్ధనారీశ్వరదీక్షితులవారి శిష్యుడు. వేంకటేశ్వరదీక్షితుల ఆజ్ఞలోనివాడు. గ్రంథవిస్తరభయముచేత, యీదీక్షితకవీశ్వరులచరిత్ర ఎంతచెప్పవలెనో అంతా చెప్పలేదు.

రఘునాథరాయలు స్వయముగా రచించినకృతులు:— తెలుగున:— పారిజాతాపహరణము, వాల్మీకిచరిత్రము, అచ్యుతేంద్రాభ్యుదయము, గజేంద్రమోక్షము, నలచరిత్రము, రుక్మిణీపరిణయయక్షగానము, రామాయణము, మొదలయినవి. సంస్కృతమున:— రామాయణసారసంగ్రహము, భారతసారసంగ్రహము, సంగీతసుధ, *సాహిత్యసుధ, భరతసుధ, మొదలయినవి. తెలుగు ప్రబంధములలో వాల్మీకిచరిత్ర, రామాయణము, గొప్పవి. ఈయనకవితాచాతుర్యమునుగూర్చి యిప్పుడు వ్రాయజాలను. ఒకపద్యము, గద్యము మాత్రము ఉదాహరిస్తాను.

రామాయణమునుండి:—

"సీ॥ నాపాలిపెన్నిధి నాకులదైవంబు, ననుఁగన్నతండ్రినక్షమనుపునేత । నాముంగిటఁచరించుకామధుగ్ధేనువు, నాదండనుండు కుందనపుఁగొండ । ననునెల్లెడలఁ గాచికొనుమేటివిలుకాఁడు, ననుఁగృపారసముచేఁ దనుపుఘనుఁడు, గీ॥ నామనసారస్వతాబ్ధియానందమొందఁ, జలుపుచంద్రుండు శ్రీరామచంద్రుఁ డెలమి, నాదు కలలోనఁబొడకట్టి మోదమలరఁ। బలికెఁ గృతిసేయు మని కవిప్రవరులార!"

గద్య॥ ఇది శ్రీరామచంద్ర సాంద్రకరుణాకటాక్ష లబ్ధసిద్ధ సారస్వతవిశేష, నిరర్గళవాగ్వైభవశేష, సరససాహిత్యకళాభోజ, సత్యసుభాషితముఖాంభోజ, సకలసామ్రాజ్యధౌరేయ, నిత్యవితీర్ణిధారారాధేయ, నిరతాన్నసత్త్రసంతోషితపంచాశత్సహస్రభూ

సుర, బహువారావర్తితమహాదానవైభవానర్తితకీర్తిభాసుర, నిజనామాంకితాకళంక వస్తుసమగ్రబహుళాగ్రహారభూషిత చోళధరామండల, నిఖిలభోగవిభవవినిర్జితాఖండల, సాధితసముద్రాంతరద్వీప, పరనృపాల సంస్తుతప్రతాప, నేపాలభూపాలస్థాపనాచార్య, కర్ణాటరాజపూజనీయధౌరంధర్య, రామసేతు, శ్రీరంగ, విజయరాఘవపుర, కుంభఘోణాది దివ్యస్థలప్రతిష్ఠాపిత రామభద్ర, సర్వజనసంభావితగాంభీర్యముద్రావినిర్జితసముద్ర, సదాశ్రితభరణదీక్షాదక్ష, దక్షిణసింహాసనాధ్యక్ష, రాజాధిరాజ సన్నుతాసాధారణశౌర్య, దిగంతరప్రసిద్ధతరౌదార్య, సుజ్ఞానజనక, సతతసంసేవితజనక, పోషితవిద్వత్కవియూథ, భువనశోభితగుణసనాథ, బలవత్పరిపంథిగృహీతసామంతమహీకాంత విమోచన శ్లాఘనీయబాహాబల, మూర్తమాంబా గర్భశుక్తిముక్తాఫల, చినచెవ్వయాచ్యుతనృపాలపుత్త్ర, సజ్జనస్తోత్రపాత్ర, రూపరేఖావిజితసుమసాయక, సకలశర్మసంధాయక, రఘునాథనాయక ప్రణీతంబైన శ్రీమద్రామాయణంబున విబుధజనవినుతవివిధకథాశాఖాప్రకాండం బగు బాలకాండంబునందు ద్వితీయాశ్వాసము.

సంస్కృతరామాయణసంగ్రహము—

"శ్లో. శ్రీచెవ్వయాచ్యుతనృపాలవరాత్మజన్మా రామైకభక్తినిరతో రఘునాథభూపః, యద్విస్తరేణరచితం మునినాత దేవరామాయణం నిపుణ మిచ్ఛతి సంగ్రహీతుం. నవ్యకావ్య సమారంభా ద్వారంతస్యైవ సంగ్రహః, తదేవకిల లోకానాం కల్యాణం

కలుషాపహం. రామస్య చరితే చేతో రమతేమమ కేవలం, అస్తికాదేవతాంరత్న మన్య దీదృగ్గుణాన్వితం. పట్టాభిషేకపర్యంతం త్వరయా శ్రోతుమిచ్ఛతాం. హితంభక్తిమతామేతదలసానాంచ సమ్మతం. శ్రీరామభద్రచారిత్ర పారాయణపరాయణైః, ఘటికాత్రయమాత్రేణ ప్రత్యహం శ్రూయతామిదమ్."

ఈరాజరత్నము తాను రచించిన రామాయణమును మధురవాణి అనేవేశ్యచేత సంస్కృతంలోనికి మార్పించెను. మధురవాణి సంస్కృతాంధ్ర కవిత్వములోను, సంగీతవిద్యలోను, మహానిపుణురాలు. ఆమెవాఙ్మాధుర్యము మెచ్చి రఘునాథనాయకుడే మధురవాణిఅని బిరుదు పేరు బెట్టెను. "శ్లో॥ చతురమధురవాణీంసమ్య గాకర్ణ్య యస్యాస్సదసి మధురవాణీనామదత్తంత్వయైవ, సరసకృతివిధాయా సాధుమేధావిశేషా స్వధికపటురిశేషా స్వాంబుజాక్షీషు సైషా."

రఘునాథరాయలసభకు వీణావాదనములో ఆరితేరినవారు, శాస్త్రములెరిగినవారు, సరకవిత నేర్చినవారు, పువుబోండ్లు వచ్చి తమతమనైపుణ్యమును చూపుతూవుందురని, మహాస్వారస్యము గలకావ్యరచనలో పండబారిన తమకీర్తిని ప్రకాశింపజేస్తూ వేలకొలది స్త్రీరత్నములు ఆయనఆస్థానమున వుందురని ఆమెవర్ణించినది. ఈక్రిందిశ్లోకములు మధురవాణిచాతుర్యము మొదలయిన విషయములు కొంత తెలుపును. "చాతుర్య మేతి కవితాసు చతుర్విధాసు వీణాకలాప్రకటనే భవతి ప్రవీణా, ప్రజ్ఞా

మియం నిపుణ మంచతి పాణినియే మేధాం వ్యనక్తి బహుధా వివిధావధానే. వీణాగానకలావినోదసమయే ధృత్వా సమస్యాశతం సద్యస్సంసది సాధు పూరయతి యా దత్తాః కవీంద్రైస్స్వయం,... విపంచికాయాంచతురాః ప్రగల్భాశ్శాస్త్రే ఽతిదక్షాస్సరస ప్రబంధే, సమీప మేతస్య సమేత్య కేఽపి సుభ్రూజనా స న్నుస్వకలావ్యవృణ్వన్ ... సర్వోత్తరస్వాదిమసంస్కృతాంధ్ర ప్రబంధనిర్మాణపచేళిమాని, యశాంసి భూయాం స్యవతారయంత్యస్సహస్రశ స్సంతి సరోజనేత్రాః."

పై సందర్భములనుబట్టి యీమహారాజు ఎప్పుడూవేశ్యల ఆటపాటలతో ఆనందిస్తూ శృంగారరససముద్రములోనే మునిగి తేలుతూ వుండేవాడని తలచరాదు. ఈయనరాజఋషి-మహాత్ముడు, అఖండరామభక్తిగల భక్తాగ్రేసరుడు. ప్రతిదినము యాభైవేలబ్రాహ్మణులకు అన్నదానముచేసేవాడట కాదా! ఎన్నెన్నిచోట్లనో శ్రీరామమూర్తిని ప్రతిష్ఠచేసి గొప్పగొప్పదేవాలయాలు కట్టించినాడట కాదా! తెలుగులో యీమహాప్రభువు కృతిపొందినగ్రంథములకు లెక్కలేదు. కృష్ణాధ్వరి అనేకవిశ్రేష్ఠుడు బహుగ్రంథాలు ఈయనపేర రచియించెను. నైషధపారిజాతీయమనేద్వ్యర్థికావ్యములో యీవిధంగాచెప్పినాడు:— సీ॥ నవరస శ్రీరఘునాథభూపాలీయ, నామభామాభీష్టనాయకుండు। పారిజాతా...హ్వయకావ్య, వర్యాస్స్వయంవర వల్లభుండు। కల్యాణకౌముదీకందర్పనాటక, కన్యోద్వహనబద్ధకంకణుండు। అమరు

శాహంకారహరిభంగికశ్రం, గారిసంజీవినీకామధునుండు । తాళ చింతామణీవిధూతత్పరుండు । మంచిజామాత రఘునాథమను జనేత । తెలియ నైషధపారిజాతీయకృతియు । నేగురక్కలచెల్లెలై హెచ్చ ననుచు.

చేమకూర వేంకటకవి సారంగధరచరిత్ర, విజయవిలాసములు తెనుగుదేశమునకు చేరి యీవరకే వెల్లడి అయినవిగనుక వాటిని గురించి అందరూ యెరిగేవుంటూరు- యీపుస్తకం చదివినతర్వాత నే విజయవిలాసపుపీఠికకు అర్థం స్పష్టంగా తెలుస్తుంది. ఎన్నని ఉదాహరింతును ! విజయవిలాసంపీఠికలో మరికొన్ని విశేషాలున్నవి చదివిచూడండి. కర్ణాటరాజప్రతిష్ఠాపనవిషయం నిగూఢముగా వర్ణించినాడు. మల్లఅనంతరాజుగారి సంస్థానంలోవుండే కొంకెకోణంగి కవిచౌడప్ప యీరఘునాథరాయలఆస్థానానికి వచ్చి ఆ విద్యావిలాసములు దర్శించి ఆశ్చర్యపడిపోయినాడు. చూడండి:—క॥ నేరుతు నని మాటాడను। వారిజభవునంతవాని వశమా తంజా। వూరిరఘునాథనాయని। గారిసభను కుందవరపు కవిచౌడప్పా॥ అన్నాడు. రఘునాథనాయనికుమారుడు విజయరాఘవనాయుడు రచించిన "రఘునాథనాయకాభ్యుదయ" మనే ద్విపదకావ్యంలో రాచనగరువగైరాలు వర్ణింపబడినవిధం :—

" ఘనతరమదగజఘటలచే నలరు । పెనులాగడపుంభని పెద్ద బవంతి । ... ... హురుమంజి తేజీల।నిరుపమంబగు పటాని బవంతిసెజ్జ । ప్రతిలేక నగరిసంప్రతికరణములు । జతగూడి వాని

యు విశాలశాలయును । తరతరంబులు వేణుదండముల్ పూని । గురిగొల్ల లున్నట్టి కోణెవాకిలియు। రాణువలోఁగల రాజులుదొరలు । శ్రేణులై యున్నలక్ష్మీవిలాసంబు । చినచల్వరాతిచేఁ జెలఁగిసింగంపుఁ । బహిర్వైఖరులఁ గనుపట్టువాకిలియుఁ । జెంగటిపున్నాగ శీతలచ్ఛాయ । రంగైన యచ్యుతరంగకూటంబు । లలితనాకపురీవిలాసగేహంబు । కులగిరిఁ బోలులాఁగులచప్పరంబు । కవివర్ణనీయ మహాగరడికూటంబు । నవరత్నమయమైన నాటకశాల । మదనావతారుడై మన్నారుఁ డున్న। మదనగోపవిలాసమందిరాంగణము । పట్టాభిరామునిభావచిత్రింబు । గట్టిబంగారుచెక్కడపుఁజప్పరము । నీలంపుఁజాయలు నీడలు దేరఁ। జాల విప్పై యొప్పు *చల్వరాజగతి। గలిగి రెండవపుష్పక విమాన మనఁగ । నలరుశ్రీరామసౌధాధిరాజంబు । విజయ చిహ్నములచే వెలయుచున్న । విజయభవనరాజవేదికాస్థలిని। కంచుకివర్గంబు గాచియున్నట్టి । కాంచనోరుకవాటఘటితమార్గంబు । చంద్రికాంతపువింతసంతనపనుల । సాంద్రమై విలసిల్లుజగతిమీఁదటను । పగడాలజగడాలబటువుకంబములు । మగరాలనిగరాలమదనచేతులును । జిన్నారిదంతంపుఁజేరుల్లతుదలఁ । జెన్నారమలఁచినజీనిపత్తులును । పైగోవకెంపురా

* 16 మూళ్ల పొడుగు 13 మూళ్ల వెడల్పు 1½ మూర యెత్తు గలిగి నిగనిగలు దేరుతూ, శ్రీరామ సౌధమున నల్లచల్వరాయి యిప్పటికిన్నీ కలదు. ఇంతకంటె తక్కువది వేరొక మండపమున కలదు. బృహదీశ్వరుని కోవెలమీద యింకొకటి కలదు.

పనులుబోదియలు । భాగ్యైనపచ్చరాపలకపైకప్పు । ఇంద్ర
నీలంబుల సొసఁగులొప్పరియు । చంద్రిక వెదఁజల్లు చలువగోడ
లను । ... ... మేలైనపటికంపుమెట్టికలు గల్గి । కద
నంబులోఁ జోళగని (?) గెల్చినట్టి । పోలికల్ నేపాలభూపాలకు
నకు । దొరతనం బిచ్చినదోర్విలాసములు । దురములో నలసాం
ద్యతుండీరపతులఁ । జేరి గెల్చినగెల్పు సింహాసనమున । నారా
మదేవరాయల నిల్పుటయును । మొదలైనవిజయముల్ ముద్దు
లుగుల్కఁ । బదరక వ్రాసిన భావముల్ మెఱయ । నిందిందిరా
లక యిందిరారమణి । కందళించినవేడుకలఁ గట్టారంప । రమణీ
య మగునిందిరామందిరంబు। మొదలైనగృహరాజములుగల్గి
రాజ। సదన మువప్పురమునఁ జాల నొప్పారు. ... ... రాజ
మూర్ధన్యుఁ డారఘునాథశౌరి । రాజితంబగు నిందిరామందిర
మున ... ... బిరుదుపాత్రిలు విజృంభించియారాజ ।
వరునిముందరనిల్వ వారిలోపలను। బరచాళి గొనియె రూపవతీ
వధూటి। గోదలేక పేరణిగొనె చాంద్రిరేఖ । మిక్కిలికోపుల మె
రవడిఁ జూపి। జక్కిణి వినిపించె శశిరేఖయపుడు। (లోకనాయిక
కీరవాణి మొదలగువారు) మురళిరచాబు తంబురదండె చెంగు ।
స్వరమండలంబు రావణహస్తమునఁగ । విలసిల్లుజంత్రిముల్ వే
ర్వేఱఁబూని, వైలఁదులు కొందఱు వినిపించిరపుడు। భువిమెచ్చన
చ్యుతాభ్యుదయకావ్యంబు । నవగ్రహచిత్రింబు నలచరిత్రింబు ।
హారువైనపారిజాతాపహరణంబు । మెరవడిఁ జూపువాల్మీకిచరిత్ర

జానకీకళ్యాణచాటుకావ్యంబు। తా నిర్వహించినతక్కినకృతులు।
కొందఱు వినిపింపఁ గొందఱు తగిన సందర్భముల సము
స్యలు సేకరింప । నెపుట సంగీతసాహిత్యనాట్యములు। మొద
లైనవిద్యలు మూర్తీభవించె । ......ముద్రికాభరణంబు
ముత్యాలయొంట్లు । భద్ర మహా శ్రీరామభద్రితాళియును ।
ధరియించి నామతీర్థమునకు వచ్చు । తేజిని ... । లక్ష్య
మాలక్ష్మివిలాసంబు చేరి । పావనం బగుగురుపాదద్వయంబు ।
సేవించి వారిచే సెలవు గైకొంచుఁ । గపిలధేనువునకు గ్రాస
మర్పించి । కపురైనయొకజముకాణముమీఁదఁ । జేరి పద్మా
సనాసీనుఁడై యుండి। పౌరులు గొల్వ దర్పణము చూచుచును।
తిరుచూర్ణరేఖతోఁ దిరుమణి నుదుట । ధరియించి మేనద్వాదశ
పుండ్రములును । సవరించి మౌక్తికజపసరం బూని । ప్రవిమ
లాష్టాక్షరీపరమటపంబు । ...... ప్రకటవైభవ మొప్ప
రాజగోపాలు। నకుఁ దిరువారాధనము సాంగముగను."

రఘునాథాభ్యుదయనాటకంలోనిజమాకర్చులెక్క :—

అట్టపణరంగయ లెక్కవినిపించుట :—"చిదంబరనాథమొద
లారిమీద మూడులక్షలమాళ్లకు చెల్లురెండులక్షలున్నా, ము
ప్పైఖఅయిదువేలుగాక పార్శ్వనిల్వ పదిహేనువేలున్నా, శుద్ధని
ల్వ యాభైవేలున్నా, అంతునిల్వ అరవైఅయిదువేలున్నా,
కుంభసం లక్ష్యమీదమణియం మనోప్రత్తి రెండులక్షలున్నా,
యాభైవేలకు రొఖ్ఖచెల్లు లక్షాయాభైవేలు, ధాన్యానచెల్లు

యాభై వేలు, అంతు రెండులక్షలు గాక నిల్వ యాభై వేలు. నాచమాళిమీదకరత్తోరలు లక్షవరహాలకు రొఖ్ఖచెల్లుయెనభై వేలు కాకనిల్వయిరవై వేలు. కోనేటిపిళ్ళమీద సుంకం బద్ధెనిమిది వేలకుచెల్లు పన్నెండువేలు కాక నిల్వ ఆరువేలమాళ్ళు. అంతునిల్వ లక్షానలభై యొక్క వేలమాళ్ళు”

ఆమహాప్రభువుమీద్ద చెప్పబడినసమస్యలు వందలు! ఒక్కటి:

శ్లో॥ కతి కతి నక్షితిపతయః కిం తే రఘునాథనాయకాయంతే।
భువి బహవఃకిల తరవః కింతే సంతానపాదపాయంతేః.

అరవంలో తిరువైయార్ పురాణం మొదలయిన వెన్నో గ్రంథములు యీ రాజేంద్రునిఆదరణమీద రచింపబడినవి. “తంజావూరిపాట” అని యిప్పటికి చెల్లుతూవున్న సుప్రసిద్ధి ఆనాడు మనరఘునాథరాయాదులు పుట్టించినదే.

రఘునాథనాయనివారికుమారుడు విజయరాఘవనాయుడు. ఈయన సర్వవిధముల తండ్రినిబోలిన మహాపురుషుడు. మహాభోగి, మహాత్యాగి, అతిసుందరుడు. ఈయన చిరకాలం జీవించి యుద్ధంలో మృతిపొందినాడు. ఈయనకాలంలో యెందరెందరో వేశ్యలు సంగీతసాహిత్యములలో, కవిత్వములో బహుప్రసిద్ధి చెందినారు. శతక్రతుశ్రీకుమారతాతాచార్యులవారు, ఈయన గురువు. శ్రీరంగవిమానదర్శనార్థమై యీయన, చుక్కలంటేటట్టు కట్టించినమేడ యిప్పటికీ చెక్కుచెదరకుండా వున్నది. కాని కొన్నాళ్ళక్రిందటగవర్నమెంటువారుకొన్ని అంతస్థులు తీసివేయించి

నారు. తంజావూరు, దివాణం, నగరు, యీప్రభువు మిక్కిలి పెంపొందించినాడు. రాజగోపాలస్వామికి, మన్నారుదేవునికి అనేక కైంకర్యములు నడిపించినాడు. ఈయన రచించినరఘునాథనాయకాభ్యుదయంచివర వున్నవిధం:—అని హేమకమలాసహాయుని పేర...తనతండ్రియే కులదైవం బటంచు । ననిశంబు గొల్చు మహారాజయోగి । శతసహస్రాధిక సకుటుంబవిప్ర। సతతాన్నదానదీక్షాధురంధరుండు । జీర్ణకర్ణాటక (శ్రీరంగరాయ । పూర్ణసింహాసనాభ్యుదయప్రదాత) సింహాసనంబు । పూర్ణించి నిలిపిన పురుషరత్నంబు । కమనీయరుక్మిణీ కళ్యాణముఖ్య । సమధికనాటకసంవిధాయకుండు॥” చెంగల్వకాళయ అనే కవీశ్వరుడు ఈయనపేర అనేకకావ్యములు రచించినాడు. రాజగోపాలవిలాసమనేకావ్యములో ఉన్నవిధం:—

మ॥ చతురంభోధిపరీతభూవలయవాస్తవ్యావనీదేవతా । తతు
లభ్యంజనభోజనాదులను మోదంబందఁగా బ్రహ్మాసం। తతిఁ
బాలించునృపాలుఁడీతఁడనినిత్యప్రీతుఁడై బ్రహ్మమ। త్క్ర
తినాథుఁ విభవాయురున్నతుల సత్కీర్తుల్ గనంబ్రోచుతన్॥

సీ॥ ఒక్కొక్కయెడఁ జీనిచక్కెరపానకం బానిన ట్లాహ్లాదమావ
హిల్లు। ఒక్కొక్కయెడఁదావి నెక్కొనవిరవాది సరములెత్తినరీతిఁ
బరిమళింప । ఒక్కొక్కయెడఁజవ్వులుప్పతిల్లఁగ మందమారుతం
బులు వీచుమహిమ చెలఁగ । ఒక్కొక్కయెడ మేనఁ జొక్కు
సంపాదించు వెలఁదివెన్నెలతేటవిధము మించ॥ గీ॥ గవిత రచి

యింప విజయరాఘవవిభుఁడె। నేర్పు నని వాణి నర్తించు నేర్పు
మెఱయఁ। జామరానిలకందళచలితమగుచుఁ। దనరు సభలోన
నలశారదాభ్రజంబు॥ సీ॥ తీఁగమెఱుంగులతీరున నిరుగడ వరుస
బంగారుపావడలు మెఱయ। పఱుపుగా వలగొన్న భానుమండల
ములహారువ్వన నపరంజిహారిగె లమర। మొగులుమొత్తంబులు
మోహరించినరీతిఁ బహ్మునాంబ్రాణిధూపమ్ము లలర। విద్యా
విశేషముల్ వేర్వేఱ హావణించుహావణికబిరుదవాద్యములు మె
ఱయ॥గీ॥ వీరవేంకటరాయపృథ్వీమహేంద్రు। దత్తబహువిధబిరు
దముల్ తనరుచుండ। సముఖమున నిల్చి యాముద్దుచంద్రరేఖ।
వివిధవిద్యల వినిపించెవింతయనఁగ॥ సీ॥ చాపడ కేళికరూపవతీకాం
త...చూడామణి చంద్రరేఖ। చెలువగుజక్కిణి చెలువమూర్తిన
ధూర్జటి కొరముకోమలవల్లి గురునితంబ। నవపదంబులు లోకనా
యికాలోలాక్షి యలదేశిశశిరేఖకాబ్జవదన। దురుపదంబులు రత్న
గిరినితంబినియును బేరణివిధము భాగీరథియును॥గీ॥ మదనబలదూ
త్యనవరత్నమాలికాది। బహువిధాలక్ష్యనాట్యప్రపంచ మెల్ల।
ఘనత విలసిల్లఁ దక్కినకాంత లెల్ల। నభినయించిరి తమనేర్పు
లతిశయిల్ల॥ సీ॥ వీణవాయించెను శోణాధరయొకర్తు కిన్నరమీ
టెను కన్నెయొకతె॥ ... సీ॥ ప్రస్తారసంఖ్యను బదుమూఁడుకో
టులు నలుబదిరెండులక్షలు పదేను। వేలు నేనూఱును వింశతి
యును నాలువృత్తంబులందు నేవృత్తమునకు। నేవర్ణ నవమస్య
శీవు గూర్పు మటన్న నావృత్తమున సమస్యనురచించి। యందు

కు శ్లోకంబు లాశువుగాఁజెప్పి యవి తెనుఁగునను బద్యములుచేసి।
యిరువదాఱును ఛందంబులెత్తిఁగియిట్లు। కవితచెప్పినవారు లోక
మునఁగలరె। యనుచువినుతింప వినిపించి ఘనతఁ గాంచె। గీర్తి
నియగుణాలంబ కృష్ణమాంబ॥ సీ॥ శ్రీవత్సగోత్రుండు శ్రీకరపాక
నాడార్వేలబంధుజనాతిశాయి। ...పార్వతీపరిణయప్రముఖప్ర
బంధనిబంధధురంధరప్రౌఢఫణితి॥ గీ॥ మైన చెంగల్వవేంకటయ్య
యును, రావిసాతులతిరుమలయ్యతనూజకృష్ణ। మాంబయును
గన్ననిధి కాళహస్తిగిరిశ।కలితచతురోక్తి భాంవి కాళసుకవి॥ గీ॥
అయ్యదినములరామభద్రమ్మవారు। నేఁడు కృష్ణాజికవితల నేర్పు
మెఱసి। వినికిసేయుట లెల్ల మీఘనతఁ గాదె। కవివినుతచర్య!
చెంగల్వకాళనార్య! సీ॥ శాలివాహనశకసంవత్సరములు వేయేనూ
ఱునేఁబదియేనువరుసఁ।జనఁగ శ్రీముఖనామసంవత్సరంబున శ్రావణ
శుద్ధ పక్షమున ద్వాదశిని సౌమ్యవాసరంబున దక్షిణద్వారకను
కృష్ణతీర్థమందునియమమున। స్నానంబు గావించి సంకల్ప
పూర్వంబుగాను షోడశమహాదానములును। ఘనత మీఱఁ గళా
వతీగర్భశుక్తి। ముక్తికఫలంబు రఘునాథమహీపసుతుఁడు।
విజయరాఘవమేదినీవిభుఁ డొసంగె। వేదవేదాంగవిదు లైనవి
[illegible]లకును ...... సీ॥ అలనహ్యాజాతటి నగ్రహారంబులు బ
హు రేఖమించునుంబళియూళ్లు। బంగరువనువులపచ్చలపళ్లకి
పసిఁడికొమ్ములకట్లభద్రకరులు। పడివాగెతేజీలు బంగరుకా
ళాంజిహడపంబు కాళాంజిహంసకంబు। తరమైనచౌకట్లు తార

హారంబులు నంగుళీయాదిరాజార్హభూష । లెలమి నపరంజి
పుల...ములును గిండ్లు । పెట్టెలకోలంది జాళెలు మట్టుమీఱి
నట్టి......సుమగర లాత్మఘనత । కనుగుణంబుగ దయచేసి
యపుమ మఱియు॥ క. కేళాకూళులుసజ్జల। కేళీవనములునుమిం
చుగృహరాజంబుల్।శ్రీలెసఁగనోసఁగిలోకులు। మేలనికొనియాడఁ
గరుణ మీఱఁగ నంతటి॥ ఉ॥ ఎంతటిభాగ్యశాలి యితఁ డెంత
టిధన్యుఁ డటంచు నెంచిరో । ధ్వాంతమునందుఁ బాండ్యవసుధా
ధిపనందన లాదిగానైనయా।కాంతలు గొల్వ నన్ను సముఖంబునఁ
గన్నులఁ గప్పకొంచు న । త్యంతబహూకృతుల్ సలుపునవ్విభు
వంశము సన్నుతించెదన్॥

రంగాజమ్మ రచించినఉషాపరిణయమున :—

" మఱియును......దానరాధేయుండును.......రాజగో
పాలనిత్యకైంకర్యధుర్యుండును, చతుర్వేదశతక్రతు శ్రీనివాసా
చార్యచరణసరసిజసేవానిష్ఠాగరిష్ఠుండును, ...రఘునాథనృ
పాలనందనుండును, రచితకళావత్యంబికానయనానందుండును న
గునవ్విజయరాఘవేంద్రుండు రామణీయకవిరచితరాజరాజసభా
విజయంబగు రాజగోపాలవిజయంబునందు నతులితవిలాసవతు
లైన కులసతులును, విబుధసన్నుతమతియగు విజయవేంకట
పతియును, మహితప్రభావుండగుమన్నారుదేవుండును, తతయశో
ఘనుండగు తాతఘనుండును, రంగద్యశోవిలాసుండగు చెంగమల
దాసుండును మొదలగు నిఖిలజనమిత్రులయిన పుత్రులును, ని

రుపమచరిత్రపవిత్రులయిన పౌత్రులును, నిరవద్యరూపరేఖాకన
కపుత్రికలయిన పుత్రికలును నింపువెలయఁ దామరతంపు
రై నిండియుండఁ జెంగట శృంగారవతులు రంగురక్తులు మీఱి
సంగీతమేళంబు గావింప నగ్రభాగంబున నాచార్యాగ్రేసరుం
డగుశతక్రతుశ్రీనివాసాచార్యుండు కృతదురితభంగంబగుహరి
సంకీర్తనాప్రసంగంబు గావింప నింపుమీఱ, నేనును శృంగారరసం
బు చెన్నుమీఱుమన్నారుదాసవిలాసంబు వినిపించుచున్న సమ
యంబున. సీ॥ వేంకటేంద్రునిపుత్రి వినుతసద్గుణధాత్రి ఘన
యశోరాజి రంగాజి వినుము । మాధుర్యమున మించుమన్నా
రుదాసవిలాసప్రబంధంబు లలితఫణితిఁ । గావించి మిగుల శృం
గారంబు గన్పట్టఁ బదములు మృదురసాస్పదము లగుచు। రాణిం
ప రచియించి రామాయణంబును భాగవతంబును భారతంబు ॥
గీ॥ సంగ్రహంబుగ రచియించి సరసరీతి । మమ్ము మెప్పించితివి
చాల నెమ్మి దనర।బరఁగ హరివంశమున నుషాపరిణయకథ। తెనుఁ
గుఁ గావింపు మింక నీవు తేటగాఁగ" అని సబహుమానంబుగాఁ
దాంబూలజాంబూనదాంబరమాల్యాభరణంబు లొసంగిన నే
నును బరమానందంబుఁ జెందుచుఁ బతియును,గతియును, కుల
దైవంబు నయిననీదుపాదారవిందంబులు డెందంబున సేవించుచు
న్న తనకు మీ రానతిచ్చుకథాసంవిధానంబు సర్వంబును న
వగతంబగుఁ గావున నట్ల రచియించెదఁ బంబరశతంబు మంజువా
గ్ఫణితి*రంజిల్లం బలికినం దత్ప్రమదంబు సంతోషించు తెఱంగున

మదీయవచనకుసుమపూర్వకం బంగీకరించి నన్నుఁ గటాక్షింపుఁ
డని విన్నవించిన లాలించి యాచార్యచరణంబులకు వందనంబు
గావించి యమ్మహామహునియనుజ్ఞ గైకొమ్మనుటయు నట్లన
సేవించిన దీవించి గురురాజపట్టభద్రుం డిట్లనియె.

క. నీపతి మన్నరుదాసుఁడు। గోపాలుఁడు గనుక నితఁడు కో
ర్కులు హెచ్చం। జేపట్టె మనుప నెలకొను। నాపలుకుల నెలఁత
నీముఖాంబుజనీర్మల॥ సీ॥ తనరెడు మన్నారుదాసవిలాసంబు న
మర నీ వొనరించునప్పు డేము। విజయరాఘవమహీవిభునినంశా
వళి వినిపించితిమి గదా విశదముగను... మన్నారుదాస విలాస
మున:— కం॥ చతురాస్యుండవఁదగునీ। పతియిటు నినుగారవించి
బహుమతిదోఁపఁ। గృతిరచియింపుమనెఁ భా। రతికిం బ్రతి
వత్తునమ్మ రంగాజమ్మా॥ సీ॥ నావిభుండైన మన్నారుదాసుని
చేత (విజయరాఘవుఁడే) ముదమున మంజరీముఖ్యకృతులు।
పొగడొందఁ నంకితంబుగఁ గాంచు శ్రీరాజగోపాలశౌరికిఁ గోర్కి
మీరఁ। నే నంకితము సేయునిటువంటిమన్నారుదాసవిలాసంబు ధ
రణిలోనఁ। బరమభాగవతునిచరితంబు గావున వినినవ్రాసినఁ
జదివినజనులకు॥ గీ॥ నాయురారోగ్య పుత్రపౌత్రాభివృద్ధి। ధన
కనకముఖ్యవస్తు వాహనసమృద్ధి। నిరుపమానకవిత్వ పాం
డిత్యమహిమ। కలుగు నాచంద్ర రవితారకంబుగాఁగ॥

ఈవిద్వాంసురాలిగద్య:—

ఇది శ్రీరాజగోపాలకరుణాకటాక్షవీక్షణానుక్షణప్రవర్ధమాన

సారసారస్వతధురీణయు, విచిత్రతరపత్రికాశతలిఖితవాచికార్థావ
గాహనప్రవీణయుఁ, దత్ప్రతిపత్రికా శతస్వహస్తలేఖనప్రశస్త
కీర్తియు, శృంగారరసతరంగితపదకవిత్వమహనీయమతి స్ఫూర్తి
యు, నతులితాష్టభాషాకవితాసర్వంకషమనీషావిశేషశారదయు,
రాజనీతివిద్యావిశారదయు, విజయరాఘవమహీపాలవిరచితకన
కాభిషేకయు, విద్వత్కవిజనస్తవనీయవివేకయు, మన్నారుదాస
విలాసనామకమహాప్రబంధనిబంధనకృతలక్షణయు, మహనీయ
రామాయణభాగవతభారతకథాసంగ్రహణవిచక్షణయుఁ, బస
పులేటివేంకటాద్రిబహుజన్మతపఃఫలంబును, మంగమాంబాగర్భ
శుక్తిముక్తాఫలంబును, రంగద్గుణకదంబయు నగు రంగాజమ్మ
రచనరచనాచమత్కృతిం జెన్నుమీఱు నుషాపరిణయం బను
మహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

*ఈమహారాజు సదాకాలము వేశ్యలతో సంతోషిస్తూ వుం
డగా, పతివ్రతలయిన పట్టపురాణి, వేశ్యను నిందిస్తూ దాసిద్వా
రా యేమో కబురంపిందట, విద్వాంసురాలైన (రంగాజో, కృ
ష్ణాజో, ఎవరో!) ఆ వేశ్య ఈపద్యము రచించి తిరిగి పంపినదట:—

ఉ. ఏవనితల్ మముం దలఁప నేమిపనో తమ రాఁడువారుగా
రో వలపించునేర్పెఱుఁగరో తమకౌఁగిటిలోన నుండఁగా

---

* ఈసందర్భం పొరబాటున పూసపాటి విజయరామరాజాగారిదిగా "చాటుపద్యమణిమంజరి"లో వ్రాసినాను. కాదు, ఈవిజయరాఘవనాయ
ణ్ణిగూర్చినదే! ఇంకాకొన్నిపద్యములు ఈమహారాజుమీదివి అందులో వు
న్నవి చూడండి!.

రావదియేమిరా విజయరాఘవ! యంచిలుదూతి బల్మిచేఁ
దీవరకత్తైన పెనఁగి తీసుకవచ్చితినా తలోదరీ!.

ఈక్రిందిపద్యమున్నూ ఆమహారాజును గూర్చి చెప్పబడ్డదే-

ఉ. రాజనిభాననా! సరసురాలవు జబ్బుగనల్లినావదే
మే జడ? యింతకంటె వలెనే? వలెనే బిగియించియల్లవే
యోజవరాల! నేత్రపనియున్నది; దోసను!దోసమే!! మహా
రాజగునట్టియవ్విజయరాఘవుమై చిగురాకె కోమలీ!.

ఇట్టిపద్యము లెన్నోవున్నవి. వేశ్యలు చెప్పినవే! పద్యాలు సరిగదా! పదాలెన్నెన్నివున్నవి! ఆహా! వందలునందలు! యక్షగానాలెన్నెన్ని! ఎంతెంతస్వారస్యం! రెండుయక్షగానాలనుండి రెండుపద్యాలు రెండుపదాలుచూపుతాను:—విప్రనారాయణచరిత్ర:— క. అక్కక్క! చూచితే వీఁ, డక్కట! మనదిక్కుచూడఁ డంతటివాఁడా! । చక్కెరవిల్తునిగెల్చిన । ముక్కంటియు నన్నుఁ జూచి మోహింపఁడతే!.

క. నీనటనలు గని చొక్కను । నానటనలు గాంచి చొక్కనటుఁడో విటుఁడో । యీనారాయణదాసుఁడు । సానులకును మానులకును సంగతి గలదే!

పూతనాహరణనాటకం:—

వల్లనిదేవర నామము పాతిన। బల్లాలరాయడు బసవయ్యకొడుకు॥ నారదయ్యసుప్పనాతిని పెళ్లాడి। బాదతకతసెప్ప బైరదేవరకు ॥రంబకుబుట్టినరాబణుడనగాను। కుంబకర్ణుని పెద్దకొడుకుగా

దంట్రా॥ అతికాయుడంగదు డబదర్మరాజుతో। అతివకై పోట్లాడిరదివింతగాదా!॥ మనకు వరాలిచ్చే మైలారదేవర అనుమంతుదేవర కల్లుడుగాడా॥ తన్ను వేసివాడున న్నెత్తుకొనిపోయె।కన్నగాడుసూడుకాళ్ళేతినితోడు॥ దూడలుమేపుతూ। ఆడనున్ననన్ను । ఈడకుదెచ్చినవాడెవ్వడురా ॥ గొంగడిగానముకోపమువచ్చెని । గంగడుసేసినకపటముగాదా! ॥ నాముక్కులోపలనాలికగానము। యేమిసేసిపోయెనెట్టుడువచ్చి ॥ అక్కలమ్మకునేడుమొక్కుసెల్లింతాము। వక్కలాకులువేగవండరవోరీ!॥ గొల్లలకెల్లనుకొలముదేవరవయి । యెల్లమ్మయెల్లమ్మ! యేలుకోవమ్మా!॥

పాండ్యరాజులకు, ఈచోళరాజులకు, అచ్యుతప్పనాయని వారికాలంనుండి తగవులు సాగుతూ వచ్చినవి. తిరుమలశౌరి, భార్యను చంపినాడన్నసంగతి యెంతనిజమో! సరియయిన గ్రంథదృష్టాంతములు కానరాలేదు. గొబ్బూరి- జగ్గరాజుమూలమున నడిచినయుద్ధం సుప్రసిద్ధం. చొక్కనాథనాయనితో యుద్ధంచేసి వీరస్వర్గం పొందేటప్పటికి విజయరాఘవనాయుడు ముసలివాడు. ఆయుద్ధంలో స్త్రీబాలసహితంగా అందరూ హతమైనది సత్యము. ఆనగరిలో ఇప్పటిసరస్వతీమహాలులో ఒకపార్శ్వమందు స్త్రీలందరూ దగ్ధమైరని స్థలజ్ఞులు చెప్పుతూవున్నారు. ఇప్పటికిన్ని, ఆపక్కలకు మహారాష్ట్రరాజస్త్రీలు యెవ్వరూ వెళ్లరట! అక్కడకట్టడపుమీదితట్టునల్లగా మాడిపోయి చెక్కలుచెక్కలు రాలిపోయినగుర్తు యిప్పటికీ ఆవెనకటిమహాదహన

మును జ్ఞాపకము చేస్తూ వున్నది. పరువుమర్యాదలుగల రాజసంబంధులందరూ ఆమహాయుద్ధంలో మడిసిపోయినారు. నాయకరాజులు పుణ్యాలోపం చేత భూమిపై అవతరించిన దేవతలని చెప్పవచ్చును. వారిదశ ఆవిధంగా నడిచినది. భరతఖండములో ఉత్తరమున కాశ్మీరదేశము యెటువంటిదో దక్షిణమున చోళమండలము అటువంటిది. బంగారుపండుగల ఆభూమిని పరిపాలించి నాయకరాజులు సంపాదించిన భాగ్యమంతా దేవతలపాలు, భూదేవతలపాలు, చేసినారు. ఇప్పటికి తంజావూరుజిల్లాలో రెండువేల దేవాలయము లున్నవి. హిందూదేశం అంతటిలో దేవాలయముల శోభ చూడవలెనంటే దక్షిణదేశంలోనే గదా చూడవలెను! వారు దేవాలయములు దేవతాస్థానములుగానే గాక రాజ్యాంగరక్షణస్థానములుగా కూడా కట్టినారు - తంజావూరు బృహదీశ్వరుని ఆలయపు కట్టుదిట్టం చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. తంజావూరుజిల్లాలో అగ్రహారములకూ, ధర్మసత్రములకూ మితి లేదు. పంచనదం మొదలైన పుణ్యక్షేత్రముల వైభవం దర్శించి తీరవలెను. ఆకావేటికాల్వలసొంపు చూచితీరవలెను. విద్యావిశారదులుగనుక ఆనాయకరాజులు సరస్వతీ భాండాగారం వొకటి నెలకొల్పినారు. అద్భుతగ్రంథములు అనేకం అందులో వున్నవి. పోయినవిపోగా ఆనాడు యజ్ఞనారాయణదీక్షితులు, రంగాజి, మొదలైనవారు తమచేతులతో వ్రాసిన తాటాకులపుస్తకములు కొన్ని యిప్పటికీ ఆపుస్తకభాండాగారములో

వున్నవి. నాయకరాజులు లేరుగాని యిదివరకు ఉదాహరించినవిధమున రాచనగరు ఇప్పటికీ వున్నది. ఆకొల్వుకూటము లున్నవి. ఆరామభద్రవిగ్రహాలు ఉన్నవి. ఆరంగులచప్పరా లున్నవి. సంగీతశాల లున్నవి. గరడికూటము లున్నవి. కేళీతటాకము లున్నవి. ఆయుధాగారము లున్నవి. ఎన్నెన్నో వున్నవి. ఆయాభాగము లన్నీ గ్రంథదృష్టాంతముల ప్రకారం పరిశీలించి గుర్తించి కాలవైపరీత్యమునకు కటకటా! అని వగచి కన్నులనీరు కార్చినాను. దక్షిణదేశంలోని ప్రజలు ఇప్పటికిన్నీ నాయకరాజుల పుణ్యకథలు ఒళ్లుపులకరించగా, కన్నుల ఆనందబాష్పములు రాలగా, స్మరిస్తూ వుంటారు! ఈవిషయం ఇంతట నిలుపుతాను - ఫలమేమి ?*

చొక్కనాథనాయనివారి ప్రతినిధిగా తంజావూరుకు వచ్చిన "అళగరి" ఆంధ్రభాషపై అత్యంతాదరము కలవాడు. కామేశ్వరకవిచేత యితడు సత్యభామాసాంత్వన మనేకృతి చెప్పించి

---

*చం. చిలుపలితావులుం జవులుం జిమ్మెడు కమ్మనిపూవుం దీవలో వల
గొనిగానలక్ష్మి విలసిల్ల జెలువమ్ము జనించు రూపరే। ఖలో యనునట్లు
తంజపురిం గన్నులు కొందలు గొబ్బిపాటమై। చ్చులోలుక వీనులంగనులం జూ
బ్బనచూలు జుట్టిపొంగితిక.

ఉ. వినునో వీనులు, కాంచునో కనులు, నుస్వాదించురునో జిహ్వనే। మ్మనమే
మరచ్యునో, తత్కనంగములు నెమ్మది క్రింద్రవర్తించునో। యనుమానింపగ
రాక తంజపురి దివ్యస్తవ్య మార్గంగిత। స్వనగానామృతపానపుందము మహో
త్సాహంబు మాకేర్పడెక.

న్నాడు. చొక్కనాథనాయనివారికి అతడు సవతితమ్ముడని సత్యభామాసాంత్వనములో వున్నది. ఇందులో దూదుభాయి అని వున్నది.

*ఇంక రాయసం వెంకన్న నియోగిగారి పన్నాగములు పరికించండి; బలేతంత్రగొట్టు. చెంగమలదాసును ఉద్ధరించేటందుకు కంకణం కట్టినాడు. అళగిరికి, చొక్కనాథనాయనికి స్నేహం చెడగొట్టినాడు. కావలసినపరివారం కూర్చుకొన్నాడు. ఎంతెంతో చేసినాడు. చెంగమలదాసును సింహాసన మెక్కించి నాయకరాజ్యం నిలవబెట్టినాడు. ఈతనిచరిత్ర యీవిధంగానే నడచివుండెనా చాణక్యుడు, రాక్షసుడు, యుగంధరుడు, మొదలైనవారివలె జగత్పూజ్యుడై వుండేవాడు. ఈపరిశ్రమ అంతా స్వార్థంకోసం నడిచినది. స్వార్థానికి భంగంవచ్చేటప్పటికి, తాను కోరుకొన్న పదవి తనకు రాకపోయేటప్పటికి, కూడదీసినరాజ్యం కూలదోసినాడు. అంతఘనకార్యం నడిపినవానికి తగదుగదా యింతక్షుద్రపు స్వార్థవాంఛ! తననీచబుద్ధికిఫలం అనుభవించకపోయినాడా! అన్నీ అన్నిగానే యేర్పడినవి. దాసీది రాజ్యాంగవిషయంలో ఆలోచన

---

* ఇతడు బింకాలమారి. పొగడితే పొంగిపోయేవాడు. తంజావూరికోట నాలుగుతట్టులనూ యేకోజీని నాలుగురోజులలో తాను వోడించినట్లు "పెదగిరివిజయము" అని గ్రంథం చెప్పించుకొన్నాడు. ఊళక్కి గెల్పుచాటించుకొన్నాడు. నాలుగుదిక్కులకూ నాలుగు శిల్పలమాలికలు పెద్దవి. మొత్తం చరణాలు [illegible] ఉంటవి. గ్రంథం కరిగి పోతుంది. కొంచెంకూడా ఉదాహరించలేను.

చెప్పడమేమిటి? కోమటిబిడ్డ మంత్రిత్వమేమిటి? "కోమటిపిరికినూతిలోవురికె" అంటారు. చేతగానిదొరతనంగతి యీవిధంగానే వుంటుంది. ఇంతకూ, రాయసం వెకన్నే చేతులారా చెరిచినాడు. తాను చెడ్డాడు. చోళరాజేలినా, పాండ్యరాజేలినా ఇద్దరూ తెలుగువారే, మనవాళ్లే. పిట్టతగవుపిట్టతగవు పిల్లి తీర్చిందన్నట్లు తగవులన్ని చల్లార్చి తానే యేకోజీ రాజ్యంకట్టుకొన్నాడు 1674 సంవత్సరమున; ఈయేకోజి జగత్ప్రసిద్ధుడయిన శివాజీకి తమ్ముడు, నాటితో సరి చోళదేశానికి తెలుగురాజ్యపుసంబంధం; నాటినుండి నిన్న మొన్నటిదాకా యేకోజీసంతతివారే మహారాష్ట్రులే పాలించినారు. వీరు నాయకరాజులకీర్తిని నిలిపినారేగాని చెరచలేదు. వీరూ పెక్కుమంది తెలుగుకవులను ఆదరించినారు. తెలుగుభాషను మిక్కిలి పోషించినారు. మహారాష్ట్రరాజులచిత్రపటములు ఎన్నెన్నో తంజావూరునగరిలో వున్నవి. కాని నాయకరాజుల చిత్రంపటం వొకటికూడా కానరాదు. మహారాష్ట్రరాజులే నాశపరచివుందురు. కాలప్రవాహం మహారాష్ట్రరాజులనూ ముంచివేసినది. భవభూతివర్ణించినట్లు అంతామారిపోయిందిగాని ఆమేడలు, మిద్దెలు వగైరాలు ఇంకా చెడక వెనకటి స్థితిగతులను స్మరింపజేస్తూ వున్నవి.

దక్షిణదేశంలోపుట్టిన తెలుగుప్రబంధాలు వందలువందలు. ముక్కుమొగం చూడక కొందరు వెక్కిరిస్తున్నారు మంచిప్రబంధాలుకావని; కాని, వారిమాటలను మనం పాటించరాదు.

మంచికాలం వస్తుంది. అందరూ వాటివల్ల ఆనందిస్తారు.

అసలుకు మించిపోయింది కొసరు. అయినా చెప్పవలసిన సంగతు లెన్నో చెప్పనేలేదు. విడిచిపెట్టినాను. ఈప్రచురించిన అసలు కథావృత్తాంతం చెన్నపురిలైబ్రరీలో వున్నది. హెచ్చు తగ్గులు చెయ్యలేదు. కాని, క్రొత్తచేసినాను. భాషాస్వభావం పాడు చెయ్యలేదు. ఇందులో *కథలవంటి సందర్భములు కొన్నివున్నవి. ముక్కరవృత్తాంతం మొదలయినవి. నేను తీసివేయలేదు. మధురరాజులచరిత్రకూడా వ్రాయవలసినదే. ఆంధ్రులు పూర్వమెంత ప్రాభవము ననుభవించినారు. నాయకరాజులకీర్తిని ఆరాధించవలెననే కోరికను ఈవిధముగా తీర్చుకొన్నాను.

చెన్నపురి.
10-6-1914. } వేటూరి - ప్రభాకరశాస్త్రి.

---

* సీ॥ చోళదేశము మున్న చుట్టుముట్టిరిపాండ్య మండలంబున వెన్క నిండి రాంధ్రు । లవలఁ గేరళదేశ మాక్రమించిరి మీఁద సింహళంబునకు సంజియలు వైచి । రల వాఁడు తమబాస తెలుఁగు బాసయె రాజ భాషగాఁ బూజింపఁ బడియె నట । నాంధ్రులిప్పటికి నయ్యె దేశములయందుఁ గలరెంద రెందరో కలదు తెలుఁగు॥ గీ॥ ఆంధ్రుల న్ద్రావిడులనంగ నన్నదమ్మ । లొక్క ఫలమున బీజము లొక్కటిప్పు । డెందు నైకమత్యంబునఁ బొందిపొసఁగి । యాత్మహితములసం [illegible]ట యుక్తము కద !

శ్రీరస్తు.

తంజావూరి యాంధ్రరాజుల చరిత్ర.

ఆదిలో కృష్ణదేవరాయలవారు కటకరి మొదలుకొని కన్యాకుమారిదాకా దేశం లోపరుచుకొని సుఖసత్కథావినోదంతో విజయనగరంలో రాజ్యం యేలుతూవుండగా, మధురలో చంద్రశేఖరపాండ్యుడున్నూ తంజావూరులో వీరశేఖరచోళుడున్నూ రాయలవారికి వశవర్తులై రాజ్యంచేస్తూవుండిరి. అలా తంజావూరు వీరశేఖరచోళరాజు బలాత్కారంగా మధుర చంద్రశేఖరపాండ్యుణ్ణి జయించి ఆరాజ్యం యావత్తూ కట్టుకొని యేలసాగెను. అందువల్ల చంద్రశేఖరపాండ్యుడు యెత్తుపడి విజయనగరం రాయలసముఖానకువచ్చి జరిగినవర్తమానం విన్నవించుకుంటూ "మాదగ్గిర కప్పంపుచ్చుకుని మమ్ము ఆజ్ఞలో నడిపించుకొనివస్తూ వున్నారు. లోకంలో "దుర్బలస్య బలం రాజా" అని న్యాయం వున్నది. మాకు గతి యేమి ఆజ్ఞాపిస్తున్నారో అలా నడుచుకొంటున్నాము. మాకుదిక్కు మీరుగాని మరియెవరూ లే" దంటే అప్పుడు రాయలవారు ఆమాటలువిని ఆగ్రహపడి తమతో శేఖానా అధికారిఅయిన నాగమనాయని పిలిపించి దక్షిణరాజ్యం యావత్తూ మీతో శేఖానాకు అడమానం వున్నదిగదా! ముట్టివుండగా పాండ్యుడిరాజ్యం చోళుడు బలాత్కారం

కట్టుకోవడమేమిటి? మీరే సైన్యసమేతంగా పోయి ఆదుష్టుడైన వీరశేఖరచోళరాజును తగినట్టు శిక్షచేయండి. ఈపాండ్యరాజుకు యథాప్రకారం రాజ్యంయిప్పించండి. చోళరాజ్యం జప్తీచేసి సర్కారుయిలాకాలో మనుష్యులనువుంచి మీజమాబంది అర్థంమాత్రం మీరుతీసుకొని తిరిగిరండి అని ఆజ్ఞాపించిరి. అప్పుడు పాండ్యరాజును తోడుకొని నాగమనాయనివారు దళసమేతంగా వచ్చి వీరశేఖరచోళణ్ణి శిక్షచేసి ఆరాజ్యం తనవశం చేసుకొనిరి. తర్వాత మధురకుపోయి చోళుడువుంచివున్న ఠాణాలను తరమగొట్టిరి. కాని రాయలవుత్తరువుప్రకారం పాండ్యుడికియివ్వక ఆరాజ్యమున్నూ తానే అపహరించుకొని అనేకదినములనుండి పాండ్యుడికి స్వాధీనంగాని గ్రామాలు యావత్తూ ఆజ్ఞలోనికి తెచ్చుకొని స్వతహాగా రెండు రాజ్యాలుయేలుకుంటూ వుండిరి. అప్పుడు పాండ్యరాజు తిరిగి విజయనగరంపోయి రాయలవారిదగ్గిర "మీరయితే మాకు రాజ్యంయావత్తు కట్టియిమ్మని నాగమనాయనివారిని అంపించినారుగాని ఆయన చోళరాజును కొట్టి ఆరాజ్యంపాండ్యరాజ్యం రెండూ తానేకట్టుకొన్నాడు" అనిఫిర్యాదు చేసుకొన్నంతలో రాయలవారు నాగమనాయనిపేరను ఆజ్ఞవ్రాయించిరి. పాండ్యరాజ్యం పాండ్యుడికి పట్టంకట్టమంటేనీవు అపహరించుకొన్నావు. నిన్ను ఆవిధంగా రాజ్యమేలడానికిమేము అంపించలేదు గనుక యీ ఆజ్ఞచూస్తూనే చంద్రశేఖరపాండ్యుడికి పట్టంకట్టి అతిత్వరగా నీవు లేచిరమ్మని వ్రా-

యించినారు. అప్పుడు నాగమనాయనివారు బదులువ్రాసినదేమనగా — ఈగ్రామాలు యావత్తూ జాగ్రత్తచేసేటప్పటికి నేను అనేకద్రవ్యం కర్చుచేసినాను. ఈపాండ్యుడు ఇంతకులోనయినం మీదగ్గిరికిరారాదా! ఇంత అరాచకంగా వున్నరాజ్యం మనకు స్వాధీనానకురాదని ఇదివరదాకా ఊరికేఉన్నాడు. ఇప్పుడు చోళరాజునుకొట్టి రాజ్యం కట్టడంకాకుండా అరాచకంగా ఉన్న రాజ్యంకూడా స్వాధీనంలోనికి తేవడంచూచినాడు. ఇంతకుమునుపు రాజ్యంనాకు స్వాధీనానకురాదు. మీరు [illegible]వత్తుకట్టుకొని నాకు అన్నవస్త్రాలకుమాత్రం జరిగిస్తే [illegible]ను అని చెప్పుకొంటూ ఉండేవాడు. ఇప్పుడు అతనికి ఆశపుట్టింది. అయితే నేమాయెను. అతనికి రాజ్యంఇస్తే నగరికి తోఫారూకలుకూడా రావు.

మరిన్ని ఇతను పాండ్యవంశం అని చెప్పుకోవడం మాత్రమే కాని జాతికితక్కువ. దాసికొమారుడు. రాజ్యం ఇతనికి అర్హం కాదు గనుకనే చోళరాజుకట్టుకొని యితణ్ణి వెళ్లగొట్టినాడు. దూరంగా ఉన్నాము గనుక ఈజాతినీతులు మనకు తెలియలేదు. ఇంతకు నేను బహుదినములు తమకొలువు కొలిచినాను. ఇక కొన్నిదినములు అయినా సుఖపడవద్దా! ఇదిగాక అనేకద్రవ్యం యీసంస్థానంమీద పెట్టి యింతమాత్రం రాజ్యం స్వాధీనంలోనికి తెచ్చినాను. నాఅర్థం యావత్తు రాబట్టుకొని నేనువస్తానుకాని అంతపర్యంతం నేను వచ్చేదిలేదు—అని [illegible]

చారంవ్రాసి అంపించినంతలో రాయలువారికి బహుకోపం
వచ్చింది. నాగమనాయుడు మా ఆజ్ఞకు తప్పినడిచినాడు గనుక
అతనితల మీరుఎవరైనా తేగలరా అని అడిగెను. అప్పుడు
నాగమనాయనికుమారుడు విశ్వనాథనాయనివారు లేచి రా
యలవారిసముఖానికి వచ్చి, నాకు ఉత్తరువిస్తే తెస్తానని అ
న్నారు. అప్పుడు రాయలవారు "మీతండ్రిగారి దగ్గిరకు మీ
[redacted]యి కలుసుకోవడానికి ఆజ్ఞ అడుగుతారా" అని ఆజ్ఞే
[redacted] విశ్వనాథనాయనివారు "ఎక్కడయినా కద్దా?
[redacted]య్ము తింటూవున్నాము. స్వామికార్యం ప్రధానం
కాని తండ్రి ఎక్కువకా" దని అన్నారు. అప్పుడు సర్కారురాణు
వ అక్కరలేకుండా తన యెప్పటిబలం రెండువేలగుఱ్ఱంతో ఆరు
వేల కాలిబలంతో మధురసీమకు వచ్చి తండ్రిగారివద్దికి సమా
చారం అంపించినవయనం ఏమంటే — మీరు రాయలవారి
ఆజ్ఞకుతప్పి నడిచినారు. మిమ్మును తలకొట్టితెమ్మని ఉత్తరువు
అయింది. అయితే నేమాయెను. ఇప్పుడయినా పాండ్యరాజ్యం
పాండ్యనికి పట్టంకట్టి మీరు లేచివస్తే రాయలవారితో చె
ప్పి మాపుచేయిస్తాను రండని సమాచారం అంపిస్తే తిరుగా
నాగమనాయనివారు తనకుమారెడివద్దికి కబురు అంపించినవై
నం—రాయలవారిపట్టున నీవు సమస్తరాజ్యాలు సాధించినావు
గదా. ఇదిగాక నేనున్నూ చాలారాజ్యం సాధించినాను. రెం
డుమూడు మారులు పోయిన సంస్థానం నిలువబెట్టినాము. నీవు

ఎంతమోహన్నతుచేసినా ఆఘనత నన్ను చెందవలెనుగాని మరి
ఒకటికాదు. రాయలు విశ్వాసంకలిగినవాడే గనుకఅయితే
పాండ్యరాజ్యం ఉన్నప్పుడు దాసికొమారుడు అనుభవిస్తే ఆయ
నకు వచ్చిందేమి? మనం అనుభవిస్తే రాకపోయిందేమి?
నిన్ను బహుతపస్సుచేసి కన్నాము. ఏకపుత్రవిషయము; కా
బట్టి నిష్కారణంగా నాతో ఎందుకు యుద్ధం చేస్తావు?
ఇంతకూ ఈరాజ్యంకట్టడం నీనిమిత్తంగాని వేరేలేదు. తమ్ము
లో ఉమ్మని సమాచారం అంపిస్తే తిరుగా విశ్వనాథనాయని
వారు తండ్రిగారికి సమాచారం అంపించినవయినం ఏమంటే—
స్వామికార్యానికి తప్పినడిచినారుగనుక మీరు తండ్రులుకారు
నేను కొమారుణ్ణికాను. మీరుసంపాదన చేసిన రాజ్యమున్ను
నాకు అక్కరలేదు. తిన్నగా వస్తిరా ప్రభువువారిసముఖానికి తీ
సుకొనిపోయి ప్రాణానికి భయం లేకుండా చేయిస్తాను. అథవాఒక
వేళ యుద్ధంచేసినా గెలిచేపాటిబలం మీకుభగవంతుడు ఇవ్వడు.
నామనస్సులో ప్రతిజ్ఞ యేవిధంచేతనూ మిమ్ముతీసుకొనిపోయి
రాయలవారియెదుట పెట్టడమే. అదే సకలసామ్రాజ్యాలు ఏల
డంగనుక తండ్రిఅని విచారించను—అనిసమాచారం అంపించినం
తలో నాగమనాయనివారు బహుకష్టపడుతూ అన్నమాటలు—
నేను ఈకుమారుడు కలుగవలెనని బహుతపస్సుచేసి విశ్వనా
థస్వామివారిని ప్రార్థించినందుకు నామీద కత్తియెత్తే కొమా
రుడుకలిగినాడు. ఈకొమారుడు బ్రతికినాసరే చచ్చినాసరే అని

తనతాలూకు రాణువయావత్తు కూర్చుకొని యుద్ధానికివచ్చెను. అప్పుడు ఘోరయుద్ధం అయింది. నాగమనాయనివారు కొమారునికి చాలక వోడిపోయి దొరికినారు. దొరకగానే విశ్వనాథనాయనివారు ఇంతమాత్రం ప్రాణాలతోను దొరికినారు మనం చేసినతపస్సు యొక్కబలం అని అంబారీమీదయెక్కించి చుట్టూ తనపారా కడాయించి తీసుకవస్తూ ముందు అతిత్వరగా తమతండ్రిగారికిన్ని తనకున్ను అయిన యుద్ధమున్నూ ఆయన దొరికినదిన్ని తాను ఖయిదుచేసి తీసికొని వస్తూవున్నదిన్ని సమాచారం వ్రాయించి అంపించిరి. నాటికి రాయలవారు కచ్చేరీవారిని గొప్పసేనానాయకులను పిలిపించి సెలవిచ్చినమాటలు-నాగమనాయనిమీదికిదండుఎత్తమంటే ఎవ్వడూమాచేత అయ్యేపనికాదు మీరుచూచి ఉత్తరువుఇస్తే అన్యాయముగా పోయిచచ్చిపోతామని అంటిరిగదా! విశ్వనాథనాయడు స్వామికార్యంచోట తండ్రినిచేయించినపని చూచినారుగదా! అని ఆయనవ్రాయించి అంపించినజాబులు చూపించినంతలో కూర్చున్నసభయావత్తు ఆశ్చర్యపడి స్వామీ! అతను మనుష్యులలో పరిగణన అయినవాడుకాడు. కేవలం విశ్వనాథస్వామే అని సభవారు అంతా స్తోత్రంచేసిరి. రాయలువారు యిరుభుజాలుపొంగి యింతటిబంటును మనంఏలినాముగదా అని సంతోషపడి అందరుఉండగా అన్నమాటలు — విశ్వనాథనాయడు మనుష్యులలో పరిగణన అయినవాడుకాడని మీరుచెప్పిన మాటలేనిబద్ధి. ఆయన మన

కొలువుకిందఉంచుకోవడానికి యోగ్యుడయిన మనిషికాడు. ఇక ఆయనచేత కొలువుచేయించితే మనకు దోషంవస్తుంది. మనతోను సమంగా సింహాసనాధిపత్యానికి యోగ్యుడు. ఇదిగాక అడవిదున్నపోతును నరికినవాడున్ను పరాయి దేశపురాజుల దేశం కట్టుకొన్నవాడున్ను అయి రెండుమాట్లు సంస్థానం నిలిపినాడు గనుక ఆయనవచ్చినతరువాత యెక్కడనయినా రాజ్యం యిచ్చి మనతో సమంగా ఉంచవలెను—అన్నారు. అప్పుడుసభవారు అంతావిన్నపంచేసిన మాటలు—స్వామీ విశ్వనాథనాయనివారికి రాజ్యం అపేక్ష ఉంటే తండ్రిగారివద్దికి పోయినప్పుడు ఇద్దరు ఒకటి అయి ఆ రాజ్యాలు కట్టుకొని మనమీదికి కూడా దండు ఎత్తితే ఎదురుపోజాలకపోదుము. ఆయన కేవలం స్వామివారి యొక్క అంశము గనుక తమచోట బహువిశ్వాసంగా అంత కార్యంచేసుకొని వస్తూవున్నారు తమరు సర్వజ్ఞమూర్తులు గనుక తమకు తెలియనిదేమి ఉన్నది? అని విన్నపంచేసినారు. మరి పది దినములకు విశ్వనాథనాయనివారు తండ్రిని తీసుకువచ్చి రాయలవారి యెదుటను నిలవబెట్టెను. రాయలవారు నాగమనాయణ్ణి చూచి ఇంతవిశ్వాసఘాతం చేసినావని అడిగితే అప్పుడు నాగమనాయనివారు విన్నపంచేసినమాటలు—పాండ్యరాజ్యం మీతండ్రిగారు మాయొక్క తోశ్శేఖానామీదను తనఖాయిచ్చినారు. నాటనుంచి అనేక ద్రవ్యం నష్టపెట్టుకొన్నాము. ఇదిగాక ఇప్పుడు చోళరాజునుకొట్టి పాండ్యరాజుకు రాజ్యం యిమ్మని

సెలవు ఇచ్చినారు. ఆయుద్ధంలో ఇక్కడనుంచి తమరు ఇప్పించి అంపించిన అర్థంకాకుండా ఇంకా అనేకఅర్థం కర్చుఅయింది. ఇట్లా బహుశ్రమపడి చోళుణ్ణికొట్టి పాండ్యరాజ్యం యితనికి పట్టంకట్టించి పోతాము అంటే, ఈపాండ్యుడు అన్నమాటలు—చోళరాజును కొట్టడానకు తమకే గనుక సాధ్యపడినది. లేనట్టయితే ఎన్నటికి స్వాధీనానికి రాకపోను. ఇప్పటికిన్నీ రాజ్యం అరాచకంగా, ఎవరిగ్రామాలు వారు అనుభవిస్తూ మనకు స్వాధీనానికి రాక ఉన్నారు. చోళరాజు నమ్మ అన్యాయంచేసి రాజ్యంకట్టినాడన్న పేరుమాత్రమేగాని ఆయనకూ ఈ గ్రామాలు యావత్తు స్వాధీనానికిరాలేదు. ఇంతకు మాయొక్క శత్రువును కొట్టినారు. ఇదేపదివేలు. ఇదిగాక నాకున్ను సంతానంలేదు. ఉన్నవారుఅంతా ఉంపడందానికొడుకులు. నాజీవం ఉన్నంతవరకూ మర్యాదగా జరుపుతూ నాకు అన్నవస్త్రాలకుమాత్రం యిచ్చి నాపగవాడయిన చోళరాజుకు మాత్రం చెందనివ్వక నాపేరుగా మీరే ఏలుకుంటూ ఉంటే చాలునన్నాడు. అప్పుడు ఈరాజ్యాలు యావత్తు బహు అరాజకముగా ఉన్నవి. బహుధనం వ్యయంచేసి రాజ్యం బందోబస్తుచేసినాను. ఇప్పుడు మీదగ్గిరికి ఫిర్యాదుకు వచ్చినాడు. అని వారికి తమకు జరిగినకార్లున్ను, తమరు వ్రయంచేసిన అర్థమున్ను, రాయలవారికి తెలియ బరచిరి. రాయలవారు చూచి అప్పుడు పాండ్యుణ్ణిపిలిచి "నీవు చాలాపెద్దమనిషివని, నీ

మాట బహునిబద్ధిఅని, మేమునమ్మికొని యింతమద్దత్తుచేసి అంపించినాము. ఈసంగతులు నిజమగునాకాదా? అనిఅడిగితే నిజమే నేనుఅన్నది కద్దుగాని నాశరీరం ఉన్నంతవరకు మర్యాదగా గడుపుతున్నాను. అరిదుష్టు అట్లా[illegible] అయిందిగనుక ఫిరియాదుకు వచ్చినానని అంటే మునుపు ఇట్లా చెప్పరాదా అని బహు కోపంచేసిరి. అప్పుడు విశ్వనాథనాయనివారు రాయలవారిని మనవిపూర్వకంగా పాండ్యునిపై గ్రహితం లేకుండా మాట్లాడవలెనని మనవిచేసుకొంటే విశ్వనాథనాయనివారి మాటలుచెల్లించిరి. అప్పుడు తిరుగా రాయలవారిని చూచి పాండ్యుడుఅన్నమాటలు—నేను యితనికొమారుడు విశ్వనాధనాయనివారికి రాజ్యంవ్రాసి యిచ్చినాను. నేను ఇప్పటికి ఆమాటతప్పలేదు. రాజ్యం విశ్వనాథనాయనివారికి పట్టంకట్టితే బహుసంతోషం. అన్నంతట విశ్వనాథనాయనివారిని ప్రభువువారు చూచి మీతండ్రిని ఖయిదులో తెచ్చిపెట్టి రవంతైనా తండ్రి అన్నమాట విచారించక, స్వామికార్యం ప్రధానంచేసుకొని తలకొట్టుతానని అన్నావు గనుక నిన్నుచూచి మీ తండ్రిచేసినతప్పు క్షమించినాము. ఈదినం ఇంటికిపొమ్మనిఆజ్ఞాపించినారు. అప్పుడు నాగమనాయనివారికి ఖయిదు విడిపించి, ఇంటికి తీసుకొనివచ్చి యికమీరు తండ్రులు నేను కొమారుణ్ణి ఇంతపర్యంతం నేను మీకు శత్రువను అని అనేకవిధాలను తండ్రిగారిని వేడుకొని స్నానంచేయించి, నూతనవస్త్రములు కట్టబెట్టి, అనేక దాన

ధర్మములుచేసి ఆమతునాళ్ళు అనేక బ్రాహ్మణభోజనములు చే
యించి తండ్రికొమాళ్లు బహుయిష్టంగా వుండిరి. నాయని
వారు కొమారుణ్ణి చూచి నీవు రాజాంగంచేస్తూఉండవలెనని
యింతపనికి ఒప్పుకొన్నానేగాని వేరుకాదు. ఇక నేను పరలోక
సాధనం చూచుకొంటాను. నాకు ఇక కావలసినపని యేమి
ఉన్నది? కనుక. నేను సంపాదనచేసిన అర్థంయావత్తూ ఉన్నది.
అంతాతీసుకో. ఇదిగాక నీకు రాయలవారు రాజ్యం ఇస్తారు.
మర్యాదగా కాపాడుకొమ్మనగా, కొమారుడు మీరార్జించిన
అర్థంనాకుఅక్కఱలేదు. మీరే దానధర్మములుచేసుకొని పర
లోకసాధనం చూచుకొండనిఅన్నారు. అందుకు నాగమనాయ
నివారు ఎక్కడనయినాకద్దా! బహుదినములు తపస్సుచేసి క
న్నందుకు నీకుఇంతమాత్రం అర్థమయినాపెట్టకపోతే బాగాఉం
డదు అనితమపెద్దలు సంపాదనచేసిన అర్థమున్నూ ఇదిగాకతా
ము సంపాదనచేసిన అర్థమున్నూ కొమారునికి కనుపఱచి నంత
లోవిశ్వనాథనాయనివారు కన్నులు తిరిగి యింతఅర్థం ఎట్లాసం
పాదన చేసినారో తెలియదు అని ఆశ్చర్యపోయిరి. నాగమ
నాయనివారు కొమారుణ్ణిచూచి తిరుగా అన్నమాటలు—పాం
డ్యరాజ్యంలో మధురలో మీనాక్షి సుందరేశ్వరస్వామివారి
దివ్యస్థలం ఉన్నది. ఆమీనాక్షిదేవి ప్రత్యక్షదైవం గనుక
నాకు ఒకనాటిరాత్రి స్వప్నంలో నీకొమారుడు విశ్వనాథనా
యడు నాసన్నిధానాన ఉండి రాజ్యమంతా ఏలడానికి బహు

యోగ్యుడు అని చెప్పి ఉన్నది. ఈ అర్థమంతా తీసుకొనిపోయి
పాండ్యదేశములో దేవస్థానాలున్ను ఇంకా ఏళ్లకు రాతికట్లు
న్నూ కట్టి అనేకధర్మాలు చేస్తే నాకు పరలోకం కలుగుతుంది
అని అన్నారు. తర్వాత రాయలవారు విశ్వనాథనాయణ్ణిపాండ్యు
ణ్ణికూడాపిలిపించి ప్రత్యేకం పాండ్యుడితోను అన్నమాటలు—
నీకు ఉంపుడుదానికొమారుడు ఒకడు మాత్రం ఉన్నాడు గాని;
తగినసంతానంలేదుగదా! విశ్వనాథనాయనివారికి దేశం ఇవ్వ
డం బహుసమ్మతి అని ఆయనపేరటికి వ్రాసి యిచ్చిఉన్నావు.
అదిసమ్మతమా అని అడిగినారు. అప్పుడు పాండ్యుడు అన్న
మాటలు;—నాకు సర్వథాదేశం అక్కఱలేదు. ఒకవేళ నేనుదేశం
కావలెనని కోరినా చోళరాజునన్ను ప్రాణంతోనిలవనివ్వడు. ఇది
గాక, మాతండ్రితాతల ఉంపుడుసంబంధాలకు పుట్టినవారు శ్రీ
విలిపుత్తూరు, తెంగాశి, రాజాపాలియం ఆస్థలములలో ఉన్నారు.
వారు నన్ను తలచూపనియ్యరు. నాగమనాయనివారు అన్నిస్థల
ములు సాధించినారుగాని ఆ అయిదుస్థలములుమాత్రం సాధించ
లేక పోయినారు. వారు పంచపాండవులని పేరుపెట్టిఉన్నారు
ఇంతకు నాపగవాళ్లుఅయిన చోళరాజుకు ఈపాండ్యులకు మా
త్రం రాజ్యంయివ్వక విశ్వనాథనాయనివారు ఏలుకుంటే నాకు
పరమసంతోషం. ఇప్పుడు రక్షించడానికి విశ్వనాథనాయడు
నాకు తండ్రివంటివాడు. పరలోకంలో సుఖపడడానికి కొమా
రుడువంటివాడు. అనగా అప్పుడు రాయలవారు విశ్వనాథనా

యనివారిని పిలిచి పాండ్యరాజ్యానికి పట్టంకట్టుతాము. మాకు సమంగా దక్షిణసింహాసనాధిపతివిగా ఉండుమని ఆశీర్వచనంచేసి పాండ్యరాజ్యానికిపొమ్మని ఉత్తరవుచేస్తే విశ్వనాధనాయనివారికి రాయసంస్థానములో ఉండే మహావున్నతపదవికంటె పాండ్యరాజ్యాధిపత్యం ఎక్కువగాతోచక తిరుగా రాయలవారితో మనిచేసినవయినం—తమ దర్శనంచేస్తూఉంటే ఇదేనాకు సమస్తదేశాధిపత్యమున్నూ సకలసామ్రాజ్యాలు ఏలడమున్నూ. ఇదివిడిచి వేరేనిక్కుకుపోతే తమదర్శనం లేకపోతుంది. ఇదిగాక నాకు తమదయవల్ల యేమిభాగ్యం తక్కువవున్నది గనుక? అని విన్నవించినంతట్లో రాయలవారుచూచి నీవు కాశీవిశ్వనాథస్వామివి గనుక ఇంతవిరక్తిమాటలు అనుతావు. ఇంతవిరక్తి ఉన్ననీచేత కొలువుకొలిపించుకొంటే మాకు దోషంవస్తుంది. ఈసంస్థానాన్ని తిరుగా నిలువతీసినవాడవు నీవు. ఎందుచేతనంటే అడవిమహిషాన్ని ముక్కలుగానతికి దుర్గకు బలియిచ్చినావు. పరాయిదేశపు రాజులు సంస్థానంమీదికి వచ్చినప్పుడు హీనబలంతోను పోయి వారిని సంహారంచేసి సంస్థానం నిలువతీసినావు. ఇదిగాక మీ తండ్రిగారు పోయి మమ్మును లక్ష్యంసేయక ఆజ్ఞనిరాకరిస్తే స్వామికార్యమే ఎక్కువ అని పట్టితెచ్చి ఎదుటపెట్టి తలకొట్టుతానని అన్నావు. ఇంతమేలు నీవు చేసినప్పుడు, నిన్ను మరిస్తే మాకు దైవం సహాయముకాదు. లోవయినం నీవు రెండుమూడుపనులుచేసి మాదయ సంపాదన చేసుకొన్నప్పుడు నీకు

రాజ్యం మాతోసమంగా కల్పిస్తామని అన్నాము. ఇదిగాక ఈరాజ్యం నీపరంగా ఉంటేనేకాని నగరికి తోఫాహూకలుకూడా రావు. యిక నీవు పాండ్యరాజ్యానికి పోయి దేశం బందోబస్తు చేస్తేనేకాని అనుకూలంకాదు. మరిన్నిఅక్కడ ఉండేవర్ణసంకరపుపాండ్యులు అయిదుగురి పరాక్రమమున్ను విచారించగా ఉత్తరరాజ్యంరాజులతో అంతాఏకస్థులయి మనసంస్థానముమీదికికూడా దండుఎత్తవచ్చునని తోస్తూవున్నది. దక్షిణసింహాసనానికి నీవు ఉండి వారినిఅణచి రాజ్యం బందోబస్తుచేసుకొంటేనేగాని అనుకూలించదు. ఈసమయంలో నీవు లేకపోతే దేశంఅరాచకంగా వాళ్ళు ఆక్రమించుకొనిపోవడమేకాకుండా ఇంతపర్యంతంవచ్చి ఇక్కడిపాళెగాళ్ళతో కలుసుకొంటే తిరిగీ అవతారంయెత్తినా సాధించలేము. గనుక త్వరగావెళ్ళి దక్షిణసింహాసనాధిపతివి కమ్మని సమాధానంపరిచినారు. అప్పుడు విశ్వనాధనాయనివారి మంత్రులు నియోగులు రాయలవారి సంస్థానానికి బలం దుర్గమహాలక్ష్మి దాన్ని మీరుఅడిగితే ప్రభువువారు లేదనిచెప్పరు. అని ఆలోచన చెప్పినంతలో, విశ్వనాధనాయనివారు రాయలవారిసముఖానకు పోయి, దుర్గమహాలక్ష్మిని నాకుదయచేయవలెనని మనివిచేసుకోగా రాయలవారు సెలవిచ్చినవయినం— ఈవస్తువు ఇచ్చేదికాదు. నీవు రెండుమూడుపనులు బహువిశ్వాసంగా జరిపినావు. అప్పుడు ఒకపని చేసినప్పుడే శరీరంకూడా ఇవ్వవలెనన్న బుద్ధి పు

ట్టింది. నీనోట ఎన్నడూ ఈవస్తువు కావలెనన్నమాట రాగా నేను వినలేదు. సుఖంగా తీసుకొని పొమ్మని సెలవుదయ చేసినారు. అప్పుడు రాయలవారి మంత్రులు "ఎక్కడనైనా కద్దా! ఈపట్నానికి దుర్గబలంగాని వేరేలేదు. సుఖంగా తీసుకొని పొమ్మని సెలవు దయచేసినారుగదా! తమరు ఏవస్తువు ఇచ్చినా ఇవ్వవచ్చునుగాని ఇదిమాత్రం ఇవ్వకూడదు" అంటే రాయలవారు అన్నమాట—విశ్వనాథనాయుడు ఎన్నడూ ఒకవస్తువు అడగలేదు. నేను ఇవ్వలేదు. ఇంతమాత్రం ఆయననోరు తెరిచి అడగడం బహుసంతోషమాయెను. నాశరీరం అడిగినా ఇవ్వడమేకాని వేరులేదు. అంతకంటె ఈపట్నం ఎక్కువకాదు. ఆయనకు ఇస్తామని వాగ్దత్తం అయింది. ఇక సోమసూర్యులు అట్టిటులయినా మావాక్కున యిస్తామని వచ్చినతరువాత తప్పదుపొమ్మన్నారు. అంతట విశ్వనాథనాయనివారు దుర్గమహాలక్ష్మిని తీసుకొని మధురకు వెళ్లేటప్పుడు తమసేన అంతా ఇచ్చి బహుసంభ్రమంగా అపించినారు. విశ్వనాథనాయనివారు అట్లావిచ్చేసి మధురసీమనున్నూ పాండ్యడికోటనున్ను చూచేటప్పటికి రాయసంస్థానం చూచినకన్నులకు ఏమీరాణించక అరియనాయకం మొదలారిని బిసపాకం కేశవప్పనాయణ్ణి యిద్దరిని పిలిపించి యీకోట మాకు ఉండడానికి అనుకూలం కాదు. మధురచుట్టూ పైరవుడిబురుజులున్ను, ఎనిమిదిద్వారాలున్ను, కలిగినకోట, మీనాక్షీదేవికోవిల, సుందరేశ్వరస్వామివారికోవిల కట్టించ

మని ఉత్తరవు చేసినారు. అప్పుడు అరియనాయకం మొదలియారిన్ని, కేశవప్పనాయుడున్నూ మనవిచేసిన వయినం— ఇంతపనికి మనదగ్గిర బొక్కసంలో అర్థంలేదు. ఇప్పుడుఇందులో ఇమిడిఉంటె మరికొన్నిదినములు జరిగినతర్వాత మీచిత్తం వచ్చినట్టుపనిచేస్తామని అన్నారు. అందుకు బహుకోపంచేసి మాతండ్రిగారు సంపాదనచేసిన అర్థం ఉన్నది తెప్పిస్తాము ఇందువల్లను పని అవుతుంది అని చెప్పి ఆధనంతో ఆఘుపకార్యములు సాగించి నెరవేర్పించెను. ఆదినములలో విశ్వనాథ నాయనివారు ప్రతిదినం బ్రాహ్మముహూర్తమందులేచి ఆరాధ్యులనామావళులు, అధ్యాత్మసంకీర్తనలు, పాండవగీతలు, భ్రమరగీతలు, గజేంద్రమోక్షం, భారతసావిత్రి, దధివామనస్తోత్రం, గంగావతరణము, భారత భాగవత రామాయణసంగ్రహస్తోత్రములు, ముచుకుందస్తుతి, సంజయనీతి, చాణక్యనీతి, వైరాగ్యశతకంమొదలయినవి శ్రవణముచేసేవారు. దర్పణావలోకానంతరం కన్యకామణులను కపిలకామధేనువులనుదర్శనంచేసి పిమ్మట దంతధావనముచేసి నామతీర్థమయి విభూతిధరించి పేరోలగమైకూర్చునేవారు. అంతట పాండ్యదేశంలోనిదివ్య తిరుపతులనుంచి శివస్థలాలనుంచి తీర్థప్రసాదాలువిభూతిమొదలయినప్రసాదాలు, పట్టుకొని వచ్చినవారిని తీసుకురమ్మనమని ఆజ్ఞాపించేవారు. వారు తెచ్చినప్రసాదాలు అంజలిచేసి అందుకొని తమకొలువులో ఉచితాసనములు ఇచ్చి కూర్చుండమని ఆళ్వారు తిరునవల్లి శ్రీవైకుంఠం శ్రీవి

లిపుత్తూరు శ్రీరంగం మొదలయినయిరవై నాలుగు దివ్యతిరుప తులవారిని, ప్రసిద్ధిఅయిన పదునాలుగు శివస్థలాలవారిని వారి కుశలప్రశ్న అడిగి, మన్నించి పంపించి తర్వాత రాచ కార్యాలు నిర్వహించుకుంటూ వుండేవారు. వెనుకటి పాండ్య రాజును విశ్వనాథనాయనివారు ఎంతో గౌరవంతో నడిపిరి. వృద్ధుడుగనుక ఆయన కొన్నిమాసములకు స్వర్గస్థుడాయెను.

విశ్వనాథనాయనివారే చోళరాజ్యం, పాండ్యరాజ్యం రెండురాజ్యాలూ తమమేలుబడికింద పెట్టుకొని విద్యానగరం రాయలవారికిలోనుగాపరిపాలనం జరుపుతూవుండేవారు. ఆవిధంగా కొన్నిసంవత్సరములు గడచినతర్వాత శ్రీకృష్ణదేవరాయలతమ్ములు అచ్యుతదేవరాయలవారు రాజ్యానకు వచ్చిరి. ఆయనభార్య తిరుమలమ్మ. ఆమెచెల్లెలు మూర్తెమ్మను వివాహమాడిన చెవ్వప్పనాయనివారికి అచ్యుతదేవరాయలవారు స్త్రీధనంగా చోళరాజ్యందయచేసి, పట్టాభిషిక్తుణ్ణిచేసి, కావలసిన వస్తువాహనసామగ్రిన్నీ యిచ్చి అక్కడకు పంపించిరి. చోళదేశానికి ప్రత్యేకంగా నాథుడులేనందువల్ల విశ్వనాథనాయనివారిసేగాక స్వజనంగా అక్కడ మరివొకరినికూడా యేర్పరచవలెననే తలంపుతో అచ్యుతరాయలవారు ఈవిధంగాచేసిరి. చెవ్వప్పనాయడు అక్కడ విశ్వనాథనాయనివారికి పొందివున్న రాజ్యం అధీనంలోనికి తెచ్చుకొనెను. ఆయన అరుణాచలంలోను వృద్ధాచలస్థలంలోను అనేకగోపుర ప్రాకారమంటపాదులు నిర్మిం

చి తంజావూరులో శివగంగకోట కట్టించి తనపేర శివప్పనాయని గుంట అని తటాకం త్రవ్వించి దేవాలయబ్రహ్మాలయాల కెంతో విశేషముగా స్థితులుకలుగచేసి బహుదినములు రాజ్యమేలెను. అటుతరువాత అతనికుమారుడు అచ్యుతప్పనాయడు గోవింద దీక్షితులకుదళకర్త ప్రధానికమిచ్చి బహుకీర్తిచంద్రుడుగా చోళదేశమందు అనేకఅగ్రహారాలు దేవాలయ బ్రహ్మాలయాదులైనఅనేకధర్మాలు కలుగజేసిచాలాకాలంరాజ్యమేలెను.

తర్వాత అతనికుమారుడు రఘునాథరాయడు సకలశాస్త్రములయందును మహాప్రవీణుడయి సకలధర్మములును విచారించి కుంభకోణమందు రామస్వామిగుడి కట్టించి ఎన్నోఅగ్రహారములుతటాకములు కలుగజేసి విజయవిలాసం మొదలయిన అనేకగ్రంథములు అందుకొని రామాయణం మొదలయినగ్రంథాలు రచించి మహాప్రసిద్ధుడుగా బహుదినాలు రాజ్యమేలెను. ఆయన కుమారుడు విజయరాఘవనాయడు పట్టాభిషిక్తుడై రాజ్యానకు వచ్చి తంజావూరుకోట బలపరిచి నగరు విస్తారముగా హెచ్చించెను. అతండాగి(?)పట్టుకోట|రేళాతల్లి|తిరుపత్తూరు ఈ నాలుగుకోటలున్ను ఒకముహూర్తమందే ఆరంభించి రాతికోటలుగాకట్టించెను. మన్నారుగుడిలో రాజగోపాలస్వామికి గోపురమంటపప్రాకారములు విస్తారము నిర్మించెను. మాయూరమందు మధ్యార్జునమందు కావేరిస్నానఘట్టములలో పుష్యమంటపాలు పదివేల ప్రజవుండేటట్టు విశాలముగా కట్టించెను. అనేకదేవాలయబ్రహ్మా

లయములకు నిరంతరస్థితులు కలుగజేసెను. ఆయన ప్రతిదినము ఉదయమయిన జాములోగా పన్నెండువేల బ్రాహ్మణ్యానికి షడ్రసోపేతముగా జ్యేష్ఠాంశమిప్పించి తరువాత తాను భోజనము చేస్తూ ఉండేవాడు. ఇట్లా ఉండగా, ఒకసంవత్సరం వర్షాలు ప్రబలమై యెక్కడచూచినా జలప్రళయముగా జడివానపట్టి ఒకయింటిమనిషి ఒకయింటికిపోవడానికి వీలులేకపోయెను. బయటినుండి వంటచెరుకులు సహితము వచ్చేటందుకు ఇమ్ముగలుగలేదు. సంగ్రహించివున్న వంటచెరుకులన్ని సమగ్రముగా సెలవయి పై నడిచేటందుకు మార్గం లేకపోయెను. అప్పుడు అన్నదానవిచారణచేసే కార్యస్థులు రాజా విజయరాఘవనాయనింగారి సముఖానకువచ్చి మహాప్రభూ! ప్రబలమయినవర్షాలు రాత్రి పగలు ఎడవిడువక కురవడంచేత ఎక్కడచూచినా నదులు అతిప్రవాహమయినవి. యిల్లువిడిచి మనుష్యులు బయట సంచారం చేయ సాధ్యపడడంలేదు. వంటచెరుకులు దొరకక బహు యిబ్బందిగావున్నది. ఇదివరకు సంగ్రహించి ఉన్నవన్ని నేటివరకు సరిపోయినవి. రేపటిమొదలు బ్రాహ్మణభోజనం నడిచేటందుకు ఇమ్ములేదు. కనక, నిలిపి, వర్షాలువెలిసిబైటనుండి కట్టెలువచ్చినపిమ్మట యథాప్రకారం యత్నంచేయవలసి ఉన్నది. అని మనవిచేయగా ఆమాట కర్ణకఠోరమై ఉలికిపడి దిగ్గునలేచి "అయితే మేమున్ను మానగరిలోనివారున్ను అంతవరకు నిరాహారముగా ఉండవలసిందే గాని భోజనంకూడ దని ఆజ్ఞాపించిరి.

ఆకార్యస్థులు గడగడవణికి అతిభయస్థులయి "స్వామీ! మాయందు కొంచెమైనా వంచనలేదు. అయితే; ఇకను ఆజ్ఞాపించినప్రకారము నడుచుకుంటున్నాము" అనగా నగరిమిద్దెలుపాతవి వీడగొట్టి ఆదూలాలున్ను చిన్నపలకలున్ను మంచాలున్ను కొట్టి చీల్చి వుపయోగించి బ్రాహ్మణభోజనమాత్రం కుండకం కాకుండా నడిపించమని సెలవిచ్చిరి. ఆప్రకారం మిద్దెలు కొట్టి మంచాలు నగర ఉన్నవన్ని తెప్పించి గొడ్డళ్లచేత చీలిపించి వాటితో రెండుమూడుదినాలు తక్కువ లేకుండా పన్రెండువేలకు బ్రాహ్మణభోజనం నడిపించిరి. అదిన్ని సరికట్టి తిరిగీ వంటచెరుకులు లేక వారు రాజుతో వచ్చి చెప్పగా నగరిబొక్కసం తెరచి అందులోవున్న అనర్ఘ్యమయిన వస్త్రాలన్నీ పరిబయట వేసి, తమ నగరి ఉగ్రాణములో ఉన్నవిన్ని అంగళ్లలో ఉన్నవిన్ని నూనెకుండలు, నేతికుండలు రప్పించివాటిలో ఆవస్త్రములుతడిపి దివిటిపందాలుచేసి రగలబెట్టి వంటచేయమని సెలవిచ్చిరి. ఆప్రకారం చేయగా పొగ చుట్టుకొని మనుష్యులు ఎంత శ్రమపడుతూవున్నా వంట కొంచెమయినా కాకపోతూవుండెను. రాజున్ను ఆబ్రాహ్మణులు భోజనము చేయకమునుపు తాను భోజనం చేయకూడదని వీరవ్రతముగా ఉండెను. ఇక్కడ యిట్లానడుస్తూవుండగా శ్రీరంగస్థలమందు అమ్మవారు శ్రీరంగనాచారుయొక్క ముత్యాలముక్కర కానక ఆగుడిఅధికారి స్థానికుల

ను, అర్చకులను పట్టి రప్పించి సమాధానం చెప్పవలసినదని అతికఠినమయిన దండన చేయగా అమ్మవారు ఒకబ్రాహ్మణ ముత్తయిదువమీద ఆవేశమై వచ్చి "నిరపరాధులయినవీరిని ఏల ఉపద్రవపరుస్తారు? నాభక్తుడు విజయరాఘవుడు బ్రాహ్మణ సంతర్పణకు శీఘ్రం వంటకాకపోగా బ్రాహ్మలు ఉపవాసం ఉన్నారని తానున్ను ఉపవాసమున్నాడు, గనుక నేను ఆవంటసాలకు పోయి శీఘ్రం వంట అయ్యేటట్టు చేసినందున అక్కడి పొగ ముఖమందు మిక్కిలి తగిలింది. అప్పుడు కడుగు కొప్పెరదగ్గిర ముక్కు చీదివేసినప్పుడు ముక్కర చేతికి వచ్చి అదిన్ని ఆకడుగుతొట్టిలో పడింది." అని తెలియచేసినందువల్ల ఆగుడిఅధికారి స్థానికులను అర్చకులను దండించక విడిచిపెట్టి ఆక్షణమే రాజా చొక్కనాధనాయనివారిసముఖాన యీపయినం శ్రుతపరిచెను. అప్పుడు చొక్కనాధనాయనివారి అనుజ్ఞచొప్పున వారి మనుష్యులున్ను గుడిస్థానికులున్ను తంజాపూరికిపోయి రాజా విజయరాఘవనాయనివారిసముఖాన ఈవర్తమానం పలుకరించగానే ఆశ్చర్యపడి తానే లేచి ఆవంటసాలకు పోయి ఆగురుతున కడుగుతొట్టి శోధించ మనగా, అదేప్రకారం ముక్కర దొరికెను. ఆముక్కరకు రాజు నమస్కారంచేసి కళ్లతోఅద్దుకొని శిరస్సున వుంచుకొని ఆనందబాష్పములు ధారలు జారగా "ఈ అపరాధం నేను ఏరీతి తీర్చుకోగలుగుదునని అమ్మవారిని తలచుకొని నమస్కారము చేసిరి. అంతట ఆమాదిరి పన్నెండుముత్యపు

ముక్కరలకు మచ్చయినరత్నాలు చెక్కించి తయారుచేయించి యింకా ఇరవైనాలుగువేలవరహాలున్ను అపరాధం పెట్టి అమ్మవారిముక్కరతో పల్లకిలోఉంచి తనబిరుదులు అన్నీపట్టించి నగార నౌబత్తు మొదలయిన అష్టాదశవాద్యములతో నటనాటకులతో శ్రీరంగం అమ్మవారిసన్నిధికి అంపించినారు. అదిమొదలు ఆస్వామి అమ్మవార్లసన్నిధికి పోయేటందుకు తంజనగరానికిన్ని శ్రీరంగానికిన్ని ఉన్నదూరం మూడామడకున్ను యాభయిజోళ్లబోయీలను నిరంతరం తపాలఉంచిరి. విజయరాఘవనాయనివారు ప్రతిదినం నాలుగుగడియలు ముందే లేచి సూర్యోదయమయ్యేటంతలో స్నానజపపూజలన్నీ తీర్చుకొని ఆతపాలమీద శ్రీరంగానికిపోయి స్వామిదర్శనం చేసుకొని పదహారోగడియకు తిరిగి వచ్చి భోజనం చేసేవారు. ఈవిధంగా మహాభక్తితో నడుస్తూవుండగా కొన్నిదినాలకు పిమ్మట రాజా చొక్కనాధనాయనింగారు తమ వివాహార్థముగా తంజావూరి రాజా విజయరాఘవనాయనివారిదగ్గిరికి తమబంధువులను స్థానాపతులను పౌరోహితులను కూర్చి వారిభేటికి యోగ్యమయిన వస్త్రభూషణాదులున్ను ఇచ్చి అంపించిరి. వారున్ను వచ్చి భేటి చేసికొన్నందున విజయరాఘవనాయనివారు వచ్చినవర్తమాన మేమి అని అడిగిరి. వారున్ను "మాయేలినస్వామివారు తమవివాహానికి కన్యకార్థము దేవరసముఖాన మనవిచేయవలసినదని అంపిచగా వచ్చినాము. రాజా పెదవీరప్పనాయనివారు

మొదలుకొని రాజా తిరుమలశౌరిగారివరకున్ను నడిచివచ్చిన సంబంధముగాని నూతన చుట్టరికముగాదు గదా! దేవర వారుదయ చేసి శుభవార్త ఉత్తరువు చేయవలె" నని అడిగినందుకు రాజా విజయరాఘవనాయనిగారు మహాకోపముతో, "ఇంతైనా భయంలేక కన్యకను ఇమ్మని అడుగవచ్చినందుకు తగిన శాస్తి చేయవలెను. గతమే వీరిపితామహులైన తిరుమలశౌరికి మా యచ్యుతరఘునాథమ్మగారిని పట్టమహిషిగా వివాహం చేసినారు. అతను కొత్తగా నగరుకట్టించి మా అచ్యుతరఘునాథమ్మగారికి కనుగొనిపించినప్పుడు ఆమె హాస్యముగా తమ తండ్రినగరికి సమానం రాదని ఒకమాటఅన్నందుకు సహింపులేక బాకుతో పొడిచినాడు. ఆసమాచారం విన్నప్పటిమావారందరున్ను ఇటువంటి దుష్కృత్యులకు తెలియక వివాహం చేస్తిమి. ఇకమీద వారికి మనకు సంబంధములే అక్కరలేదని ప్రతిజ్ఞ చేసినారు. ఇట్లా జరిగివుండగా తిరిగి సంబంధం కావలెనని యేబుద్ధితో మీదొర మావద్దికి మిమ్మును పంపించినా" డని వారు కొంచువచ్చిన భేటివస్తువులు అంగీకారంచేయక వారికి బత్తెంభరణం విచారించక "మరేమైనా వేరుపనులు కలిగితే మావద్దికి రావచ్చును. ఇటువంటిపనులు కోరి యికమీద వస్తే తగిన ఆజ్ఞ చేయుంతు" మని ఉత్తరువిచ్చి కోటకు బయట కొంచుపోయి విడవమని సేవకులకు ఆజ్ఞాపించినారు. ఆమేరకు కోటకు బయట కొంచుపోయివిడిచినారు. ఆవచ్చినకార్యస్థులు మహా

చింతాక్రాంతులయి మనదొరలకున్ను మనకున్ను ఇంత అవమానం వచ్చెనే అని ఆక్షణమే వెళ్లినవారు వెళ్లినట్టుగానే త్రిశిరపురంచేరి తమ దొరవారిసముఖాన ఈనడిచినవృత్తాంతం యావత్తూ శ్రుతపరిచిరి. ఈమాటలు వారికి కర్ణకఠోరములయి దళవాయి వెంకటకృష్ణప్పనాయణ్ణి పిలిచి దండుసామాను సేకరించమనిన్ని అక్కడక్కడ ఉండేపాళయగాళ్లను దండు కూర్చవలసినదనిన్ని ఉత్తరువుచేసిరి. ఈ సమాచారం తంజావూరువారికి తెలిసి ప్రతిదినం శ్రీరంగస్వామిదర్శనానికి రావడం నిలిపి నామతీర్థంసజ్జ అని ఒకమాడి ఉన్నతముగా కట్టించిరి. దానిమీద శ్రీరంగాభిముఖంగా నిలిచి విమానదర్శనంచేసుకుని తర్వాత భోజనంచేసేది. ఇట్లాఉండగా కొంతకాలానకు వారు త్రిశిరపురాన దళమంతా సేకరించుకొనిరి. అప్పుడు చొక్కనాథనాయడు భక్తప్రియ స్వామి వారిని రప్పించి తంజావూరిమీదికి మనదళాన్ని దళవాయి వెంకటకృష్ణప్పనాయణ్ణి అంపిస్తున్నాము. జయమయ్యేటట్టు స్వామి ఆశీర్వాదం కలుగవలెను. అనగా వారు మహామహాత్ములు గనక పదివేలకూశ్మాండములు రప్పించి రాత్రివేళ కావేటిలో నిలిచి మంత్రించివాటిని కత్తితో తునుకలుచేసి ఆజలములో విడిచిపెట్టుతూ, ఇట్లా ఎనిమిదిరాత్రిళ్లు ప్రయోగంచేసి దొరను తమవద్దికి రప్పించి యిక మీదళాన్ని అంపించమని సెలవిచ్చిరి. అంతట దళవాయి వెంకటకృష్ణప్పనాయణ్ణి పేష్కారి చిన్నతంబిమొదలారిని సకలదళసమేతముగా ప్రయాణం చేసిరి. వీరు వల్లంకో

టకు పోయి దిగి యుద్ధం సాగించగా స్వాములు గుమ్మడికాయలు కొట్టి మంత్రించి విడిచినజలం తీసినందుచేతను, నగరివారికి అపజయకాలం సమీపించినందుచేతను, వీరిదళం చూచినంతనే వారికి యేమో భయము తోచెను. కొంచెం యుద్ధం చేయగానే వీరు నెగ్గుతూ వారువిరిగి పారిపోతూవచ్చిరి. వీరు ఆవల్లంకోట తీసుకొని తంజాపూరికి పొయ్యేటప్పటికి ఆజనమున్ను అల్లాగే యెదిరించి విరిగిపోతూవచ్చిరి. వీరు కోటసమీపానకు పోగానే ఆసమాచారం విజయరాఘవనాయనివారు పూజలో ఉండగా ఎరుగజేసిరి. వారు పూజ సమగ్రం కాకుండా లేవకూడదని తమదళనాయణ్ణి పిలిచి దళంతో ఎదురెక్కి యుద్ధం చేయమని సెలవిచ్చి పూజచేస్తూనేఉండిరి. అదేప్రకారం దళవాయిన్ని వారిసైన్యమున్ను ఎదురెక్కి జగడంచేయసాగిరి. అప్పుడు తంజనగరంకోటపై అనేకబలం ఆనివున్నారు. అది వీరుచూచి యేమాత్రమైనా సరకుచేయక దండుపురికొలిపి ఫిరంగులు మోర్జాలపైయెత్తించి కోటపైని, అందువున్నజనంపయిని, లక్ష్యంవుంచి పదివేలు యిర్వైవేలు గుండ్లు యెగిరించిరి. అంతలో కోటపైని వుండేరాణువఅంతా వోర్వలేక చెల్లాచెదరైపోయెను. కొందరు వీరి యిలాకాలయినారు. అంతట ఈమధురవారి దళవాయి వేంకటకృష్ణప్పనాయుడున్ను, పేష్కారు చిన్నతంబిమొదలారిన్ని తమదళాన్ని రెండుచేతులుగా పంచుకుని లోచొచ్చి కలిసినందువల్ల తమలో యేనూరుజనమున్నూ

తంజాపూరివారిలో వేయిజనమున్ను చచ్చిరి. ఇంకావారిలో అనేకమంది గాయాలతో పడిరి. అంతలో వారిదళం విరిగి పరుగెత్తిపోయెను. దళవాయిమాత్రం కొంతదళంతో నిల్చి యుద్ధంచేసెనుగాని, త్రిశిరపురంవారిది బహుదళంగనక చుట్టుకొని ఆ నిలిచిన సేననున్నూ దళవాయినిన్ని కొట్టివేసిరి. కోట్టవాకిళ్లమీద ఫిరంగులు పెట్టికొట్టగా తలుపులు పగిలి అచ్చటిజనమున్నూ విరిగిపోయెను. అప్పుడు పెట్లకొట్లు, అగడ్తలు, బహుసామానులచేత మూయించిరి. కొంతబలము ఫిరంగిదెబ్బలచే యిడిసిపడిన తోవలవెంటను, కొందరు వాకిళ్లవెంటను, హల్లాచేసి కోటచొచ్చినారు. ఈసంగతులు నడిచేతరుణమందు అచ్యుతవిజయరాఘవనాయనివారు నామతీర్థం కొలువులోవుండి తదేకధ్యానముతో జపంచేస్తూనే ఉన్నారు. అప్పుడు వారి యిలాకామనుష్యులు ఓమహారాజా! పగతురు మనకోటను హల్లాచేసి లోచొచ్చినారు. అని విన్నవించగా అతను మహానారాయణ భక్తిగలవాడు గనుక ఆపూజ విడిచి లేవక రానీ చూచుకొందమని సన్నచేసినారు. దళవాయి వేంకటకృష్ణప్పనాయకుడు మహావివేకస్థుడు గనుకనున్నూ, మహాయోధగనుకనున్నూ అప్పటికి అప్పటికి అచ్యుతవిజయరాఘవనాయనివారికి చెప్పిపుత్తెంచినవిధము - అనేకసైన్యముతోకూడా హల్లాచేసి, కోటలోను చొచ్చినాము. మీసైన్యము, మీకోట యావత్తు మాయిలాకాలయింది. ఇంకను మీప్రయత్నం ఏమి నడవబోతుంది గనుక? ఇకనైనా సమాధానం మాట్లాడండి.

మాపౌజు వెనుకకు తీసుకొనిపోతాము అని అంతలంతల చెప్పిపంపించినవార్త విని పూజకడ వెళ్లకనే తదేకధ్యానముగా జపం చేస్తూ విజయరాఘవనాయనివారు మా రాజ్యం మొదలయిన సకలమున్నూ పోయినా పోతుందిగాని, మేము మీకు భయపడి కన్నెను ఇచ్చి రాజీ చేసికొందుము అనే యోచన విడిచిపెట్టండి అనేదిగా, మహాధైర్యముతో సన్న చేసి చెప్పి అంపించినారు. ఆసంగతులు విని దళవాయి వెంకటకృష్ణప్పనాయడున్ను దళాన్ని తీసుకొని అచ్యుతవిజయరాఘవనాయనివారి నగరి హజారముదగ్గిరికి పోయినారు. ఇంతలోగా వారున్ను నామతీర్థం కొలువుచేసుకొని ఆయుధపాణులై హజారం బయటికి వచ్చేటప్పటికి వారి మనుష్యులలో త్రిశరపురంవారి యిలాకాగా, కూడిపోయినవారు పోను స్వామికార్యధురంధరులుగా వారివద్దనే హాజరుగా కాచుకొనిఉన్న దళవాయి రంగప్పనాయడు, పట్టపు టేనుగువాడయిన తిమ్మామావటీడు, చొక్కరౌతు, వీరబాణంచిన్నరాజు, అక్కిరాజు, ఈ అయిదుగురున్ను మహాసూరత్వంతో అనేక విధములైన ఆయుధములు ధరించి తమ్ము చుట్టుకొనివచ్చిరి. అప్పుడు అచ్యుతవిజయరాఘవనాయనివారు ఉండే తీవి యేమనగా:—ఎనభై సంవత్సరాల బలవృద్ధులు గనుక రెండు కనుబొమ్మలున్ను మహామృదువులయి సడలి ఉండగా వాటిని బంగారు దారముచేత ఎత్తి కట్టించుకొనిరి. కొంచెముగా జారిన పిల్లిబొజ్జమీద మేలుతరములయిన పీతాంబరములు ధరించుకొనిరి. నవరత్నస్థాపితములయిన అనేకభూషణములున్ను పూన్చుకొనిరి. రెండుచేతులను అతి తీక్ష్ణములై మెరుగులు వారుతూ ఉండే కత్తులు తీసికొనిరి.

ఇందుకు మునుపుగా, ఒకప్పుడు ఏదో కోపంగల్గి తమకొమారుడు మన్నారప్పనాయనివారికి బంగారు సంకిళ్లు వేయించి బందుచేసి ఉంచిరి. దళవాయి రంగప్పనాయడు యోచన చేసి అతణ్ణి ఈతరుణమందు పిలిపించవలెనని అచ్యుతవిజయరాఘవనాయనివారితో శ్రుతపరచగా, అందుకు వారున్ను సమ్మతించి "మంచిది అట్లే సంకిళ్లుతీయించి పిలుచుకుర" మ్మనిరి. ఆక్షణం మనుష్యులు పోయి సంకిళ్లు విడిపించి పిల్చుకొని వచ్చినారు. అప్పుడు మన్నారప్పనాయడు తమతండ్రిగారిని చూచి,

క. మణి క్రిందుపఱచి జలనిధి,
తృణము పైనుంచె నతనిదే కొదవసుమీ,
మణి మణియె తృణము తృణమే,
రణవిజయదిలీప! విజయరాఘవభూపా!

అని యీపద్యం చెప్పి సాష్టాంగముగా నమస్కారం చేసి చేతులు మోడ్చి నిలిచెను. అప్పుడు అచ్యుతవిజయరాఘవనాయనివారున్ను యిటువంటి కొమారుణ్ణి చిన్నమనుష్యుల మాట విని ఖైదుచేస్తిమే అని వ్యసనపడిరి. కొమారుడున్ను తండ్రికి ముందుగా యుద్ధానికి సిద్ధపడి నడిచెను. అప్పుడు ఎదటిదళం చూచి విజయరాఘవనాయనివారు సెలవిచ్చిన పైనం - నేటికి

మనం ప్రాణాలువిడిచేది సిద్ధం. మనం చనినపిమ్మట మహాలు లోనివారు ఉంటే త్రిశిరపురంవారు తమమాట చెల్లించుకోవలెనని మనచిన్నదానిని తీసుకుపోయివివాహం చేసుకుంటారు రాజ్యములు ప్రాణములు పోయినాగానీ, వారుపట్టినపట్టు చెల్లనియ్యరాదు. మన పౌరుషం నిలుపుకోవలెను. లేదా పేరుకు హాని వచ్చును. కాబట్టి అందరిన్ని మనమే దైవికం పొందించవలెను. అని యోచనచేసి చెప్పి ఆకార్యం నిమిత్తముగా, తమ కొమారుణ్ణి, అక్కిరాజును, ఇద్దరిని మహాలులోకి అంపించినారు. ఇంతకుమునుపే త్రిశిరపురంవారిసైన్యాధిపతియయిన దళవాయి వెంకటకృష్ణప్పనాయడు విజయరాఘవనాయనివారిని చూచి నమస్కారంచేసి చెప్పినవయినం- ఏలిన దేవరా! తాము మహాయోధులుగాఉండిన్ని ఒక కొద్దిపనినిమిత్తం యింత చలమేలచేసుకొంటారు. తమకున్ను మా యేలినస్వామివార్లకున్ను ఇప్పుడు నూతనబంధుత్వం కోరడం కాదుగదా! మహారాజా పెదవీరప్పనాయనివారి దినాలనుండి తమకు వారికి క్షీరోదకన్యాయముగా బంధుత్వం నడుస్తువచ్చిన సంగతిలో ఇప్పుడు ఇంతహటం చేయడమేల? ఇందువల్లగదా ఇంతపని నడిచింది! ఇకమీదనయినా మీరు, వారు, అన్యోన్యముగండి! అని యిట్లా వారి మహాల్లో నిప్పు తగిలించేటందుకు మునుపుగానే, అనేకవిధాల చెప్పినప్పటికీ వారు అవి వినక మేము రెండుమాటలు చెప్పేదిలేదు. ముందుగా ఆలాగుచెప్పి యిప్పుడు ఇట్లానడ

వడం మేము మీకుభయపడి లోకువ కావడమేగదా! "ప్రాణమేవ పరిత్యాజ్య మానమేవాభిరక్షతు" అన్నక్రమానికి ఏమిపోయినప్పటికిన్ని మానం కాపాడి కీర్తిసంపాదించవలెను. గనుక మీరు ఏమీ యోచనచేయక మాతో యుద్ధానికి రండి; అని వారినిత్రోసికరించి యెదురునడిచిరి.

అక్కడ అంతకుముందే ఎదుటిదళం కోటచొచ్చినారని వినగానే రాణివాసపుస్త్రీలు తమవారినందరినీ చేర్చుకొని ఒకచోట ఏకరంగా తమవద్దఉంచుకొని మందుకుండలు రప్పించి చుట్టూ పెట్టుకొని కత్తులు జముదాళ్లు దూసుకొని కూర్చుండి ఎప్పుడు ఏలినవారి ఆజ్ఞయేమివచ్చునో అని యెదురుచూస్తూ వుండిరి. వీరిద్దరు పోగానే యేలిన స్వామివారికి క్షేమమా! మాకు ఏమి ఉత్తరువిచ్చిరి. అని ఆరాజస్త్రీలు అడుగగా మన్నారప్పనాయడు రాజువారిఆజ్ఞ హెచ్చరించెను. వారున్ను ఎప్పుడువత్తురో అనితయారుగా ఉన్నారమని అదేప్రకారం పరలోకసన్నాహం చేసేటప్పుడు ఒకపట్టపుస్త్రీ తన నాలుగేండ్లపసికొమారుణ్ణి ఆబిడ్డకు పాలిచ్చిపెంచే దాదివశంలో వొప్పగించి యీ బిడ్డనుమాత్రం యెవ్వనికి తెలియకుండా ఎక్కడనైనా నీకు సరిపోయిన తావుకు కొంచుపోయి సంరక్షించుకొమ్మని తాను వేసుకొన్న రత్నభూషణాలతో సహా అంపించివేసెను. ఆక్షణమే వారు ఒకరికొకరు కత్తులచేతను, కటార్లచేతను, నరుకులాడి కొందరు పరమగతిపొందినారు. అంతలో వీరిద్దరుచుట్టూ మందుకుండలు

ముట్టించినారు. ఆ అగ్నిజ్వాలలు ఛటచ్ఛటాయమానమై నగరు అంతా ఆక్రమించి దావానలమువలె మండుతూవుండగా విజయరాఘవనాయనివారు చూచి మనస్సున ఖేదం చేరనీయక "మన్నారుదేవా! ఇది నీకేఅర్పితం" అని రాజగోపాలుని గుడికేసి చూచిమొక్కి "రాజగోపాలునికల్పితం" అంటూనడిచిరి. ఇంతలో అంతఃపురంలోని దారుణకృత్యంఅంతా కడతేర్చి కాలాంతకులవలె వారిద్దరున్నూ వచ్చిచేరిరి. ఎదటిదళమున్ను ఈయూరుగురిని వచ్చి చుట్టుకొనెను. అప్పుడు దొరలిద్దరూ వినాగ కడమనలుగురున్ను నాలుగుకత్తులుతీసుకుని నాలుగుపార్శ్వాలుచొచ్చి అనేకులను నరికి వారున్ను మృతిపొందిరి. అంత విజయరాఘవనాయడు తనకొమారుణ్ణిచూచి "నీవైతే నాకుముందుగా నడుస్తున్నావు. మనకిద్దరికిన్ని మరణం సిద్ధముగాఉన్నది. అయినా నాకళ్లముందర నీవు ఎదుటివారిచేత తగులుపడ్డా మరణమైనా మహత్తైన పుత్త్రశోకం గదా! కళ్లలో జలంవచ్చును. ఈయుద్ధరంగాన ఆలాగైతే పరలోకహానిగనక నాకు వెనుకనిలిచి నా పని అయినపిమ్మట నీకుసరిపోయినట్టుగా చూచుకో" అని వెనకకు చెయిపట్టి యీడవగా, ఆకొమారుడు తండ్రినిచూచి చెప్పినది:—సకలధర్మములు తెలిసిన సర్వజ్ఞమూర్తులుగా ఉండిన్ని నన్ను వెనుకకు పొమ్మనేది న్యాయమా? మీరుతండ్రులు నేను కుమారుణ్ణి. మీరు రాజులు నేను బంటును. నన్ను కనిపెంచిన రుణమును తీర్చుకొనేటందుకు. మీకొమారుడనే పేరుకు తక్కువరాకుండా నడుచుకొనే

టందుకు, ఇటకాలము గనుక ఇకను పక్వంచెప్పవద్దని తనచేతి కత్తిదూసి గుప్పనయెదిరి సైన్యమును చొచ్చెను. ఆయన సాముచేసినవారు గనుక ఎదుటివారు కత్తులచేతను ఈటెలచేతను, బల్యాలచేతను చుట్టుకొని నరికేపరుకులున్ను పోట్లున్ను సాధనలాఘవములచేత తప్పించుకొంటూ, అనేక జనాన్ని ఖేదం చేస్తూ దళవాయి వెంకటకృష్ణప్పనాయనిమీదికి పోతూ ఉండిరి. అతడున్నూ అనేకజగడములు జయించి "సంగరకిరీటి" "సవ్యసాచి" అని కితాపులు పొందినవాడు గనక తమదళానికి మన్నారుదేవుడిమీద పోవద్దని ఆజ్ఞాపించెను. అంత తాను పట్టె, కేడం, తీసుకొనివచ్చి యెదిరించెను. ఇద్దరున్నూ నుంచి సాముసాదనలుచేసి తీరినవారు గనుక అతని నరుకు ఇతడు తప్పించుకొనేదిన్ని, ఇతని నరుకు అతడు తప్పించుకొనేదిన్ని ఈరీతిగా కొంతసేపు పోట్లాడిరి. అంత మన్నారుదేవుడు బహుకోపముతో గుప్పన పైకి చెండ్లించుకొని తనచేతి ఫరంగుకత్తిచేత దళవాయిశిరస్సుమీద నరికేటప్పటికి అతడు సిడముచేత తప్పించుకొన్నందున అరకత్తి సిడెంమీదను, అరకత్తి తలమీదితలపాగవారను తగిలి అసిగాయమై నెత్తురు కనుపించెను. దళవాయి వెంకటకృష్ణప్పనాయడు ఆగ్రహావదగ్రుడయి యిక నాసాహసం చూడమని గద్దించి ఘాతచేసి పట్టాకత్తితో తనబలంకొద్ది నరికేటప్పటికి మన్నారుదేవు చేతికి కేడెం లేదు గనుకనున్నూ కత్తి చేత ఆనరుకుపట్టి

సాధ్యంకాకపోగా ముంజేత నరుకుపడి తెగెను. ఆచేత కత్తి
పట్టగూడక యెడమచేత కత్తి సమాళించుకొని దళవాయిని
నరికేటప్పటికి అతను కేడెం చేతపట్టుకొని తప్పించుకొనెను.
కాని యెడమచేత కొంచెం గాయంతాకింది. అంతట దళవాయికి
మహాకోపం వచ్చి పట్టా సదాయించుకొని పూంచిపూంచి కంఠం
చూచి తనబలంకొద్ది తెగవేయగా మెడ తెగి తలవేరు, మొండెం
వేరు, గా మన్నారుదేవుడు క్రిందకూలెను. అది తండ్రిచూచి బ
హుక్లేశముతోను, ఆగ్రహముతోను, కత్తిదూసుకొని గద్దించి
రాగా దళవాయిన్ని సైన్యమున్నూ వచ్చి చుట్టుకొనిరి. విజయ
రాఘునాయనివారు దళవాయినిచూచి మీవారికి తుపాకుల
వేయవద్దనిన్నీ కత్తులచేత, బల్యాలచేత, నరికి పాడువమనిన్నీ ఆజ్ఞ
యియ్యవలెను. ఏమంటే దూరాననుండి తప్పగుండు తాకిచస్తే
పరలోకహానిగాని ఆయుధమరణమువలెకాదు. నీకు తెలియని
పనిగాదు గదా! అనగానే "స్వామిబుద్ధి" అని తుపాకులవారిని
దూరంపొమ్మని కత్తులవారిని మాత్రం చుట్టుకొమ్మని దిట్ట
పరిచెను. రాజు కత్తితీసుకొని యెదటివారిమీద దుమికి నరికే
టప్పటికి వారున్ను ఎదిరించిరి. ఒకరికొకరు కత్తులుచేత నరు
కులాడిరి. రాజుచేత నరుకులు తిని కొందరు చచ్చిరి. అంతట
పక్కనున్నవారు కోపముతో ఒకపెట్టున కత్తులతో తస్సనేట
ట్టు నరికేటప్పటికి రంగనాథ! రాజగోపాల! అని స్మరణచేస్తు
న్నూ విజయరాఘునాయనివారు భూపతనమై స్వర్గస్థుడాయెను.

అప్పటికి శ్రీరంగస్థలమందు పూజాపురస్కారములై బీగంముద్ర
లై గుడిస్థానికులంతా వారివారియిండ్లకు పోయిరి. ఆసమయమం
దు రాజా విజయరాఘవనాయనివారు పూర్వం మజిలీలమీద
స్వామిదర్శనానికి వచ్చేచొప్పుననే బిరుదులు మొదలయిన ము
స్తీబులతో గుడివాకిటికి వచ్చి వాకిలి తెరవమనెను. గుడిమణి
యగారు, స్థానికులు, అర్చకులు, మొదలయినవారందరు మన
దొరకున్ను వీరికిన్ని సమాధానమై యథాప్రకారం వచ్చినారో
యేమో ననివచ్చి వాకిళ్లు తెరిచి స్వామిసన్నిధానానకు తోడుకు
పోయి దరిసెనం చేయించి శఠగోపతీర్థప్రసాదములు ఇప్పించిరి.
అంతలో విజయరాఘవనాయనివారున్నూ వెంబడివచ్చిన మను
ష్యులున్నూ మాయమైపోయిరి. అందరున్ను ఆశ్చర్యపోయిరి.
అతడు పరమభాగవతుడు మహాభక్తుడు గనుక స్వామిపాదారవిం
దములలో ఐక్యమాయెను; అని యీవర్తమానములన్నీ తమ
రాజు చొక్కనాథనాయనయ్యగారికి స్థానికులు పోయి విన్నవిం
చిరి. అదివిని వారు, సదస్సులో ఉన్నవారం[illegible], ఆశ్చర్యపడుతూ
వుండగా తంజాపూరినుంచి యుద్ధమైనసంగతిన్ని అందులో చివ
రకు రాజా విజయరాఘవనాయనివారున్ను వారికుమారుడున్ను
వారివెంబడి వచ్చిననలుగురున్ను హతమైనవర్తమానమున్ను
సవిస్తారముగా తపాల్లో కాకితంద్వారావచ్చింది. అదిచూచి మ
హాల్ సమేతం వారు మృతిపొందేటట్టు మనతో విరోధం పెట్టుకు
న్నారు; అటువంటి కాలసామాన్యం వచ్చిందనే వ్యసనమున్ను

మనలను తుచ్ఛముగా ఎంచి కన్యకనుకోరబోయిన మనుష్యులను అవమానపరిచినందుకు పుత్రమిత్రకళత్రాదులతో కూడా హతపరిచినామనే సంతోషమున్ను మనస్సున పెంపొందగా చొక్కనాథనాయనివారు తత్‌క్షణమే దళవాయి వెంకటకృష్ణప్పనాయడికి నిరూపం వ్రాయించిరి. వీరికి ముందర మృతిపొందిన దొరలను యేప్రకారం యెత్తించేవారో అప్పుడు దానధర్మములు యేపద్ధతిని చేయించేవారో అంతకధికముగా వార్లను యెత్తించి దహనము దానధర్మములు చేయించవలసినది; ఆకోటకు తక్కినగడిస్థలములకు, తాళములు వేయించి సీమజప్తీచేసి అందుకందుకు తగినమనుష్యులను నేమకంచేసి రావలసినది; అని వ్రాయించిన కాకితం, అంచలలో అతిజాగ్రత్తగా గంటలు కట్టి అంపించమని ఉత్తరువు చేసిరి. పిమ్మట తాము కావేటికి వచ్చి స్నానం చేసి నూటయిరవై గోదానములున్ను పన్నెండుసెజ్జదానములున్ను యిరవై నాలుగు అశ్వదానములున్ను అరవై కన్యకాదానములున్ను నూటయిరవై ఉపనయనదానములున్ను పన్నెండుగ్రామదానములున్ను చేసిరి. శ్రీరంగం, జంబుకేశ్వరం, మధుర, రామేశ్వరం మొదలయిన గొప్పస్థలములందు అభిషేకనైవేద్యములున్ను లక్షబ్రాహ్మణభోజనములున్ను నడిపించేటట్టు తాకీదులు వ్రాసి అంపించమనిరి. నగరికివచ్చి ఆరాత్రి భోజనం చేయక ఉపవాసంగాఉండి మరునాడు భోజనం చేసినారు. నిరూపంఅజవచ్చినప్రకారం అక్కడిపనులన్నీ జాగ్రత్తచేసుకొని

బొక్కసబండారములన్నీ శోధించి యెత్తించుకొని ఏనుగులు గుఱ్ఱములు తీసుకొని వారిబిరుదులున్ను ఆయుధములున్ను యెత్తించుకొని సకలదళసమేతుడై వెంకటకృష్ణప్పనాయడు జయభేరి వేయిస్తూ త్రిశిరపురానకు వచ్చెను. తంజనగరం జయించి తెచ్చిన పదార్థములన్నీ రాజుముందుగా ఉంచి బంగారుపువ్వులు, వెండిపువ్వులు పాదాలలో చల్లి జయబిరుదులు నివాళించి తానున్ను పేష్కారి చిన్నతంబి మొదలారిన్ని సాష్టాంగముగా పడిమ్రొక్కి జరిగిన వృత్తాంతములన్నీ పలకరించిరి. చొక్కనాథనాయనివారు మిక్కిలి సంతోషపడి వారికిన్ని వారివెంబడి వచ్చిన సరుదార్లకున్ను వారివారికి తగినట్టు బహుమానములు చేయించి పాళెగాళ్లకందరికి వస్త్రభూషణాదులు యిచ్చి యథాస్థానాలకు పొమ్మని అంపించిరి. ఆమరునాడు తమకు పాలిచ్చి పెంచిన దాదికొమారుడు అళగిరన్న దూదుభాయి గనకనున్ను ప్రేమపాత్రుడు గనకనున్ను అతనికి సకల బహుమానములుచేసి ఏనుగులు, గుఱ్ఱములు, నగారా, నౌబత్తు మొదలయినమరాతపులన్నీ ఇచ్చి తంజావూరు సీమకున్ను కోటకున్ను సరుదారుణ్ణిచేసి దేవాదాయబ్రహ్మదాయములన్నిటికి మామూలుప్రకారం నడిపించమని చిన్నవారితరపు బంధువులకు కార్యస్థులకు సైనికులకు జీవనస్థితులు కల్పించి నడిపించమని శిబ్బంది మొదలయిన వాటి సెలవుపోగా కడమపైకం తమబొక్కసానకు పంపిస్తూ రమ్మని ఆజ్ఞాపించి పంపించిరి. ఆప్రకారం అళగిరి తంజనగరానికి

వచ్చి విడుదు బాలకు తనమనుష్యుల నేమించి గడిస్థలాలకు సరుదార్లను నేమించి రాజ్యంచేస్తూ ఉండెను. ఇట్లా ఉండగా విజయరాఘవనాయనివారి కొమారుడయిన చెంగమలదాసు అనే నాలుగేండ్ల చిన్నవాణ్ణి యెత్తుకుపోయినదాది నాగపట్నములో ఒకవర్తకునివద్ద చేరెను. ఆవర్తకుడు అభిమానించి చేర్చుకొని కావలసినదంతా యిచ్చి నడిపిస్తూ తనయింట్లోనే యెవరికీ తెలియకుండా ఉంచుకొని ఆచిన్నవానికి చదువు సాము చెప్పిస్తూ ఉండెను. పది పన్నెండు సంవత్సరము లయ్యేటప్పటికి మునుపు వీరితంత్రివద్ద ఉన్న రాయసం నియోగి వెంకన్న యీవర్తమానం తెలిసి నాగపట్నానికి వచ్చి ఆవర్తకుణ్ణిన్ని దాదినిన్ని కని మాట్లాడెను. అక్కడ ఒకసంవత్సరం ఉండి నమ్మినవారుగా వారి సొంతమనుష్యులుగా అక్కడక్కడ తొలిగి వున్నవారిని రహస్యముగా చెప్పంపించి యిన్నూరుజనందాకా రప్పించుకొని దొరకొడుకుకు ఒకపాలకీ తనకొకపాలకీ దాదికి ఒకడోలీ యిన్నూరు జనములో పదిమంది కార్యస్థులకు పదిగుఱ్ఱాలు, యేర్పరుచుకొని యిందులకు తగ్గకర్చులు ఆవర్తకుడివద్ద తీసుకొని ఆవర్తకుడితోకూడా విజాపురానికి వచ్చిచేరెను. చేరి, అచ్చట ఒక సంవత్సరం కాచి కార్యస్థులను వశపరుచుకుని వారిమూలముగా అక్కడిపాచ్ఛాయి భేటిచేసుకొని నడిచిన వర్తమానములన్నీ చెప్పగా అతడు అభిమానించి మీరాజ్యం మీకు యిప్పిస్తున్నామని అభయమిచ్చి వారికి పట్టేకర్చులన్నీ యిప్పిస్తూ దగ్గిర వుం

చుకొనెను. రాయసం వెంకన్న యుక్తిమంతుడుగనక నాగపట్నాన ఉండేటప్పుడే, ముందర విజయరాఘవనాయనివారివద్ద కార్యస్థులు, సామాజికులుగా వుండి యిప్పుడున్నూ సరదారుడుగా వచ్చిన అళగిరినాయడివద్దనే కుదిరి యిష్టంగా వసుచుకొంటూ ఉన్న వారిద్వారా ఒక మిత్రభేదం పుట్టించెను. ఇంతరాజ్యము కోట కొత్తళములు గడిస్థలములు చేత ఉండగా నీవు ఒకరికి వొదిగి వుండవలసినదేమి? ప్రపంచములో ఒకరొకరు ఒక్కొక అవసరమున నేగదా రాజ్యము సంపాదించి దొరతనాలు చేస్తున్నారు. నీకున్ను దైవయత్నముగా అదృష్టం కూడివచ్చింది. కనక విజయరాఘవనాయనివారు ఎట్లా స్వతహారాజ్యం ఏలినారో అట్లా నీవున్ను ఏలవచ్చునని వెంకన్న చెప్పి అంపించినప్రకారం వారు వారు దినాలపేరిట అళగిరినాయడికి కేవలం హితవు చెప్పతూ వున్నట్టుగా బోధించిరి. అతడున్ను వారిమాటలు హితవుగా ఎంచి రాజ్యము భోగభాగ్యాలు చూచుకొని గర్వించి దినాల నేరిటనే తనకు కావలసినబందోబస్తు చేసుకొని రాజా చొక్కనాథనాయనివారికి పయికమున్ను యియ్యడం మానివేసెను. నానాటికి నడిచే నడవళ్లలోకూడా తన యజమానుడనే లక్ష్యం వుంచక అలక్ష్యం చేయసాగెను. మునుపు విజయరాఘవనాయనివారు సమానపక్కణగా వ్రాసేప్రకారం కాకితపత్రములు తాను వ్రాసి పంపించెను. దళవాయిన్ని రాయసాలున్ను ఆకాకితవక్కణ చూచి "యేలినస్వామివారి దివ్యశ్రీపాదపద్మములకు

సేవకుడు అళగిరి సాష్టాంగముగా దండంబెట్టి సేయుంగలవిన్నపా
లు". అనేవక్కణ విడిచి తాను విజయరాఘవనాయడై అతడు
వ్రాసేప్రకారం స్వామివారిసముఖానికి వ్రాసినాడు. ఆవూరిభూ
విశేషం! మనం ఉంచిన్నమనిషి మనకు శత్రువైనాడు! అని రాజా
చొక్కనాథనాయనివారికి శ్రుతపరిచిరి. బాల్యాదారభ్య చదువు
సాములు సకలం మాతోకూడా అభ్యసించడంచేత అళగరిని
బహుప్రీతిగా ఉంచుకొన్నాము. అంత అభిమానం వున్న అతని
నుంచి వ్యత్యాసం రాదు. ఎవరో మిత్రభేదముగా దుష్టసామా
జికులు కూడి వాడికి బోధించి వ్రాయమన్నట్టుగా తోస్తూఉ
న్నది. గనుక "ఎప్పటికి వ్రాసే విన్నపవక్కణ విడిచి సమాన
వక్కణవ్రాసినది నీ వెఱిగే వ్రాసినదా? లేక మనుష్యులమిత్ర
భేదమా? తెలుపవలసిన"దని తాకీదువ్రాయండి. తెలుస్తుందని
కార్యస్థులకు ఆజ్ఞాపించిరి. ఆతాకీదు చూచి అళగరినాయడు
తనకు బోధించినవారితో ఆలోచించి తరజావూరికి త్రిశిరపురా
నికి ఎక్కువతక్కువ లేమి? ఈ సంస్థానానికి, ఆసంస్థానానికి, ముందు
నడిచే మర్యాదప్రకారం వ్రాసినామని బదులు వ్రాసెను. దా
నిపై త్రిశిరపురాన వీరందరూ కూడి యోచించి మనం ఉంచిన
వాడు మనకే శత్రువైనాడు. ఇప్పుడు వాడికి మంచిబలం యేర్ప
డ్డది. కాబట్టి గొప్పప్రయత్నంచేసి కొట్టి సాధించవలెగాని అల్ప
ప్రయత్నముతో సరిపడదని నిశ్చయించి తగినయత్నం చేస్తూ
వుండిరి. ఈమిత్రభేదం అప్పటప్పటికి రాయసం వెంకన్న తెలుసు

కొంటూనే వుండేవాడు. ఇంతలో అక్కడ బిజాపురంపాచ్చా
యికార్యస్థులు, వెంకన్నఉపాయాలకు వశులై "తంజావూరుదొ
రకొడుకు, కార్యస్థులు, వచ్చి చాలారోజు లయింది. కాచుకున్నా
రు. కనుక వారిపనికి వుత్తరువు చేసి పంపించవలె" నని పాచ్చా
యిదగ్గిరికి వెళ్లి మనవి చేసిరి. అతడు అంగీకరించెను. చెంగమల
దాసుకు, రాయసం నియోగి వెంకన్నకు, బహుమతు లిచ్చెను.
తంజావూరు సాధించి ఆదొరతనాన చెంగమలదాసును వుంచి
బందోబస్తు చేసిరమ్మని తననజీరు సహజిరాజు కుమారుడయిన
యేకోజిరాజుకు ఆజ్ఞాపించి, పన్నెండువేల గుఱ్ఱపుఫౌజును, తగిన
కాలిదళమును, వెంట యిచ్చెను. రాయసం వెంకన్నచూపి
నమార్గంవెంబడిని దళసమేతుడై యేకోజిరాజు తంజనగరము
మీద దాడు వెడలెను. వీరిరాక తెలిసి అళగరన్న పదివేలజనం
తో పదిఫిరంగులు తీసుకొని అయ్యంపేట వరకు వచ్చి యెది
రించి ఫిరంగిజగడము సాగించెను. ఏకోజిన్ని తనఫిరంగులు ముం
దుకు తెప్పించి ప్రయోగంచేస్తూ రెండుపార్శ్వముల గుఱ్ఱపు
ఫౌజు పంచి విడిచి తాను కాలిబలాన్ని తీసుకొని మధ్య నడిచె
ను. ఫిరంగులచేత కొంచెము జనచ్ఛేదము అవుతూవున్నా అది
సడ్డచేయక రాజు నడిమిచేత కాలిబలాన్ని తొక్కి నడిపించి
ఫిరంగివేట్లకు లోగా రాగానే అళగరన్న తాలూకు యెలగోలు
తుపాకిజనం ఆరువేలు ఒడ్డుతీరి తుపాకులచేత ఆనివేయసాగిరి.
ఏకోజీవగైరా యెలగోలుతుపాకులజనం ఎనిమిదివేలున్ను తొర

సాలిబాలజనం రెండువేలుకున్ను లక్ష్యంచేయక తొక్కి నడిచి తుపాకులతో బల్యాలతో చొచ్చి చేయికలిసిరి. అప్పుడు ఏకోజీవగ్గైరాలలో నన్నూరుజనం మృతమయ్యెను, ఇన్నూటికి గాయములయ్యెను. స్సడ్డచేయక తొక్కి నడిచినందున అళగరన్నజనాన ఏన్నూరుజనం చచ్చి నూటయాభై జనం గాయాలతో పడగానే దళం విరిగెను. అంతలో వెనకతట్టున ఏన్నూరుగుఱ్ఱముతో నాలుగువేలజనముతో వెన్నానియున్న అళగరన్న ఆవిరిగినజనాన్ని సేకరించుకొని అయినమట్టుకు ఆని జగడం చేయజొచ్చెను. ఇరుపార్శ్వముల గుఱ్ఱపుఫౌజు గుండుకంటకుండా చుట్టుకు రాగా, రాజు వెన్నాని రాగా, పేష్వాయి, రాయసం వెంకన్న, ఎలగోలున్ను, తోరసాలిబాకులవారున్ను నడిచేత కొట్టుకొని తొక్కి నడిచేటప్పటికి అళగరన్నదళం నిలిచి యుద్ధంచేసి నిర్వహించలేక తిరిగి విరిగిపోతూ ఉండేది చూచి అయినమట్టుకు గుఱ్ఱాన్ని అడ్డంచేసి నిలిపినప్పటికీ జనం యెదుటిపెట్లచేత నిలువ లేకపోయెను. గుఱ్ఱాలవారు వెనకపార్శ్వం నరుకుతూ చుట్టుకొనిరి. ఇక నిలవలేక, విరిగి అళగరన్న నన్నూరుగుఱ్ఱముతో నాలుగయిదువేలజనముతో ఒకటేదావుగా, తిరిగి చూడక తంజావూరుకోట ప్రవేశమయి త్రిశిరపురానకు రాజా చొక్కనాథనాయనివారి సముఖానుకు తాను ఎప్పటిక్రమంతో:— స్వామివార్లదివ్యశ్రీపాదారవిందములకు సేవకుడు అళగరి సాష్టాంగముగా దండంబెట్టి సేయుంగలవిన్నప మని వ్రాసి దీమ కోట, స్వామివారిది. సేవకుణ్ణై వుండిన్ని, వినరానివారి మాటలు విని దేవరచిత్తానకు ఆయాసం వచ్చేటట్టు నడుచుకొంటిని. ఆ నేరం క్షమించి యిప్పుడు నగరిఫౌజును అంపించి రాజ్యం నిలుపుకోవలసింది. లేకుంటే శత్రువులు అపహరించుకొని పొయ్యేటట్టు ఉన్నది. వచ్చిచుట్టుకున్నారు. అని వ్రాసి పంపించినాడు. ఆకాకితం దళవాయి వెంకటకృష్ణప్పనాయడున్ను కార్యస్థులున్ను దొరవారిసముఖాన చదివించి "బహుప్రయత్నంమీద తంజావూరిసంస్థానం తీసుకొంటిమి. అళగరన్న దుర్మార్గుడైతే వేరే మనుష్యుల నేమకంచేయవచ్చును. ఇప్పుడు సద్యా శత్రువులు అపహరించుకొని పొయ్యే టట్టు ఉన్నది. గనుక మనదళాన్ని అంపించి శత్రువులను కొట్టి రాజ్యం నిలుపుకోవలె" నని మనివిచేసుకోగా రాజా చొక్కనాథనాయనివారు చెప్పింది—"మనకు ఏకోజన్న అయితేనేమి? అళగరన్న అయితేనేమి? ఎవరు కట్టుకొనిపోయినా ఒకటే. మనకు అక్కరలేదు. మనం దళాన్ని అంపించవలసింది లేదు". అని ఖండితముగా ఉత్తరవిచ్చి అళగరన్నకు ప్రత్యుత్తరమున్ను వ్రాయవద్దని సెలవిచ్చిరి. అంత దళవాయిన్ని కార్యస్థులున్ను ప్రభుచిత్తం అట్లా ఉంటే మనం చేయవలసింది యేమని ఊరికే ఉండిరి. అక్కడ చెంగమలదాసున్ను ఏకోజిరాజున్ను తంజావూరుకోటమీద వచ్చి దిగి ము

జ్రాలు వేసి ఫిరంగులు ఎత్తికట్టి జగడం సాగించిరి. ముందర విజయ రాఘవనాయనివారివద్ద ఉన్నకార్యస్థులు కోటలో ఉన్నందు చేత రాయసం వెంగన్న అంతరంగముగా మనదొరబిడ్డకు పట్టం గట్టమని పాచ్ఛాయిదళం కూర్చి అంపించి వుండగా, మీరు పగవారితో చేరి ఉండివలసింది యేమి" అని చెప్పి పంపించెను. వారందరు అళగరన్నను పట్టి వొప్పగించేటట్టు యత్నంచేసిరి. అది తెలిసి, అళగరన్న నాటిరాత్రి తనచిన్నచిరతలను మాత్రం పిలుచుకొని కొంచెంపదార్థం ఎత్తుకొని తనకు స్వంతంగా నమ్మికగా ఉండే సన్నూరుజనముతో అరియలూరిమార్గముగా మైసూరిశీమకు తప్పించుకొని పారిపోయెను. కోటలోవుండే సరదార్లు కార్యస్థులు వచ్చి అగళరన్న నిన్నరాత్రి కోటవిడిచి చిన్నవాళ్లసహితముగా, మాకెవ్వరికి తెలియకుండా తప్పిపోయెను గనుక మీరందరు సోహంగా కోటకు రావచ్చును. అని వెంగన్నతో చెప్పిరి. అయితే మీరు ముందుగా పోయి పట్నమున్ను నగరున్ను శృంగారించి వీథులలో తోరణాలు కట్టించి జాగ్రత్త చేయుండని కోటకు అంపించి వెంగన్న ఏకోజిరాజువద్దికి పోయి యీవర్తమానం తెలిపెను. ఏకోజిరాజు మహాసంతోషపడి బగడమున్ను జనచ్ఛేదమున్ను అక్కర లేకనే రాజ్యము కోటస్వాధీనమయినది నీయొక్క బుద్ధితంత్రములచేతనే గదా అని తారీఫుచేసి జోడుశాలువలున్ను ముత్యాలహారమున్ను బహుమానంచేసెను. తోడుతో జయభేరి వేయించి చెంగమలదాసుకు జా

మా, ఆజాతితలపాగ, నడికట్టు, క[illegible]కాపు, నిజారు, మొదలయిన ముస్తీపులు చేయించి పచ్చలపోగులు, వజ్రాలపతకం, వజ్రాల బాజీబందు, కత్తాలుతోడాలు, మొదలయిన ఆభరణములు శృంగారించి, యేనుగుమీది అంబారిలో కూర్చుండబెట్టి సకల దళసమేతముగా, ఏకోజీరాజున్నూ, అలంకరించుకొని అంబారి మీద కూర్చుండి పాళ్యమంతా బైట దించి, రెండుమూడు వేలగుఱ్ఱము ఆరువేల జనంమాత్రం అంబారీయేనుగులచుట్టు నిలుపుకొని ఉభయుల అంబారీయేనుగులున్నూ సమానముగా నడిపించి, ఉభయులకు కలిగినబిరుదులు ముందుగా పట్టించుకొని, కోటప్రవేశమయ్యెను. నాలుగువీథులున్ను చుట్టి హజారంవాకిట అంబారి దిగి చెంగమలదాసుచేతిలోచెయి గుచ్చుకొని నగరిలోపల ప్రవేశించి చుట్టి చూచెను. అళగరన్న యెత్తుకుపోయినపదార్థములు పోగా, తక్కినసామాను సకలమున్ను శోధించి యేనుగులు, గుఱ్ఱములు, సకలసామగ్రి, చెంగమలదాసుయిలాకా చేసి, వెంకన్నగారివశం ఒప్పగించి కోటలోను సీమలోనున్ను వారిమనుష్యుల నేమించమని యేర్పాటుచేసెను. పట్టాభిషేకానికి దినం చూడమని వెంకన్నతో చెప్పి యేకోజీరాజు తనగుఱ్ఱంపవుజుతో కోటబైట తనపాళెండేరాలో వచ్చి దిగెను. కోటలో చెంగమలదాసు, వెంకన్న, ఉండి పురాతనం వారితండ్రివద్ద ఉన్నకార్యస్థులలో సరదారులలో చెదిరి యెత్తుబడిపోయినవారు పోగా, మిగతఉన్నవారిని లావణం ఉంచుకొని,

సీమకున్ను గడిస్థలాలకున్ను వారివారికిని నేమకం చేసి సీమలకు వ్రాసి బియ్యం, పప్పు, పండ్లు, కాయగూరలు, వేటలు, కోళ్లు, మొదలుకొని సకలసామాను యథేష్టముగా రప్పించి ఏకోజీ పాళెమునకు అంపించగా అతను చూచి సంతోషపడి తెచ్చి వొప్పగించిన కార్యస్థులకు వస్త్రములు, తాంబూలములు యిచ్చి అంపించెను. వెంకన్న పురోహితుల రప్పించి పట్టాభిషేకానికి దినం నిశ్చయపరిచి పట్ణమున్ను, నగరున్ను, అలంకరింపించెను. ఆనాటికి కావేరిమొదలయిన పుణ్యతీర్థములజలమున్ను దివ్యస్థలాల తీర్థప్రసాదములున్ను, గంధపుష్పాలున్ను మరిన్ని కావలసిన సామగ్రులు, రప్పించి తయారుగా ఉంచుకొని యేకోజీరాజువద్దికి వెళ్లి సేపు ఇరువై అయిదుగడియలుకు సుముహూర్తం గనక మీరు దయచేసి కోటకు వచ్చి మారాజుకు పట్టం కట్టించి పట్నం ప్రవేశంచేయించవలెనని చెప్పెను. అదేప్రకారం ముస్తీబుచేసుకొని తమవద్దఉన్న సరదారులు, కార్యస్థులు, విద్వాంసులు, అందరిని ముస్తీబుగా రమ్మని కొంచెం గుఱ్ఱందళాన్నిమాత్రం తన అంబారిచుట్టువుంచుకొని యేకోజీ కోటలో ప్రవేశించెను. అప్పుడు చెంగమలదాసుకు, మంత్రవత్తుగా పుణ్యతీర్థములచేత అభిషేకములు చేయించి సకలాభరణభూషితుణ్ణి గావించి, సింహాసనముందు కూర్చుండబెట్టి పట్టంకట్టి బ్రాహ్మలకు వస్త్రములు దక్షిణ, తాంబూలం, గంధపుష్పాదులు, ఇప్పించెను. చెంగమలదాసు, తాను, ఉభయపార్శ్వములలో ఉభయుల గుఱ్ఱపుసాజు

చుట్టిరాగా సమానముగా అంబారియేనుగులమీద సవారి అయిరి. రాజువెంబడివచ్చిన పేషువాయిన్ని, ఖానుదున్ను, సయ్యదున్ను, మరిన్ని గొప్పజమీన్దారులు, సరుదారులున్ను హౌదాలెక్కి రెండుఅంబారులకు వెనకవుండిరి. వెంకన్న ఒకహౌదాయెక్కి తమరాజుఅంబారికి వెనకవుండెను. పార్శ్వానికి వేయిదీవట్లు, పగలువత్తులు, మత్తాబులు, చంద్రజ్యోతులు, ప్రకాశిస్తూవుండెను. బాణవేడుకలు జరుగుతూవుండెను. రెండుయేనుగుల ముందర రెండువిధాలుగా వేశ్యలు నటిస్తూవుండిరి. భట్లు పొగడుతూవుండిరి ఉభయచామరములు మోర్చలు పంచవన్నె పావడ చెంగావిపావడ తెల్లపావడాలు వేస్తూవుండిరి. శ్వేతచ్ఛత్రములు పట్టిరి. ఇంతమహావైభవంతో పట్నమేగివచ్చి నగరు ప్రవేశించి కొంతసేపు కొలువుకూటములో సంగీతసాహిత్యములు వింటూవుండగా చెంగమలదాసు, అంతకుమునుపే యేర్పాటు చేసివుంచినప్రకారం యేకోజీరాజుకున్ను, వారివెంబడివచ్చిన పేషువాయి మొదలయినకార్యస్థులకున్ను వారివారియోగ్యతకు తగినట్టు వస్త్రభూషణాదులతో గంధపుష్పాలు, అత్తరు, పన్నీరు, జవ్వాజి మొదలయినవి ఇప్పించి వారు దిగిఉండే పాళ్యానికి అంపించెను. తమవారికిన్ని వారివారికిన్ని వస్త్రములు గంధపుష్పాలున్ను ఇప్పించెను. అందరిని అంపించి తాను నగరిలో దాదివద్దికి భోజనానికి పోయెను. మరునాడు మొదలు పట్నాన ఉండగలవర్తకులు సీమవారు రాజుకు నజరు వస్త్రాలు

వింతవస్తువులు కానుకలు ఉంచి కనిపించుకొనిరి. పూర్వం వి
జయరాఘవనాయనినాడు జరిగిన మహాయుద్ధంలో స్త్రీబా
లసహితంగా అందరు హతమయ్యేటప్పుడు అప్పటికి నిల్వ
ఉన్న అనేకద్రవ్యం వరహాలు సాణారకాసులు, అనర్ఘ్యమ
యిన నవరత్నభూషణాలు గొప్పగొప్పబిందెలలో వేసి యినప
వుత్తరాలు వుంచి బిందెలమూతులకు రేకులు అతికించి, స్త్రీ
లు ఉండే అంతఃపురాన యెవ్వరికీ తెలియకుండా భూస్థాపితం
చేసిరి. ఆమర్మం దాదికిమాత్రం తెలుసును గనక దొరతోను
వెంకన్నతోను చెప్పి తావు చూపించెను. అక్కడి రాళ్లు పెల్ల
గించి బిలం తెరిచి బిందెలు ఎత్తి చూచేటప్పటికి ఇరవైలక్షల
వరహాలకు అయివేజున్ను, ఆరులక్షలవరహాలకు రత్నభూషణా
దులున్ను లభించెను. దానిని యెత్తి భద్రపరిచి ఉంచుకొని,
ఏకోజీరాజు వారివెంబడిసరదారులు, కార్యస్థులు, జమీందారు
లు, వీరికందరికిన్ని విందుచేసి చెంగమలదాసు రాజుకు లక్షవర
హాలనగలున్ను, అందుకు తగినట్టు వస్త్రములున్ను, నాలుగు
ఏనుగులున్ను, వెండిముస్తీదు, బంగారుముస్తీదు, చేసినగుర్రాలు
ఎనిమిటన్ని బహుమానమిచ్చెను. వారివెంబడి కార్యస్థులకు ల
క్షవరహాలకు నగలున్ను, వస్త్రములున్ను, పంచి యిచ్చెను.
ఇదిగాక ఏకోజిరాజుకు సొంతానికి ఇనాముగా పది హేనులక్షల
రూపాయలు ఇచ్చెను. అతనిదివాన షేషువాయికి రెండులక్షల
రూపాయలున్ను ఖానుడికి లక్షరూపాయలున్ను, నయిదుస్సాయి

బునకు లక్షరూపాయలున్ను ఆదివి మాట్లాడినప్రకారం యిచ్చె
ను. పాళెమున వచ్చిఉండే గుఱ్ఱాదళానికి అంతా జీతనాటివిం
దుకు సకలసామగ్రులున్ను ఇప్పించెను. పాచ్ఛాయికి నజరు
పట్టకాణికసహా ఇరవైలక్షలరూపాయలున్ను, దరుబారుసెల
వులకు అయిదులక్షలరూపాయలున్ను, ఇప్పించి బీజపూరం బయ
లుదేరిననాటినుంచి అంపకందినంవరకున్ను* లెక్క చూచిఅయిన
వ్రయం రూపాయలకు కుంభకోణంసుబా, మన్నారుకోవెలసుబా
పాపవినాశంసుబా; ఈమూడుసుబాలున్ను అడమానంచేసి వసూ
లుచేసుకొనిపొమ్మని యేకోజినిదండును పయణంచేసి తాను వెం
కన్న అయ్యంపేటవరకు వెంబడిపోయి తిరిగి తంజనగరం వచ్చి
చేరిరి. ఏకోజీరాజు ఆరువేలగుఱ్ఱాన్ని పన్నెండునేలజనాన్ని మా
త్రిం తనవద్ద ఉంచుకొని కడమగుఱ్ఱం దళాన్ని పయణపరచి పా
చ్ఛాయికియిచ్చిన నజరు పట్టకాణిక, దరుబారుసెలవు రూపాయ
లుఇచ్చి నడిచిన సమాచారములన్ని వ్రాస్తూ దండుకరుచులకు
సీమలో అడమానంచేసిన రూకలు వసూలుచేసికొని వస్తున్నా
మని చెప్పి అంపించెను. తండ్రికిన్నీ సమాచారం తెలియజేసెను.
సుబాలకు రూపాయలు వసూలు చేయమని తాకీలు అంపించి
తాను కుంభకోణాన దిగి ఉండెను. ఇట్లా ఉండగా, తంజావూరి
లో దళకర్తప్రధానికానికి నేమకంచేయవలెనని చెంగమలదాసుకు
అందరు చెప్పగా, మంచిదని ఒకనాడు అందుకు కావలసినవస్త్ర
భూషణాదులున్ను తాంబూలగంధపుష్పాదులున్ను తెప్పించి వి

నుగుహాడా, నగారా, నవుబత్తు మొదలయిన వాద్యములు నగరి వాకిట తయారుచేయించెను. వెంగన్న నిర్వాహకుడై ఇంతకార్యము సాధించినవాడుగనుక, అతనికి ఇయ్యవలెనని అందరు చెప్పిరి. నేను అతనికే ఈయవలెననిఉన్నాను. మాదాదితోకూడా ఒకమాట చెప్పి యిస్తానని, వెంగన్నను సన్నద్ధపరిచి తాను నగరిలోపల దాదివద్దకుపోయి అడిగెను. ఆదాదికి సెట్టి వలపు మగడు; అదిగాక నాగపట్నాన ఉండగా ఆతనితో తంజావూరు రాజ్యము ఈబిడ్డకువస్తే, నీకు దళకర్త ప్రధానికం ఇస్తున్నామని చెప్పివున్నది; ఈరెండు కారణాలచేత ఆసెట్టి వీరిని మిక్కిలి ఆదరించెను. కనక ఈవుద్యోగం సెట్టికే యిప్పించవలెనని పట్టుపట్టి దాది యిట్లు చెప్పెను. ఆసమయాన ఆదరించి, మనను పన్నెండేళ్లు అన్నమిచ్చి రక్షించి బిజాపురంసెలవుకున్ను పరిశవణ సకల మస్తీదులు చేసియిచ్చి, నాటినుంచి మనవెంటనే కాచిఉండే సెట్టికియ్యక మధ్య మనం నాగపట్నాన క్షేమముతో ఉన్న కబురువిని, వచ్చిన బాపడికి యిచ్చేదా? ఆబ్రాహ్మడికి కావలిస్తే సెట్టికింద, పేష్కారీకాని, సీమ అములుగాని, ఇచ్చేది. ఇంతేకాని, అధికారం సెట్టికి ఇవ్వవలసిందే. నేను ఆదిని దళకర్తప్రధానికం ఆయనకు ఇచ్చేమని కరారుచేసిఉన్నాను. సెట్టికే ఇచ్చేదని వొత్తిచెప్పెను. చెంగమలదాసు పద్నాలుగేండ్ల పసి బాలుడు. తలిదండ్రాదుల గురుతెరుగడు. బాల్యాదారభ్య ఆదాది తల్లివలె కొట్టి, తిట్టి పెంచింది. అటువంటి దాదిపట్ల భయ

భక్తివిశ్వాసంచేత, ఆమాట తోయగూడక తిరిగీ బయటకు వచ్చి, సెట్టిని పిలిపించి, వెంగన్నకు, యిచ్చేటందుకు తెప్పించిన వస్త్రభూషణములన్ని అతనికిఅలంకరించి దళకర్తప్రధానకార్యానికి చేయించిన ఉంగరం, అతనిచేతికి వేసి, ఏనుగు హౌదాలో కూర్చుండబెట్టి పట్నం ప్రవేశం చేయించెను. సెట్టి పట్నమేగివచ్చి దొరకు బంగారుపూలు పాదాలలో వేసి, జోడు శాలువలు నివాళిచుట్టి సాష్టాంగముగా దండంపెట్టి లేవగానే, సకలమయినవారిని సెట్టియింటివరకు కూడా పొమ్మని, నేటిమొదలు అందరు సెట్టి వరిప్రకారం నడుచుకొమ్మని చెంగమలదాసు ఆజ్ఞాపించెను. ఆప్రకారం అందరు సెట్టివెంబడి పోయిరిగాని వెంగన్నమాత్రం పోక ముఖం చిన్నపుచ్చుకొని యీఅధికారం నాకియ్యకపోయినా వేరే ఒకబ్రాహ్మడికిగాని లేక నాయనికిగాని వెలమమొదలికిగాని ఇచ్చెనా నాకుసమ్మతి; వారికింద ఉండి పనులు చూడవచ్చును. అదివిడిచి పుచ్చినవక్క అమ్మేసెట్టివానికి అధికారమిచ్చినారు. వానికింద ఉండి పనులుచేయడంకన్న నాలుగిళ్లు భిక్షమెత్తి జీవనముచేసేదిమేలు. వీరికై యిన్నాళ్లనుంచి పడిన ప్రయాసలు వ్యర్థమాయెను. ఇకను అరగడియ వీరివద్ద ఈకోటలో ఉండేది విహితంకాదని నిశ్చయించుకొని ఆక్షణమే విడిదికివచ్చి తనసామాను ఎత్తించుకొని తనమనుష్యుల పిలుచుకొని పాలకిసవారిమీద కుంభకోణంవచ్చిచేరెను. చేరి పేష్వాయి, ఖానుడు, సయిదునాయుడు, మొదలయిన కార్యస్థులను కని

మాట్లాడే మీరాజుకు వెఱ్ఱిఏమయినా కద్దా? ఇంతబుద్ధిమాలిన రాజును ఎక్కడాచూచిందిలేదు. అదేమంటే, అతిరూపవతి, విద్యావతి, సకలాభరణభూషితురాలు గావుండే షదహారేండ్ల బాలప్రాయపుస్త్రీని అనుభవించక ఒకరిపార్శ్వంలో విడిచిపెట్టిపోవడం యెందైనా కద్దా? ఏమంటే, ఈచోళదేశం ఏడామడ విస్తారములో కోటిద్రవ్యంఎత్తును. అదిగాక ఈకావేరినదితో ఊరూరికి ఇటువంటి పుణ్యస్థలములతో వొప్పుతూవుండే దేశమును మీరెక్కడనయినా చూచిందికద్దా? ఈరాజ్యమున్ను, ఈకోట, ఇటువంటి సామ్రాజ్యం విడిచిపెట్టి ఏల ఆకొండలరాజ్యానికిపోవలెను? అనిచెప్పెను. చెప్పగానే వారికిఈమాటలు నిజమే అని తోచెను. రాజువద్దికి పిలుచుకొనిపోయి తమతో చెప్పిన ప్రకారం సమాచారములన్ని తామున్ను శ్రుతపరిచి వెంగన్న వాచానున్ను చెప్పించిరి. ఏకోజీ ఆమాటలను "హరిహరి ఆపాపం మనకేల? మనపాచ్ఛాయిఉత్తరువు ప్రకారం వచ్చి శత్రువులజయించి ఆపిల్లకాయకు పట్టంకట్టినాము. నారున్ను ఆదిని మాట్లాడినప్రకారం తప్పకుండా నడిపించి మరిన్ని అధికముగ మనకు నడవగల మరియాదలు నడిపించినారు. రాజ్యానికి అర్హుడయిన దొరకొమారుడు మనపాచ్ఛాయివారి మహాసముఖాన బహుదినాలుకాచివుంటే మనమందరం అభిమానించి సముఖానమనవిజేసి వారిఆజ్ఞ తీసుకొనివచ్చి, ధర్మంతప్పక యింతపని నడిపించినాము. ఇప్పుడు ఈబ్రాహ్మడిమాటలు విని రాజ్యకాంక్షకు లోబడితే అపకీర్తిన్ని

దోషమున్ను సంభవించేదేగాక పాచ్ఛాయితో విరోధంకూడా వచ్చును. మాతండ్రికిన్ని ఇంకా అచ్చటఉండే మావారికిన్ని హానివచ్చును. తెనుగువానిదొరతనానికి, మనంపుట్టినామా? ఇకమీద యిటువంటిమాటలు మావద్దచెప్పవద్దని కోపగించుకోగా కార్యస్థులు వెంకన్న, ముఖంచిన్నపుచ్చుకొని బైటికివచ్చి వెంకన్నను నీవుజడియవద్దు. మారాజుకుదినాలపేరిటనే బోధించివశ్యపరుస్తున్నాము. మాకందరికీ ఈపనిచేయవలెనని సమ్మతిగా ఉన్నది. ఇంకా సీమరూకలు అరువుకాను అయిదారునెలలు పట్టును. ఆమీద అవునుగాని, ఇంతలో పయణం లేదుగనుక వదరకుండాఉండి తలచినప్రకారం పనిచేసుకోవచ్చునని పేష్వాయిన్ని ఖానుడున్ను, సయిదుసాయిబున్ను ధైర్యంచెప్పి ఉండమనిచెప్పిరి. ఏకోజికిన్ని దినాలపేరిట వారిబోధనలమీద కొంచెంకొంచెం ఆరాజ్యాన్నిచూచి ఆశపుట్టుతూవచ్చెను. ఒకనాడు వెంకన్నను పిలిపించి "నీవైతే మాకార్యస్థులకు లేనిఆశలు పుట్టించి, వారుదినప్రతివచ్చి, మమ్ము పీడించేటట్టుచేసినావు. రాజ్యకాంక్షచేత అధర్మానికి లోబడినాగానీ ఈదక్షిణాది మేమెన్నడు చూచినవారుగాము. మాకు ఈదేశం నెళవు తెలియదు. ఇదిగాక, తూర్పుసీమంతా మరవలుకట్టి శల్యంచేస్తున్నారు. పడమరనాటువారు కొల్లగొట్టుతారు. ఈమధ్యరాష్ట్రంలోమాత్రం మాగుజ్జాజనంపోయి అక్కడక్కడ దిగి ఠాణాలుపెట్టినందుచేత శల్యంలేక రూకలు వసూలవుతున్నవి. సరిగా మాకువశపరుచుకోవడం

కనుక అనగానే వెంకన్న మీకు కోటప్రవేశం అయిన యెని
మిదిదినాలలో చిక్కులన్నితీర్చి ఆశల్యంచేసేవారంతా మీకాళ్ల
మీద వచ్చిపడేటట్టుగా చేస్తున్నాను. అని వెంకన్న చెప్పిందివిని
రాజు నీవుచెప్పిందిసరే, పాచ్ఛా మహాసత్యసంధుడు, ఈసంగతి
వారు వింటే మావారికిన్ని మీకున్ను ప్రాణాలకు వచ్చును.
గనుక మాతండ్రికి అంతరంగముగాదు వ్రాసిపంపించి తెలుసుకొని
ఆమీద చెప్పతున్నామని సెలవిచ్చెను. అంతట కొన్నిది
నములకు వెనుక ఆ పాచ్ఛాయి పడిపోయెనని కాకితం వ
చ్చెను. రాజుకున్ను, కార్యస్థులకున్ను ఆభయంతీరి మనస్సుకు
సమాధానమయ్యెను. కార్యస్థులు, రాజు కూడి మాట్లాడుకొని
వెంకన్నను రప్పించి నీఉద్దేశక్రమం సమయంవచ్చింది. అయితే
మనం యిదివరకు ఎనుటినిజయించి చెంగమలదాసుకు సకలవిభ
వములతో పట్టంకట్టించి ఉండినవారముగా ఉండి యిప్పుడు వారి
మీదికి తిరిగి జగడంచేస్తే లోకానికి ఒప్పదు. రాజ్యకాంక్షచేత
అపకీర్తికి లోబడి జగడానికి ఆరంభంచేసినప్పటికీ తిరుచినాపల్లి
వారు వీరు బంధువులుగనుక పరులకు ఇమ్మియ్యరాదని వెనకటి
విరోధాలుమాపుచేసుకొని ఒకటిగాచేరి మనమీద తిరుగబడ
వచ్చును. బహుదూరమునుంచి యెత్తివచ్చినవారము మేము;
వారుస్థలజ్ఞులు. కనుక నఖముఖాలవారూ ప్రవేశిస్తే దండునిభా
[illegible]చేది ప్రయాసగాఉంటును. రాచకార్యంగదా! చిన్నపామైనా
పెద్దకట్టెతో కొట్టవలెగాని అల్పంగా ఎంచకూడదు. దీనికియో

చనయేమని అడగగా వెంకన్న చెప్పినది:—అంతయూరా[illegible]
నచేయవలసింది లేదు. అంతకంతా నేనుఉన్నాను. మీరుమాత్రం
దండుతీసుకొని అయ్యంపేటలో వచ్చిఉండండి. కోట, అందులో ఉం
డేసామగ్రి, సకలమున్ను నోటిమాటలో మీవశంచేసివేస్తున్నా
ను. నాసామర్థ్యంచూడండి. అనగానే రాజు బహుసంతోషపడి
వెంకన్నకు దుశ్శాలువలు, ముత్యాలహారంతో, నడిపతకముకూ
డా మెడనువేసి చేతికిరత్నాలతోడాలు, చెవికిపచ్చలు, ముత్యా
లపోగులువేసి నూరుగుఱ్ఱం వెంటయిచ్చి నిత్యం నూరురూపాయ
లబత్యం యేర్పాటుచేసెను. తానెక్కే గుఱ్ఱాలలో ఆను స్త్రీదుతో
రెండుగుఱ్ఱాలు బహుమానమిచ్చెను. అంతట మంచిలగ్నముందు
చూచుకొని, ప్రయాణభేరి వేయించి అయ్యంపేటలో పాళ్యం
దించినారు. అక్కడ మకాముచేయగానే వెంకన్న తనవద్ద నమ్మి
కగా ఉండేవారిలో బుద్ధిమంతులుగా ఇద్దరిని పయాణంచేయించి
కాకితం వ్రాసియిచ్చి తంజాపూరు పంపెను. కాకితం యేమం
టే :—"రాజైతే ఏమో తెలియదు. మీమీద బహుకోపంతో
వస్తున్నాడు. ఈవేళ మీరు ఎదటబడితే బహుమోసంవచ్చు
ను. నిమ్మళంమీద రాజుమనసు దిద్ది నేను సమాధానపరిచి
యథాప్రకారం కోట, రాజ్యం మీవశంచేసి అతను సాగిపొయ్యే
ట్టు చేస్తున్నాను, ఈవేళకుమాత్రం తప్పి తొలిగిఉంటే మం
చిదిగా నాబుద్ధికితోస్తున్నది. బ్రతికివుంటే శుభములు [illegible]
వచ్చునని పూర్వీకులు చెప్పిఉన్నారు. నేను పారంపర్య[illegible]

[illegible] గనుక ఇచ్చుట వీరి మనోభావం తెలిసి కాగితం వ్రాసినాను [illegible] మీబుద్ధికి సరివచ్చినట్టు." అని వెంకన్న వ్రాసిన కాకితం [illegible]పోయి వారు చూపగానే, చెంగమలదాసు బాలుడు. స్వతహా ఏమీయెరగనివాడు, గనుక వెరచి గాబరాఅయి [illegible]ధానిసెట్టి ఆలోచనచేసెను. కోమటిపిరికి చెప్పవలసిందేమి! ఆతడు గడగడలాడుతూ స్వామీ! మోసంవచ్చెను. మరాటీవాళ్లను నమ్మరాదు. బైలుదేరవలెగాని ఇక ఉండకూడదని ఊదరయెత్తించెను. ఆరాత్రే సకలమున్ను విడిచిపెట్టి దాదితోను, సెట్టితోను, మిక్కిలియిష్టంగా ఉండేజనాన్ని వేయింట్టికి పిలుచుకొని కొంత రొక్కమున్ను నగలున్ను ఎక్కుడుగుఱ్ఱాల మీధయెత్తుకొని గుఱ్ఱాలతో మూడుపల్లకులతో చెంగమలదాసు అరియలూరికి పోయెను. ఆసీమ తిరుచినాపల్లితో చేరిన పాళియపట్టు అక్కడ వుండను వెరుస్తూవుండగా ఆవూరిదొరరంగప్ప మళపరాయుడు తెలిసి యెదురుగా వచ్చి సకలానికినేను ఉన్నాను. చింతచేయవద్దని పిలుచుకొనిపోయి సకలమర్యాదలు జరిపి ఉంచుకొనెను. అక్కడ కోటవిడిచి చెంగమలదాసు పోయిన సమాచారం వెంకన్నకు తెలిసెను. తానుచేసినకృత్రిమం రాజుకు చెప్పిసంతోషపరచి రాజును తత్క్షణం పిలుచుకొనిపోయి కోటకు చేర్చెను. నాడుపోయిన కోటవాకిలి తమకు జయమిచ్చెనుగనుక, దానికి "పత్తేదరువాజా" అని పేరుపెట్టిరి. పోయినవారు యెత్తుకపోయినదిపోను కొదవవున్న పురాతనబొక్కసం ఇంకా యితర

సామగ్రి ఏనుగులు, గుఱ్ఱములు, సకలమున్ను ఏక[illegible] కొనెను. తానే చోళదేశానకు రాజై సీమకు త[illegible]ష్యుల నేమించెను. వెంకన్న మర్మజ్ఞుడుగనుక రెండువేల[illegible]యున్ను ఆఱువేలజనమున్ను తీసికొని సీమంతా జప్తిచేసి [illegible] త్రాళ్యములు ఉంచి నయభయములమీదు వశపరిచెను. చిల్లర పాళెగాండ్లమీద దండుదిగి వారికికవులిచ్చి వెంటపిలుచుకవచ్చి రాజు భేటీచేయించి మామూలుప్రకారం కానిక లిస్తూరమ్మని చెప్పిఒప్పించెను. ఈప్రకారం సకలమర్మములు వారికి చెప్పి అంతా బందోబస్తుచేసినతర్వాత, యేకోజీ, పేషువాయి మొదలయినకార్యస్థులు కూడి యోచనచేసినదేమనగా: ఈవెంగన్న ముందు చెంగమలదాసును వెంటతీసుకొని పాచ్ఛాయిదగ్గిరికి వచ్చి మనకుమ్మకుమీద యెవరిని జయించి ఆతనికి పట్టంకట్టించినాడు. తిరిగి యిప్పుడు తనకు, అతనికి సరిపడకపోగా లేచివచ్చి మనకును యెసకొలిపి, చెంగమలదాసును పారిపొయ్యేటట్టు చేసి, రాజ్యం మనపరం చేసినాడు. ఇతడు బహుయుక్తిపరుడు. ఇక మనను పిండిబొమ్మలవలె ఆడిస్తాడు. అతను చెప్పినట్లు నడుచుకోవలెను. ఒకవేళ తనమనస్సుకు చక్కగా యెప్పుడైనా నడవకపోతే మనకూ యిదేగతి కలిగిస్తాడు. అందుకు సమర్థుడు. కనుక వీణ్ణి పట్టి భద్రంచేయవలెనుగాని స్వతంత్రంగావుండనియ్యరాదు, ఈవిధంగా యోచనచేసినజాడ తెలిసి వెంగన్న అన్ని విడిచిపెట్టి తన అతితెలివికి, ఆశాసకు, ఫలం అబ్బినదను కొంటూ ఒం[illegible]గా,

[illegible] సీమవిడిచి పారిపోయెను. తిరుచినాపల్లెవారు పట్టి [illegible]. తర్వాత కొన్నాళ్ళకు విడిచిరి. కాని. అతను [illegible] వుండెను. నాటిమొదలు తంజావూరురాజ్యం [illegible] విస్తూ వచ్చిరి. పారిపోయిన చెంగమలదాసు [illegible] నాయుడు, ఆతనికొడుకు విజయమన్నా రప్పనాయుడు. ఆతడు చొక్కనాధనాయనివారిమనుమడు విజయరంగ చొక్కనాధనాయనివారికి తనచెల్లెలి నిచ్చి వివాహం చేసి వారిచ్చినజాగీరు అనుభవిస్తూ వుండెను.

తంజావూరి యాంధ్రరాజులచరిత్ర

A c. సంపూర్ణము.

END OF
TITLE